బహిర్గతం కాని రంగులు
రూ॥140/-
పేజీలు:140

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

## రాష్ట్రంలో నాలుగు రోజులు వర్షాలు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. మంగళవారం నుంచి బుధవారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగ్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగా లులు వీస్తాయన్నారు.

సంపుటి 07, సంచిక: 204 | మంగళవారం | 25-06-2024 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar పేజీలు: 8+8 | వెల రూ. 5.00

# రక్షణ శాఖ భూములు బదలాయించండి



హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు 2,450 ఎకరాల రక్షణశాఖ భూములు అవసరం

వరంగల్ సైనిక స్కూల్ అనుమతులు పునరుద్ధరించండి

తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లను మంజూరు చేయండి

కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



ప్రజాపక్షం / హైదరాబాద్

హైదరాబాద్‌లో రహదారుల విస్తరణ, ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2,450 ఎకరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని, ప్రస్తుత 2024–25 ఆర్థిక సంవత్సరంలో బిఎల్‌సి మోడల్‌లో తెలంగాణకు 2.70 లక్షల ఇళ్ల మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను, కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా రావిరాల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం (ఆర్‌సిఐ) ఉపయోగించుకుంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంతో పాటు నగరం చుట్టుపక్కల ప్రాంతాల్లో రహదారుల విస్తరణ, ఫ్లైఓవర్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు రక్షణ శాఖ భూములు తమకు అవసరమని, ఆర్‌సిఐ రాష్ట్ర ప్రభుత్వ భూములు వినియోగించుకుంటున్నందున రక్షణశాఖ భూములు 2,450 ఎకరాలు తమకు అప్పగించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, రక్షణ శాఖ భూముల పరస్పర బదిలీకి అంగీకరించాలని రక్షణశాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. వరంగల్ నగరానికి గతంలోనే సైనిక్ స్కూల్ మంజూరు చేసినా గతంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణపరంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని రక్షణ శాఖ మంత్రి తరువాయి 2లో





## 'ఇండియా' కూటమి నిరసనల మధ్య

# కొలువుదీరిన 18వ లోక్‌సభ

రాజ్యాంగ ప్రతుల ప్రదర్శన.. నీట్ వ్యవహారంపై నినాదాలు

ఎంపిలుగా ప్రమాణం చేసిన కేంద్ర మంత్రులు

సభ వెలుపల ప్రధాని 'ఎమర్జెన్సీ' వ్యాఖ్యలకు ప్రతిపక్షాల ఖండనలు

**న్యూఢిల్లీ:** ప్రతిపక్ష 'ఇండియా' కూటమి నిరసనల మధ్య, 18వ లోక్‌సభ సోమవారం కొలువు తీరింది. ఎంపిలుగా ప్రధాని నరేంద్ర మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షాసహా కేంద్ర మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రతిపక్ష సభ్యులు రాజ్యాంగ ప్రతులను ప్రదర్శించడం, నీట్ వ్యవహారంపై నినాదాలు చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి 240 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ, సాధారణ మెజారిటీ సాధించలేకపోయిన విషయం తెలిసిందే. ఎన్‌డిఎ మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేయగా, మూడోసారి ప్రధానిగా మోదీ ఈనెల 9న ప్రమాణ స్వీకారం చేశారు. ఇలావుంటే, సోమవారం ఉదయం బి. మెహతాబ్ కొత్త లోక్‌సభ సభ్యుడిగా, ప్రొటెం స్పీకర్‌గా రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేశారు. ఆ తరువాత సభా కార్యక్రమాలు ప్రారంభం కావడానికి ముందు మొదటి సెషన్ ప్రారంభ సూచికంగా సభ్యులు కొద్దిసేపు మౌనం పాటించారు. ముందుగా మంత్రులు ప్రమాణం చేసిన తరువాత వివిధ రాష్ట్రాల నుంచి కొత్తగా ఎన్నికైన సభ్యులు అండమాన్ నికోబార్ నుంచి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బిష్ణు పాదరాయ్ నుంచి మొదలుకుని వరుసగా ప్రమాణం చేశారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ ఎంపిలుగా ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు, ప్రతిపక్ష సభ్యులు రాజ్యాంగ ప్రతులను ప్రదర్శించారు. బిజెపి పాలనలో రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతున్నదన్నది ఆరోపిస్తున్న 'ఇండియా' కూటమి పార్టీలు లోక్‌సభలో రాజ్యాంగ పరిరక్షణ బాధ్యతను మరోసారి గుర్తుచేసుకున్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఎంపిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నపుడు ప్రతిపక్ష సభ్యులు 'నీట్'లో జరిగిన అవకతవకలను ప్రస్తావిస్తూ నినాదాలు చేశారు. ఆ సమయంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. కానీ, తరువాయి 2లో



# భూదాన్ భూముల అన్యాక్రాంతంపై విచారణ

హైకోర్టు జడ్జితో జరిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యిద్ అజీజ్ పాషా డిమాండ్

తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఆర్.శంకర్ నాయక్ ఎన్నిక

విజయవంతంగా జరిగిన తెలంగాణ సర్వోదయ మండలి 3వ రాష్ట్ర మహాసభ

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో వందల కోట్ల విలువైన భూదాన్ భూముల అన్యాక్రాంతంపై హై కోర్ట్ జడ్జితో విచారణ జరిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపి సయ్యిద్ అజీజ్ పాషా డిమాండ్ చేసారు. పేదలకు చెందవలసిన భూదాన భూములను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అయన అన్నారు. తెలంగాణ సర్వోదయ మండలి 3వ రాష్ట్ర మహాసభ హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో గల సురవరం ప్రతాప్ రెడ్డి హాల్‌లో రాష్ట్ర అధ్యక్షులు ఆర్.శంకర్‌నాయక్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సయ్యద్ అజీజ్ పాషా, ప్రత్యేక అతిథులుగా అఖిల భారత సర్వ సేవ సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ షేక్ హుస్సేన్, దక్షణ భారత సమన్వయకర్త మోటూరి కృష్ణ ప్రసాద్‌తోపాటు మండలి రాష్ట్ర నేతలు గిరిప్రసాద్, మునీరుద్దీన్, షేక్ మహమూద్, యాదమ్మ, ఫైమీద వేదికపై ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ భూదాన భూములు గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల వేలాది ఎకరాలు కబ్జాకు గురయ్యాయని, గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం బరితెగించి ఏకంగా భూదాన భూములను ప్రైవేట్ పరిశ్రమలకు కేటాయించిందని విమర్శించారు. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తక్షమే స్పందించి భూదాన యజ్ఞ బోర్డు ను పునరుద్ధరించి, కబ్జాలకు గురైన భూదాన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని భూములేని పేదలకు పంపిణి చేయాలని అజీజ్ పాషా ముఖ్యమంత్రి తరువాయి 2లో

## సప్లిమెంటరీలోనూ బాలికలే టాప్

ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలు విడుదల

ప్రథమ సంవత్సరంలో 63.86 శాతం, ద్వితీయ సంవత్సరంలో 43.77 శాతం పాస్



ప్రజాపక్షం /హైదరాబాద్

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లీమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి.ప్రథమ సంవత్సరంలో 1,62,520 (63.86 శాతం)మంది, ద్వితీయ సంవత్సరంలో 60,615 మంది (43.77 శాతం) మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాలను విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బూర వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజాతో పాటు బోర్డు అధికారులు సోమవారం విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి 2,54,498 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 1,62, 520 మంది(63.86 శాతం) మంది ఉత్తీర్ణులు కాగా ఇందులో 1,06, 484 మంది ఇమ్‌ప్రూమెంట్, 56,036 మంది ఆన్ ఇమ్‌ప్రూమెంట్ విద్యార్థులు ఉన్నారు. అదేవిధంగా సెకండ్ ఇయర్‌కు సంబంధించి 1,38,477 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 60,615 మంది (43.77 శాతం) మంంది ఉత్తీర్ణులైయ్యారు. ఒకేషనల్ కోర్సుకు సంబంధించి ప్రథమ సంవత్సరానికి గాను 18,913 మంది పరీక్షలు రాయగా, 10,070 మంది(53.24 శాతం) పాసైయ్యారు. ద్విదియ సంవత్సరానికి గాను 15,136 మంది విద్యార్థులకు గాను తరువాయి 8లో

## భారీగా ఐఎఎస్‌ల బదిలీ

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకే సారి 44 మంది ఉన్నతాధికారులను బదిలీ చేయడం ఇదే ప్రథమం. లోక్‌సభ ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని ప్రక్షాళన చేపట్టారు.ఈ బదిలీలతో ఇక పూర్తి స్థాయిలో 'రేవంత్ మార్క్' మొదలైనట్టు అధికారవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇటీవల కొంత మంది ఐఎఎస్, ఐపిఎస్‌లకు స్థాన చలనం కల్పించగా, తాజాగా 41 మంది ఐఎఎస్‌లు, ముగ్గురు ఐపిఎస్‌లను బదిలీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. త్వరలోనే మరిన్ని బదిలీలు ఉండే అవకాశాలు ఉన్నాయి. బదిలీ తరువాయి 2లో






## రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతల్లేవ్

శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి

ప్రజల సుఖ సంతోషాల కోసం శ్రీశైలం మల్లికార్జునుడి ఆశీస్సులు కోరాను

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వెల్లడి

ప్రజాపక్షం / హైదరాబాద్



రాష్ట్రంలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవని, 2029–30 వరకు కావలసిన విద్యుత్తు తెలంగాణ రాష్ట్రంలో అందుబాటులో ఉందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శ్రీశైలం హైడల్ ప్రాజెక్టు ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఋతుపవనాలు రాక ముందే శ్రీశైలం హైడల్ ప్రాజెక్టును సమీక్షించి తద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన శ్రీశైలం పర్యటన ఉద్దేశం అన్నారు. సోమవారం తరువాయి 8లో

## బిఆర్‌ఎస్ ఉక్కిరి.. బిక్కిరి



వీడేదేలేదంటూనే 'కారు' దిగుతున్న ఎంఎల్‌ఎలు

భరోసా ఇవ్వలేకపోతున్న గులాబీ బాస్..

పార్టీ ఫిరాయింపుల కట్టడికి ''సుప్రీం''ను ఆశ్రయించనున్న బిఆర్‌ఎస్

ప్రజాపక్షం/హైదరాబాద్

పార్టీ ఫిరాయింపులతో బిఆర్‌ఎస్ ఉక్కిరిబిక్కిరికి గురవుతోంది. ఎప్పుడు ఎవరుంటారో?, ఎవరు పోతారో? అంతు చిక్కడం లేదు. ''సారు..కారును'' వీడేదే లేదని స్పష్టం చేసిన నేతలే చివరకు 'కారు' దిగడం గులాబీని కలవరంపెడుతోంది. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీని వీడిన షాక్ నుంచి ఇంకా కోలుకోకముందే, జగిత్యాల ఎంఎల్‌ఎ సంజయ్ కుమార్ ఆదివారం రాత్రి సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడం గులాబీ పార్టీలో మరింత గుబులు రేపుతోంది. ఇది వరకే ఖైరతాబాద్ ఎంఎల్‌ఎ దానం నాగేందర్ పార్టీ మారడం పట్ల బిఆర్‌ఎస్ హైకోర్ట్‌ను ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ నెల 27న హైకోర్టులో దానం అనర్హత పిటిషన్‌పై విచారణ జరగనుంది. ఆయనపై అనర్హత వేటు వేయకుంటే, సుప్రీం కోర్టును ఆశ్రయించాలని బిఆర్‌ఎస్ భావిస్తోంది. కాగా దానంతో పాటు ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ ఎంఎల్ఎలపైన కూడా అనర్హత వేటు వేయాలని ఒకేసారి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని పార్టీ బిఆర్‌ఎస్ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ ఫిరాయింపులపై రకరకాల పేర్లు వినిపిస్తున్నప్పటికీ ఊహించని వారు బిఆర్‌ఎస్‌ను తరువాయి 2లో

## కాంగ్రెస్‌లో 'సంజయ్' కాక

ఎమ్మెల్యే చేరికను చెప్పకపోవడంతో జీవన్ రెడ్డి ఆగ్రహం

రాజీనామా చేసే యోచనలో ఎమ్మెల్సీ ?

అసహనం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

బుజ్జగిస్తున్న కాంగ్రెస్ అధిష్టానం...!

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరడం జగిత్యాల కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తిని రగిల్చింది. ఎమ్మెల్యే చేరిక విషయం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డికి, సియం లేదా కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రభుత్వ పెద్దలు ఎవరూ చెప్పకపోవడంతో జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లాలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. జగిత్యాల బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సంజయ్ పార్టీలో చేరడంపై కాంగ్రెస్ నేతలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సంజయ్ పార్టీలో చేరికపై తమకు పూర్తి తరువాయి 2లో

# దక్షిణ కొరియాఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం..

## 22 మంది సజీవ దహనం



**సియోల్:** దక్షిణ కొరియా రాజధాని సమీపంలోని ఓ కర్మాగారంలో సోమవారం జరిగిన ఓ భారీ అగ్నిప్రమాదంల 22 మంది కార్మికులు సజీవ దహనమయ్యారు. ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. అధికారుల ప్రకటనను అనుసరించి, లిథియం బ్యాటరీలు పేలడం వల్ల మంటలు చెలరేగాయి. సియోల్‌కు దక్షిణంగా ఉన్న వాసియాంగ్ నగరంలోని ఆరిసెల్ ఫ్యాక్టరీకి చెందిన రెండవ అంతస్తులో కార్మికులు బ్యాటరీలను పరీక్షించి ప్యాకింగ్ చేస్తున్నప్పుడు మంటలు చెలరేగాయి. అగ్నికీలలు వేగంగా విస్తరించడంతో అక్కడ పని చేస్తున్న కార్మికులు లోపలే చిక్కుకుపోయారు. మృతుల్లో అత్యధికంగా 18 మంది చైనా వలస కార్మికులుకాగా, ఇద్దరు దక్షిణ కొరియాకు చెందిన వారు కూడా ఉన్నారని అధికారులు ప్రకటించారు. ఒకరు లావో షియన్‌కాగా, మరొకరి జాతీయ తెలియరాలేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఎంతో మంది చైనీయులు ఉద్యోగాల కోసం దక్షిణ కొరియా వలస వస్తున్నారు. ఆగ్నేయాసియా దేశాల నుంచి కూడా వచ్చే కార్మికులు దక్షిణ కొరియా కర్మాగారాల్లో పనిచేస్తున్నారు. వీరికి తక్కువ వేతనాలు చెల్లించి, ఎక్కువ పని చేయించుకోవడం యాజమాన్యాలకు ఆనవాయితీగా మారింది. కనీస వసతులుగానీ, భద్రతాపరమైన సౌకర్యాలుగానీ లేకపోవడంతో తరచు ప్ర మాదాలు జరుగుతున్నాయి. తాజా ప్రమాదం చోటు చేసుకున్నప్పుడు ఫ్యాక్టరీలో మొత్తం 102 మంది పని చేస్తున్నట్టు అధికారులు అంచ నా వేస్తున్నారు. కాగా, సమాచారం తెలుసుకున్న వెంటనే దేశ ప్రధాని హాన్ డక్ సూ, కేబినెట్‌లో రెండో స్థానంలో ఉన్న అంతర్గత వ్యవహారాలు, భద్రతా శాఖ మంత్రి లీ సాంగ్ మిన్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని, పరిస్థితులను సమీక్షించారు. మృతుల కుటుంబీకులకు అన్ని రకాలుగా సహాయసహకారాలు అందిస్తామని ప్రకటించారు. ప్రమాదంపై విచారణ జరిపించి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రపంచం

# వలస కార్మికులపై స్విస్ డైలమా!

**బెర్న్:** వివిధ దేశాల నుంచి భారీ సంఖ్యలో వస్తున్న వలస కార్మికుల విషయంలో అనుసరించాల్సిన విధివిధానాలను ఖరారు చేయడంలో స్విట్జర్లాండ్ ఇబ్బందులు పడుతున్నది. ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుందనది కొందరు అంటుంటే, వలస కార్మికుల వల్ల దేశంలోని యువతీయువకులు నిరుద్యోగులుగా మారుతున్నారని మరికొందరు వాదిస్తున్నారు.గత సంవత్సరం స్విట్జర్లాండ్‌కు రికార్డు సంఖ్యలో, 142,300మంది వలస కార్మికులు వచ్చారని, దేశ ఆర్థిక వ్యవహారాల సెక్రటేరియట్ సోమవారం తెలిపింది.ఆసంస్థ నివేదికను అనుసరించి, విదేశాల నుండి వచ్చే కార్మికులపై దేశ ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా ఆధారపడింది. ఇది ఆరోగ్యకరమైన పరిణామమంగా చెప్పుకోవాలి. సాంకేతికత, విజ్ఞానశాస్త్రంలో నైపుణ్యంగలఉద్యోగాల కోసమేగాక, ఆతి థ్యం, తయారీ, నిర్మాణం వంటి ఇతర రంగాల్లోనూ వలస కార్మికులు ఎక్కువగా పని చేస్తున్నారు. కాలంచెల్లిన గత ఒప్పందాల స్థానంలోనే కొత్త ఒప్పందాల శ్రేణిని అమలు చేసేందుకు ఇయు తో చర్చించేందుకు స్విట్జర్లాండ్ సిద్ధమవుతున్న నేపథ్యంలో, ఈ నివేదిక ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుత ఒప్పందాల్లో అనేక వివాదాస్పద అంశాలున్నాయని, వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఏర్పడిందని స్విస్ వర్గాలు అంటున్నాయి. ప్రత్యేకించి వలసల విధానంలో, సమయానుకూ మార్పులు అవసరమని డిమాండ్ చేస్తున్నాయి. స్విస్ పార్లమెంటులో అతి పెద్ద పార్టీగా ఉన్న 'పీపుల్స్ పార్టీ' ఇప్పుడు ఎటూ తేల్చుకోలని పరిస్థితిని ఎదుర్కొంటున్నది. వలసలను నిరోధిస్తే, ఆర్థిక వ్యవస్థకు నష్టమన్న అభిప్రాయం ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. వలస కార్మికుల వల్ల స్థానిక యువతీయువకులకు ఉపాధి లభించడం లేదని, జీతభత్యాలు, వేతనాలు కూడా తగ్గుతున్నాయని ఇతర వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. వలస కార్మికులు తక్కువ ప్రతిఫలానికే పనులు చేస్తూ, లేబర్ మార్కెట్‌ను నిర్వీర్యం చేస్తున్నారన్న విమర్శ కూడా ఉంది.ఈ ఏడాది మార్చిలోనే చర్చలు ప్రారంభమైనప్పటికీ, ఎలాంటి విధాయక నిర్ణయాలను స్విస్ ప్రభుత్వం తీసుకోలేకపోయింది. వలస కార్మికుల అంశాన్ని చర్చకు చేపడితే, దేశ వ్యాప్త అభిప్రాయ సేకరణకు, ఓటింగ్‌కు వెళ్లాల్సి వస్తుందని ఆందోళన పడుతున్నది. అ టు వలస కార్మికులను అడ్డుకోలేక, ఇటు దేశ యువతకు సరైన సమాధానం చెప్పలేక సతమతమవుతున్నది. ఇయుతో పూర్తిస్థాయి చర్చలు జరిగితేగానీ ఈ సమస్యకు పరిష్కారం లభించదని పరిశీలకులు అంటున్నారు.

# న్యూ కాలెడోనియాలో మళ్లీ హింస



**నౌమేయా:** స్వల్ప విరామం తర్వాత న్యూ కాలెడోనియాలో మళ్లీ హింస చెలరేగింది. స్వాతంత్ర్యాన్ని కోరుతున్న స్థానికులు, ఫ్రెంచ్ సైనికుల మధ్య ఇటీవల ఘర్షణలు చెలరేగాయి. స్థానిక ఎన్నికల్లో, ఈ ప్రాంతానికి కొత్తగా వలస వచ్చిన వారు కూడా ఓటు వేయవచ్చని పేర్కొంటూ ఇటీవల ఫ్రెంచ్ పార్లమెంటు చేసిన తీర్మానాన్ని న్యూ కాలెడోనియా ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. స్థానికులకే ఓటు హక్కు ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. కొంత మంది స్వతంత్ర దేశంగా ప్రకటించాలని కోరుతూ నిరసనలు చేపట్టడంతో, ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ విషయంపై చర్చలు జరుపుతున్నట్టు ఫ్రెంచ్ ప్రభుత్వం ప్రకటించడంతో కొద్దికాలం ప్రశాంత వాతావరణం నెలకొన్నప్పటికీ, ఆదివారం రాత్రి తిరిగి అల్లర్లు ప్రారంభమయ్యాయి. నిరసనకారులు పలు భవనాలు, వాహనాలకు నిప్పంటించడంతో, పోలీసులు, భద్రతా బలగాలు వారిని చెదరగొట్టేందుకు లాఠీచార్జి చేశారు. నాష్పవాయు ప్రయోగించారు. నిరసనకారులు విధ్వంసానికి దిగిన నేపథ్యంలో, పలు భవనాలు తగలబడిపోయాయి. పరిస్థితి అల్లకల్లోలంగా ఉందని, ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియడం లేదని ఫ్రెంచ్ హైకమిషన్ ప్రకటించింది. న్యూ కాలెడోనియా రాజధాని నౌమేయాలో స్వాతంత్ర్య అనుకూల వర్గాలు, భద్రతా బలగాల మధ్య ఘర్షణ నెలకొందని, పలువురు గాయపడ్డారని తెలిపింది. పాల్ ఎమిలే విక్టర్ అవెన్యూలో వందలాది భవనాలు పాక్షికంగా లేదా పూర్తిగా ధ్వంసమైనట్టు హైకమిషన్ తెలిపింది. న్యూ కాలెడోనియా యొక్క స్వాతంత్ర్య అనుకూల ఉద్యమం స్థానిక కనక్ ప్రజలపై రాజకీయంగా ప్రభావం చూపుతుందని ఫ్రెంచ్ ప్రభుత్వం ఆందోళన పడుతున్నది. ఉద్యమకారుల డిమాండ్లపై 2018, 2020 మరియు 2021లో జరిగిన మూడు ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఫ్రెంచ్ వలసవాదులు ఈ ప్రాంతం ఫ్రాన్స్ ఆధీనంలోనే ఉండాని కోరుతూ ఓటు వేశారు. అయితే, స్వాతంత్ర్యాన్ని కోరుతున్న స్థానిక కనక్ ప్రజలు రెఫరెండంను బహిష్కరించారు. దీనితో సమస్య ఎటూ తేలకుండా రగులుతునే ఉంది. హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటునే ఉన్నాయి.

# రష్యాపై ఇయు కొత్త ఆంక్షలు



**బ్రస్సెల్స్:** ఉక్రేన్‌పై యుద్ధం ప్రకటించినప్పటి నుంచి అమెరికా, యూరోపియన్ యూనియన్ (ఇయు) పలు రకాల ఆంక్షలు విధిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా, సోమవారం ఇయు మరికొన్ని ఆంక్షలను ప్రకటించింది. రష్యా నుంచి లిక్విడ్ నేచురల్ గ్యాస్ (ద్రవ సహజ వాయువు/ ఎల్ఎన్‌జి) సరఫరాలను అన్ని రకాలుగా అడ్డుకోవడమే లక్ష్యంగా, కొత్త ఆంక్షలు విధిస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపింది. ఇయు విదేశాంగ మంత్రుల సమావేశం ముగిసిన తర్వాత విడుదలైన ఆ ప్రకటనలో, రష్యా నుంచి ఎల్ఎన్‌జి వివిధ మార్గాల్లో ఇతర దేశాలకు వెళుతున్నట్టు గుర్తించామని పేర్కొంది. 'కొన్ని కంపెనీల ద్వారా, ఐరోపా దేశాల మీదుగా ఎల్ఎన్‌జి బ్యారెల్స్‌ను రష్యా తరలిస్తున్నది. ఇది వరకు విధించిన ఆంక్షలు అమల్లో ఉన్నందువల్ల, ఎల్ఎన్‌జిని తరలించడానికి ఇతరత్రా మార్గాలను అనుసరిస్తున్నది. చైనా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, టర్కీ తదితర దేశాలకు చెందిన కంపెనీల సాయంతో 'ఘోస్ట్ ఫ్లీట్'ను తరలిస్తున్న ట్టు ఆధారాలు ఉన్నాయి. అందుకే, సుమారు 61కంపెనీలపై నిషేధం విధించాలని తీర్మానా న్ని ఆమోదించడం జరిగింది' అని ఇయు సోమవారం విడుదల చేసి న ప్రకటనలో పేర్కొం ది. ఎల్ఎన్‌జికి సంబంధించి షిప్ టు షిప్, షిప్ టు షోర్ బదిలలతోపాటు రీలోడ్ సేవలను కూడా నిలిపివేస్తున్నట్టు తెలిపింది. ఇయు ఓడ రేవుల మీదుగా గత ఏడాది 4 నుంచి 6 బిలియన్ క్యూబిక్ మీటర్ల రష్యన్ ఎల్ఎన్‌జి వివిధ దేశాలకు సరఫరా అయినట్టు ఇయు ఆరోపిస్తున్నది. వీటిని అడ్డుకోవడానికే కొత్త నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపింది.




అంతేగాక, తాజాగా మరో 50 మంది అధికారులపైన కూడా ఇయు ఆంక్షలు విధించడమేగాక, వారి ఆస్తులను స్తంభింప చేసింది. వారి ప్రయాణాలపై నిషేధాజ్ఞలు జారీ చేసింది. ఈ జాబితాలో ఇప్పటికే రష్యా అధ్యక్షుడు పుతిన్, విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రో వ్ వంటి ప్రముఖులు ఉన్నారు. ఇప్పటి వరకూ మొ త్తం 1,700 మందికిపైగా ర ష్యాకు చెందిన కీలక వ్యక్తులు ఈ నిషేధిత జాబితాలో ఉన్నారు. దాదాపు 210 బిలియన్ యూరోల (225 బిలియన్ డాలర్ల) విలువైన రష్యన్ సెంట్రల్ బ్యాంక్ ఆస్తులను ఇయు ఇంత వరకూ ఫ్రీజ్ చేసింది.



# ఎలక్ట్రిక్ వాహన సుంకాలపై చర్చకు చైనా, ఇయు సిద్ధం



**బ్యాంకాక్:** చైనా తయారీ ఎలక్ట్రిక్ వాహనాలు (ఇవి) దిగుమతులపై సుంకాలను భారీగా పెంచుతూ ఇ యు ఇటీవల తీసుకున్న నిర్ణయంపై చర్చలు జరపడానికి ఇరు పక్షాలు సిద్ధంగా ఉన్నాయి. చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ, జర్మనీ ఆర్థిక శాఖ మంత్రులు త్వరలోనే సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయని ఇరుపక్షాల అధికారులు తెలిపారు. చైనా తయారు చేసిన ఇవిల దిగుమతులపై సుంకాలను జులై 4 నుంచి పెంచనున్న నేపథ్యంలో, ఈ ప్రకటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇలాంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని ఇయుపై బీజింగ్ ఒత్తిడి తెస్తోందని చైనా ప్రభుత్వ మీడియా జిన్‌హువా ప్రకటించింది. చైనా ఇవిలపై సబ్సిడీ ఇవ్వడం ఐరోపా ఆటో మార్కెట్‌ను దెబ్బతీస్తున్నదన్న విమర్శలు ఉన్నా యి. విదేశాల నుంచి దిగుమతి అవుతున్న అన్ని రకాల ఇవిలపై ఇయు పదిశాతం సుంకాన్ని విధిస్తున్నారు. అయితే, చైనా వాహనాలపై ప్రస్తు తం 17.4శాతం నుండి 38.1శాతానికి, తాత్కాలిక ప్రాతిపదికన సుంకా న్ని పెంచాలని ఇయు తీర్మానించింది. కాగా, ఈ నిర్ణయం పై చైనా అభ్యంతరం వ్యకం చేస్తున్నది. ఈ నేపథ్యంలో, ఇరు వర్గాల సమావేశం అత్యవసరంగా మారింది. ఇలావుంటే, చర్చలకు తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని జర్మనీఆర్థిక మంత్రి రాబర్ట్‌హబెక్ ఆదివారం చెప్పారు.చైనా పర్యటనకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ, సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని వ్యాఖ్యానించా రు. చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి హే యాండోంగ్ కూడా ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశారు. చర్చలకు చైనా ఎప్పుడూ సుముఖంగానే ఉంటుందని స్పష్టం చేశారు.చైనాఎలక్ట్రానిక్ వాహనాలపై ఇయులో సుంకాన్ని భారీగా పెంచడం వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నా రు. అందుకే, ఈ అంశంపై ఇయు ప్రతినిధులతో చర్చిస్తామని అన్నారు.

## కాంగ్రెస్‌లో 'సంజయ్' కాక

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం ఇవ్వకపోవడం, సలహా తీసుకోకపోవడం వల్ల కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ శ్రేణులు జీవన్ రెడ్డి ఇంటికి చేరుకుని కాంగ్రెస్ అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం కాంగ్రెస్ నాయకత్వానికి అశాంతిని కలిగించింది తప్ప జగిత్యాల కాంగ్రెస్‌కు బలం చేకూరదని జగిత్యాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అంటున్నారు. సంజయ్ చేరిక గురించి పార్టీ శ్రేణులకు తెలియకపోవడం, మరింత రగడకు దారి తీసింది. ఈ అంశం కాంగ్రెస్ నేతల మధ్య విబేధాలకు కారణమైంది. ఈ నేథ్యంలో కాంగ్రెస్ నేతలు తమ అసహనాన్ని వ్యక్తం చేస్తూ సీరియస్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ఎమ్మెల్సీ నివాసానికి భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు.

జీవన్ రెడ్డి నివాసానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఇందిరా భవన్ వద్ద వేల సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు చేరుకుని జీవన్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. మంత్రి శ్రీధర్ బాబు , ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్, ఆది శ్రీనివాస్‌లు జీవన్ రెడ్డి ఇంటికి చేరుకుని ఎమ్మెల్సీని బుజ్జగించారు. ఈ పరిణామాలు చూసి పార్టీ నేతలు విధి విధానాఆలు పరిశీలిస్తున్నారు. కార్యకర్తలు జీవన్ రెడ్డిని ఒప్పించాలని ప్రయత్నిస్తున్నారు. కానీ ఆయన నిర్ణయంపై వారు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. జీవన్ రెడ్డి రాజీనామా చేసినట్లయితే జగిత్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెద్ద నష్టం అవుతుంది. ఈ పరిణామాలు పార్టీ భవిష్యత్తు ప్రత్యేకించి వచ్చే ఎన్నికలలో ప్రభావం చూపే అవకాశం ఉంది. జీవన్ రెడ్డి నిర్ణయం పార్టీలో కలిగించే ప్రభావం గురించి నిశితంగా పరిశీలిస్తున్నారు. సంజయ్ పార్టీలో చేరడంపై కాంగ్రెస్ నేతల అసంతృప్తి, మంత్రి శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ జీవన్ రెడ్డిని ఒప్పించే పనిలో పడ్డారు.

## బిఆర్ఎస్‌లో ఉక్కిరి.. బిక్కిరి

(మొదటి పేజీ తరువాయి)

వీడుతున్నారు. మరోవైపు పార్టీ వీడకుండా బిఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలు విఫలమవుతున్నా యనే వాదన వినిపిస్తోంది. ఉన్న ఎంఎల్ఎలను కాపాడుకోవడంలో బిఆర్ఎస్ వైఫల్యం చెందుతుందని పలువురు చెబుతున్నారు. శాసనసభ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీ నేతలు, గెలిచిన ఎంఎల్ఎలు తీవ్ర నిరాశకు గురయ్యారు. కనీసం లోక్‌సభ ఎన్నికల్లోనైనా సత్తా చాటాలని తీవ్ర ప్రయత్నించినప్పటికీ అసలుకే ఎసరుపడింది. బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బస్సుయాత్ర చేపట్టినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. బిఆర్ఎస్(టిఆర్ఎస్) చరిత్రలో ఎప్పుడు లేనట్టుగా పార్లమెంట్‌లో ఆపార్టీకి కనీసం ప్రాతినిధ్యం కూడా దక్కలేదు.దీంతో బిఆర్ఎస్‌లోని కొందరు ముఖ్యనేతలు, ఎంఎల్ఎలు తమ రాజకీయ భవిష్యత్తుపై డైలమాల్లో పడ్డారు. వరుస అవినీతి కేసులు, మరోవైపు లోక్‌సభ ఎన్నికల్లో తీవ్ర ఓటమిని బిఆర్ఎస్ శ్రేణులు జీర్ణించుకోలేక పోతున్నారు. మరోవైపు పార్టీ ఫిరాయింపులపై బిఆర్ఎస్ చేస్తున్న వ్యాఖ్యలపైన కాంగ్రెస్ నేతలు ధీటుగా స్పందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన 2014,2018 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎంఎల్ఎలను బిఆర్ఎస్‌లో చేర్చుకున్నారని, అప్పుడు పార్టీ ఫిరాయింపులు ఎందుకు గుర్తుకు రావడంలేదని వారు నిలదీస్తున్నారు.కెటిఆర్‌తనఎక్స్‌లో2004,2006 మధ్యకాలంలో జరిగిన అంశాలను ప్రస్తావిస్తున్నారని, 2014,2018ఎన్నికల తర్వాత జరిగిన పార్టీ ఫిరాయింపులను ఎందుకుప్రస్తావించడం లేదని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు.

### చరిత్ర పునరావృత్తం అవుతుంది: కెటిఆర్

సాధారణంగా అధికారంలో ఉన్నవారి కంటే ప్రజల శక్తి ఎల్లప్పుడూ బలంగా ఉంటుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు అన్నారు. 2004 నుంచి 2006 మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టిఆర్ఎస్ నుంచి ఎన్నో ఫిరాయింపులు జరిగాయని తన ఎక్స్‌లో కెటిఆర్ ప్రస్తావించారు. దీనిపైన తెలంగాణ గట్టిగా ప్రతి స్పందించిందని స్పష్టం చేశారు.చరిత్ర పునరావృతం అవుతుందని తెలిపారు.

## బదలాయించండి

(మొదటి పేజీ తరువాయి)

రాజ్‌నాథ్ సింగ్ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతుల గడువు ముగిసినందున వాటిని అనుమతులను పునరుద్ధరించాలని లేదా తాజాగా మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు.

**స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితిని 2025 జూన్ వరకు పొడిగించాలి**

మరోవైపు నిరుపేదలకు వారి సొంత స్థలాల్లో 25 లక్షల ఇళ్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి కేంద్రమంత్రి మంత్రిఖట్టర్ దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన 25 లక్షల ఇళ్లలో 15 లక్షల ఇళ్లు, పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలోకి వస్తాయని,వాటిని లబ్ధిదారు ఆధ్వర్యంలోని వ్యక్తిగతఇళ్లనిర్మాణం(బిఎల్‌సి) పద్ధతిలో నిర్మించనున్నట్లు కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) ను (పిఎంఎవైయు) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున, 2024–25 సంవత్సరానికి పిఎంఎవై (యు) కింద మంజూరుచేసే ఇంటినిర్మాణ వ్యయం నిధులు పెంచాలని,రాష్ట్రంలో తాము నిర్మించే ఇళ్లను పిఎంఎవై (యు) మార్గదర్శకాల ప్రకా రం నిర్మిస్తామని కేంద్ర మంత్రి ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. పిఎంఎవై (యు) కింద ఇప్పటివరకు తెలంగాణకు 1,59, 372 ఇళ్లు మంజూరు చేసి రూ.2,390.58 కోట్ల గ్రాంట్ కింద ప్రకటించారని ముఖ్యమం త్రి గుర్తు చేశారు. ఇందులో ఇప్పటివరకు కేవలం రూ.1,605.70 కోట్లు మాత్రమే విడుదల చేశారని, మిగతా నిధులు విడుదల చేయాలని కేంద్ర మంత్రి ఖట్టర్‌ను సిఎం రేవంత్‌రెడ్డి కోరారు.

**స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితిని 2025 జూన్ వరకు పొడిగించాలి**

స్మార్ట్ సిటీ మిషన్ కింద చేపట్టే పనులు పూర్తి కానుందున మిషన్ కాల పరిమితిని 2025, జూన్ వరకు పొడిగించాలని కేంద్ర మంత్రి మనో హర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద తెలంగాణలో వరంగల్, కరీంనగర్ నగరాలలో పనులు చేపట్టినట్లు ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మిషన్ కింద వరంగల్‌లో 45 పనులు పూర్తయ్యాయని, రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయని, కరీంనగర్‌లో 25పనులు పూర్తయ్యాయని, రూ.287 కోట్ల వ్యయంతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి వివరించారు. స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి ఈ ఏడాది జూన్ 30వ తేదీతో ముగుస్తోందని, ప్రజా ప్రయోజనార్థం పనులు ముగిసే వరకు మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పొడిగించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రక్షణమంత్రిని కలిసిన సమయంలో ముఖ్యమంత్రి వెంట నాగర్‌కర్నూల్, ఖమ్మం, మహబూబాబాద్, జహీరాబాద్, భువనగిరి, నల్గొండ, వరంగల్, పెద్దపల్లి ఎంపిలు మల్లు రవి, రామసహాయం రఘురామ్‌రెడ్డి,బలరాం నాయక్,సురేష్‌షెట్కార్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కమార్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి ఉన్నారు.

## కొలువుదీరిన 18వ లోక్‌సభ

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం సభ సజావుగా సాగింది. అయితే, సభాప్రాంగణం వెలుపల ప్రధాని మోదీ మాట్లాడుతూ 'ఎమర్జెన్సీ'ని ప్రస్తావించారు. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించడం దేశ ప్రజాస్వామ్యానికి 'మాయని మచ్చ' అని వ్యాఖ్యానించారు. కాగా, కాంగ్రెస్‌సహా ప్రతిపక్ష పార్టీలు మోదీ వ్యాఖ్యలను ఖండించాయి. ప్రస్తుత అంశాలను ప్రస్తావించకుండా, హఠాత్తుగా ఎమర్జెన్సీ అంశాన్ని లేవనెత్తడంపై అభ్యంతరం వ్యక్తం చేశాయి. దేశం ఎదుర్కొంటున్న సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి ప్రతిసారీ ఏదో ఒక జిమ్మిక్కు చేసే ప్రధాని ఇప్పుడు ఎమర్జెన్సీ పల్లవి ఎత్తుకున్నారంటూ మండిపడ్డారు. లోక్‌సభలో ఎంపిగా మోదీ హిందీలో ప్రమాణ స్వీకారం చేస్తున్నప్పుడు బిజెపి సభ్యులు 'జై శ్రీరామ్' అంటూ నినాదాలు చేశారు. మంత్రివర్గంలోని జయశంకర్, నిర్మలా సీతారామన్ రాజ్యసభ సభ్యులుగా ఉండగా, జార్జ్ కురియన్, రావనీత్‌సింగ్ ఉభయసభల్లోనూ సభ్యులుగా లేరు. రాజనాథ్ సింగ్, అమిత్ షాతో పాటు నితిన్ గడ్కరీ కూడా 18వ లోక్‌సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన యుపిలోని లక్నో నియోజకవర్గం నుంచి తిరిగి ఎన్నిక కాగా, అమిత్‌షా గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి, గడ్కరీ మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నుంచి తిరిగి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఈ ముగ్గురూ కూడా హిందీలో ప్రమాణం చేశారు. అంతకు ముందు ప్రొటెం స్పీకర్‌కు సహాయకులుగా నియమితులైన రాధా మోహన్‌సింగ్, ఫగ్గన్‌సింగ్ కులే్త (ఇద్దరూ బిజెపికిచెందిన వారే)లు ప్రమాణం చేశారు. వీరితో పాటు చైర్‌పర్సన్స్ స్థానంలో నియమితులైన కాంగ్రెస్ సభ్యుడు కె. సురేష్, టిఆర్ బాలు (డిఎంకె), సుదీప్ బంద్యోపాధ్యాయ్ (టిఎంసి)లను కూడా ప్రమాణ స్వీకారం చేసేందుకు పిలువగా వారు స్పందించలేదు. ప్రొటెం స్పీకర్‌గా మహతాబ్‌ను నియమించడంపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇదిలా ఇండగా, మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్‌లాల్ ఖట్టర్, జీతన్ రామ్ మాంఝీ, రాజీవ్ రంజన్ (లాలన్)లు లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేశారు. వీరిలో మాంఝీ, రాజీవన్ రంజన్‌లు ఎన్‌డిఎ కూటమి భాగస్వామ్య పక్షాలైన హిందుస్థానీ ఆవం మోర్చా (సెక్యులర్), జెడియుకు చెందిన వారు. మంత్రులు హెచ్‌డి కుమార స్వామి కన్నడలో, ధరేంద్ర ప్రధాన్ ఒడియాలో, సర్బానంద సోనోవాల్ అస్సామీలో, కె. రాంమోహన్ నాయుడు, జి. కిషన్‌రెడ్డి తెలుగులో, ప్రహ్లాద్ జోషి కన్నడలో, శ్రీపాద్ వై నాయక్ సంస్కృతంలో ప్రమాణం చేశారు. కుమారస్వామి జెడిఎస్‌కు చెందిన వారు కాగా, రాంమోహన్ నాయుడు టిడిపి సభ్యుడు.

## భారీగా ఐఎఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

**అయిన ఉన్నతాధికారుల ప్రస్తుత బాధ్యతలు, కొత్తగా చేపట్టనున్న బాధ్యత వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.**

| అధికారి పేరు | ప్రస్తుతం స్థానం | బదిలీ అయిన స్థానం |
|---|---|---|
| సబ్యసాచిఘోశ్ | యువజన సర్వీసుల ముఖ్యకార్యదర్శి | ముఖ్యకార్యదర్శి,పశుసంవర్ధక శాఖ |
| సంజయ్ కుమార్ | వెయిటింగ్ | ముఖ్యకార్యదర్శి,ఉపాధి కల్పన,శిక్షణ |
| శ్రీవాణి ప్రసాద్ | అటవీ,సైన్స్ అండ్ టెక్నాలజీ | ముఖ్యకార్యదర్శి,యువజన,పర్యాటక శాఖ |
| శైలజా రామయ్యార్ | ముఖ్యకార్యదర్శి,దేవాదాయ శాఖ | ముఖ్యకార్యదర్శి,హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ |
| అహ్మద్ నదీం | ముఖ్యకార్యదర్శి,ప్రణాళిక శాఖ | ముఖ్యకార్యదర్శి,అటవీ,సైన్స్ అండ్ టెక్నలజీ |
| సందీప్ కుమార్ సుల్తానియా | ముఖ్యకార్యదర్శి, పంచాయతీరాజ్, ఆర్‌డి,ఆర్‌డబ్ల్యుఎస్. | ముఖ్యకార్యదర్శి,ఆర్థిక శాఖ |
| సయ్యద్ అలీ ముర్తజా రిజ్వీ | ముఖ్యకార్యదర్శి, ఇంధన శాఖ | ముఖ్యకార్యదర్శి,కమర్సియల్ ట్యాక్స్,ఎక్సైజ్ శాఖ |
| సి.సుదర్శన్ రెడ్డి | హైదరాబాద్ వాటర్ బోర్డ్ ఎండి, | కార్యదర్శి, జిఎడి |
| డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్ | రవాణ శాఖ కమిషనర్ | స్టాంప్, రిజిస్ట్రేషన్ కార్యదర్శి,హౌజింగ్ |
| సోని బాల దేవి | వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ ప్రత్యేక కార్యదర్శి. | ఎండి.స్పోర్ట్స్ అథారిటీ |
| డి.రోనాల్డ్ రోజ్ | జిహెచ్‌ఎంసి కమిషనర్ | ఇంధన శాఖ కార్యదర్శి |
| ఎ.వి.రంగానాథ్ | ఐజిపి మల్టీజోన్1 హైదరాబాద్ | కమిషనర్ ఎన్‌ఫోర్స్‌మెంట్,విజిలెన్స్,డిజాస్టార్‌మేనేజ్‌మెంట్,జిహెచ్‌ఎంసి |
| ఎ.శ్రీదేవసేన | పాఠశాల విద్యాశాఖ కమిషనర్ | కమిషనర్, కాలేజీయేట్ ,టెక్నికల్ ఎడ్యుకేషన్ |
| సరఫరాజ్‌అహ్మద్ | తెలంగాణ జెసిఇఒ, | కమిషనర్ , హెచ్‌ఎండిఎ |
| డి.దివ్య | డైరక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ | సిఇఒ , సెర్ప్ |
| అమ్రపాలి కాట | జాయింట్ కమిషనర్ ,హెచ్ ఎండిఎ | కమిషనర్,జిహెచ్‌ఎంసి |
| హరిచందన దాసరి | వెయింటింగ్ | స్పెషల్ సెక్రెటరీ, రోడ్లు ,భవనాల శాఖ |
| న్యాలకొండ ప్రకాష్ రెడ్డి | డైరక్టర్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, డిజాస్టర్‌మేనేజ్‌మెంట్,జిహెచ్‌ఎంసి | ఎండి,టూరిజం అభివృద్ధి సంస్థ |
| అలగు వర్షిని | వెయింటింగ్ | కార్యదర్శి, టిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ |
| వి.పి.గౌతం | వెయిటింగ్ | ప్రత్యేక కార్యదర్శి,హౌజింగ్ |
| కృష్ణ ఆదిత్య | డైరక్టర్,కార్మిక శాఖ | ఎఫ్‌ఎసి డైరక్టర్ ఉపాధి, శిక్షణ |
| కె.అశోక్‌రెడ్డి | డైరక్టర్, హార్టికల్చర్ | హైదరాబాద్ జలమండలి ఎం.డి |
| అనురాగ్ జయంతి | వెయిటింగ్ | జోనల్‌కమిషనర్ ,జిహెచ్‌ఎంసి ఖైరతాబాద్ |
| జి.రవి | వెయిటింగ్ | మెంబర్ సెక్రెటరీ,టిపిసిబి |
| కె.నిఖిల | డైరక్టర్ టూరిజం | సిఇఒ, టిజిఐఆర్‌డి |
| ఎస్.కె.యాస్మిన్ బాష | వెయిటింగ్ | డైరక్టర్ ,హార్టికల్చర్, సెరి కల్చర్ |
| ఎస్.వెంకటరావు | వెయిటింగ్ | డైరక్టర్,ప్రొటోకాల్, జాయింట్ సెక్రెటరీ జిఎడి |
| పి.ఉదయ్‌కుమార్ | వెయిటింగ్ | జాయింట్ సెక్రెటరీ, వ్యవసాయ,సహకార శాఖ |
| బి.గోపి | డైరక్టర్ అగ్రికల్చర్, | ఎఫ్‌ఎసి, పశుసంవర్ధక శాఖ |
| ప్రియాంకఅల | వెయిటింగ్ | డైరక్టర్,మత్స్యశాఖ |
| ఇల త్రిపాఠి | వెయిటింగ్ | డైరక్టర్,టూరిజం |
| స్నేహ శబరీష్ | జెడ్‌సి,శేరిలింగంపల్లి ,జిహెచ్‌ఎంసి | అదనపు కమిషనర్, జిహెచ్‌ఎంసి |
| కె.కాత్యాయనిదేవి | | జాయింట్ ఎండి, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ |
| ఈ.వి. నర్సింహారెడ్డి | డైరక్టర్ గిరిజన సంక్షేమం | డైరక్టర్,స్కూల్ ఎడ్యుకేషన్ |
| బి.హెచ్.సహదేవ రావు | వెయిటింగ్ | ఎం.డి, టిజిఎం.ఎస్.ఐబిసి |
| హేమంత కేశవ్ పాటిల్ | అదనపు కలెక్టర్,రెవెన్యూ | జెడ్‌సి,ఎల్‌బి.నగర్,జిహెచ్‌ఎంసి |
| అపూర్వ్ చౌహాన్ | అదనపు కలెక్టర్,జోగులాంబ గద్వాల | జెడ్‌సి,కూకట్‌పల్లి, జిహెచ్‌ఎంసి |
| అభిషేక్ అగస్త్య | అదనపు కలెక్టర్, మేడ్చల్‌మల్కాజిగిరి | కమిషనర్,ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ |
| బి.రాహుల్ | అదనపు కలెక్టర్, మంచిర్యాల | పిఒ,ఐటిడిఎ,భద్రాచలం |
| పి.గౌతమి | అదనపు కలెక్టర్ ,రాజన్న సిరిసిల్లా | జాయింట్‌ఎ ండి, ఎంఆర్‌డిసిఎల్. |
| పి.ఉపేందర్ రెడ్డి | అదనపు కమిషనర్, జిహెచ్‌ఎంసి | జెడ్‌సి,శేరిలింగంపల్లి ,జిహెచ్‌ఎంసి |
| నిఖిల్ చక్రవర్తి | రిపోర్టింగ్ | ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్,టిజిఐఐసి |

## అన్యాక్రాంతంపై విచారణ

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేసారు. షేక్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంకా మిగిలి వేలాది ఎకరాల భూదాన భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేయడానికి అఖిల భారత సర్వోదయ మండలి సిఫార్సు చేసిన వ్యక్తులతో రాష్ట్ర ప్రభుత్వం భూదాన యజ్ఞ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. మోటూరి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భూదాన్ భూమికి సంబంధించిన అతిపెద్ద కుంభకోణం రాష్ట్రంలోనే జరిగిందని, ఈ కుంభకోణానికి భూదాన యజ్ఞ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి కారణమని, పేదలకు చెందవలసిన భూదాన భూములను ప్రైవేట్ వ్యక్తులకు హోల్‌సేల్‌గా విక్రయించి సొమ్ము చేసుకున్నాడని ఆరోపించారు. ఆర్.శంకర్‌నాయక్ మా ట్లాడుతూ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలో ఉన్న కోట్లాది రూపాయల విలువైన భూదాన భూములను గున్న రాజేందర్ రెడ్డి ఆక్రమించుకుని, నకిలీ పత్రాలు సృష్టించి బడాబాబులకు అమ్ముకుని కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాదించాడని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా మిగిలి ఉన్న 1,43,349 ఎకరాలు భూదాన భూములను పేదలకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేసారు. తెలంగాణ సర్వోదయ మండలి రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఆర్.శంకర్ నాయక్‌ను తిరిగి ఈ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. భూదాన భూముల సమస్యల పరిష్కారానికి, భూదాన యజ్ఞ బోర్డు తక్షణ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని కలసి వినతిపత్రం సమర్పించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని ఈ మహాసభ తీర్మానం చేసింది.

## కాంగ్రెస్ ఎంఎల్ఎ, ఎంఎల్సిలను.. బిఆర్ఎస్‌లో చేర్చుకున్నప్పుడు ఏమైంది?

ప్రభుత్వ సలహాదారుడు షెబ్బీర్ అలీ



ప్రజాపక్షం/హైదరాబాద్ : పార్టీలో చేరికలపై బిఆర్ఎస్ వాళ్లు ఇప్పుడు మాట్లాడుతున్నారని, భట్టి విక్రమార్కకు ప్రతిపక్ష హోదా లేకుండా చే సింది బిఆర్ఎస్ కాదా అని ప్రభు త్వ సల హాదారుడు షెబ్బీర్ అలీ ప్ర శ్నించారు. గాంధీ భవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శాసనమండలిలో తన ప్రతిపక్ష నేత హోదా బిఆర్ఎస్ తొలగించలేదా అన్నా రు. తమ పార్టీ ఎంఎల్ఎ, ఎంఎల్సిలను చేర్చు కుంది మీరు కాదా అన్నారు. బిఆర్ఎస్‌కి లోక్‌సభ ఎన్నికల్లో 8 సీట్లలో డిపా జిట్ పోయిందన్నారు. ఇప్పుడు అనర్హత వేటు గురించి మట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఖతం అయ్యిందన్నారు. 11 ఎకరాలు బిఆ ర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం ఎందుకు అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆ భూమిని వెనక్కి తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇప్పటి వరకు ఆఫీస్ లేదన్నారు. కొకపేట బిఆర్ఎస్‌కి ఇచ్చిన భూములు వెనక్కి తీసుకోవాలన్నా రు. భూమి వేలం వేసి ఆ డబ్బులు రుణమాఫీకి వినియోగించాలని ప్రభుత్వా నికి సూచించారు. బిఆర్ఎస్‌కి ఇప్పుడున్న ఆఫీవ్ ఎక్కువ అన్నారు. దానికి కూడా తామే భూమి ఇచ్చామన్నారు. తెలంగాణను అంగడి బజారులో కెసి ఆర్ పెట్టారని విమర్శించారు.

## రాహుల్ గాంధీ ప్రధాని అయితే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగేది

హనుమంతరావు



ప్రజాపక్షం /హైదరాబాద్ : కులగణ నపై పార్లమెంట్‌లో బిల్లు పె ట్టించాలని కాంగ్రెస్ అగ్రనేత, ఎం పి రాహుల్ గాంధీని కాంగ్రెస్ సీనియర్ నాయ కులు, మాజీ ఎంపి వి.హనుమంత రావు విజ్ఞప్తి చేశా రు. ఈ మేరకు తాను రాహుల్‌గాంధీకి ఒక లేఖ రాయగా, కుల గణన బిల్లు పెట్టేందుకు పోరాడ తామని రాహుల్ గాంధీ తిరిగి నాకు లేఖ రాశారని ఆయన వివరించారు. గాంధీ భవన్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ సందేశం అందరికి చేరేలా కృషి చేస్తానని, ఇందుకు త్వరలోనే తెలం గాణ ఆంధ్ర ప్రదేశ్‌తోపాటు దేశ వ్యాప్తంగా తాను పర్యటించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ తాను ఉంటానని, మంగళవారం రంగారెడ్డి జిల్లాలో చెంచుల గూడెం వెళ్తున్నానని, అక్కడ చెంచులకు జరిగిన అన్యాయంపై వాస్తవాలు తెలుసుకుంటానన్నారు. ఏకకా లంలో రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రె డ్డికి ధన్యవాదాలు తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగా లంటే రాహుల్ గాంధీతోనే సాధ్యమని, ఆయన ప్రధాని అయితేనే న్యాయం జరిగేదన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం రాహుల్ గాంధీ ఆలోచిస్తు న్నారని, అందుకే అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని చెప్పారన్నారు.

## డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు రూ.406 కోట్ల నిధులు విడుదల

ప్రజాపక్షం/హైదరాబాద్ : పేద ప్రజలకు వైద్య సేవలు అందించే డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ సిబ్బందికి ఏడాదికి బడ్జెట్ రూ. 406.75 కోట్ల ని ధులను విడుదల చేస్తూ డిప్యూటీ సిఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఉత్త ర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కలిసి ఉమ్మడిగా ఆలోచన చేసి నిర్ణయం తీసుకున్న ట్లు ఆయన తెలిపారు. తాజా నిర్ణయంతో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో పనిచేస్తు గౌరవ వేతనం, ఉపకార వేతనం పొందుతున్న సీనియర్ రె సిడెంట్ డాక్టర్లు, మెడికల్, నర్సింగ్, టెక్నీషియన్లు, పారామెడికల్ సి బ్బందికి ఇకవేతనానికి సంబంధించిన ఇబ్బందులు ఉత్పన్నమయ్య సమస్యలేదన్నారు.

## నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలి

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి ద్వివేది

ప్రజాపక్షం / హైదరాబాద్ : నీట్ పరీక్షను మళ్ళీ నిర్వహించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి ద్వివేది డిమాండ్ చేశారు. సోమవారం గాంధీ భవన్ సురభి ద్వివేది మీడియా సమావేశంలో మాట్లాడారు. మెడికల్ విధ్యార్థులకి నీట్ అతి పెద్ద ఎంట్రన్స్ పరీక్ష అని, ఈ పేపర్ లీకేజీ జరిగిం దని తెలిశాక దీనిపై కేంద్రం ఇంకా చర్యలు తీసుకోనే లేదన్నారు. నీట్‌పై త మకు న్యాయం చేయాలని విద్యార్థులు కోరుతుంటే పోలీసులు లాఠీ చార్జ్‌లు వేయడం సరికాదన్నారు. ఈ పరీక్షను రద్దు చేసిన విషయాన్ని గానీ, లేదా ఒ కవేళ పరీక్ష వాయిదా చేసినా గానీ విద్యార్థురలకు ఒక వారం ముందే సమా చారం ఇవ్వాలన్నారు. దేశంలో ప్రధానమంత్రి మేడీకే డిగ్రీ లేదని, నా దేశం లోని విద్యార్థులను ఆయన పట్టించుకోవట్లేదా? అని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి ద్వివేది నిలదీశారు. ఛలో ఢిల్లీ తో కలిసి దేశంలోని కాంగ్రెస్ నాయకులు అంతా ఏకతాటిపైకి తెచ్చిఢిల్లీ పెద్దలనుప్రశ్నిస్తామన్నారు.

## 'నీట్'లో ఇడిని ఎందుకు దింపడం లేదు: వినోద్‌కుమార్



ప్రజాపక్షం/హైదరాబాద్: చిన్న కేసులకే ఈడి ని పంపించే ప్రధాని మోడీ ప్రభుత్వం, నీట్‌పరీక్షలో జరిగిన అవకతవకలపై ఈడిని ఎందుకు రంగంలోనికి దింపడం లేదని బిఆర్ఎస్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రశ్నించారు. గొర్రెల కొను గోలు కుంభ కోణం లో బిజెపి ఎంపి రఘు నందన్‌రావు ఈడీ విచారణ కోరారని, మరి నీట్‌లో జరిగిన అవకతవకలపై దర్యాప్తు అక్కర లేదా అని నిలదీశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమ వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్ గతంలో పదో తరగతి ప్రశ్నా పత్రం లీకేజి జరిగిందని ఆరోపించారని, ఒక్కో విద్యార్థికి లక్ష రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలనిడిమాండ్ చేశారని, ఇప్పుడు నీట్ పరీక్షలో జరిగిన అవ కతవకలపైన ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నీటిపరీక్ష రా సిన 24లక్షల మందికి లక్ష రూపాయాల చొప్పున పరిహారం ఇవ్వాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. నీట్ నుంచి రాష్ట్రం బయటకు రావాలన్నా రు. నీట్ నుంచి తప్పుకొని, రాష్ట్రమే వైద్య విద్య ప్రవేశాలు నిర్వహించుకునే లా సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున పిటిషన్ దాఖలు చేయాలని డి మాండ్ చేశారు. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి ని కోరారు.ఇక నీట్‌లో ఉండబోమని సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం పిటి షన్ దాఖలు చేయాలని వినోద్ కుమార్ సూచించారు.

## బేగంపేట విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

ప్రజాపక్షం/హైదరాబాద్:బేగంపేట విమానాశ్రయానికి బాంబు బెదిరింపు రావడంతో తీవ్ర కలకలం సృష్టించింది. దీంతో అప్రమత్తమైన బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు.వివరాలు ఇలా ఉన్నాయి. బేగంపేట విమానాశ్రయానికి బాంబు మెయిల్ వచ్చింది. మెయిల్‌లో విమానాశ్రయంలో బాంబు ఉందని హెచ్చరించారు.దీంతో అప్రమత్తమైన పోలీసులు, బాంబ్ స్క్వాడ్ తనికీలు చేపట్టారు. ఎయిర్‌పోర్టు సహా పరిసర ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. ఈ సద ర్భంగా బాంబు లేదని గుర్తించారు. అనంతరం సదరు మెయిల్ ఎవరు పంపారనే విషయంపై దర్యాప్తు చేపట్టారు. ఇదిలా ఉండగా ఇటీవల కాలంలో దేశంలోని పలు విమానాశ్రయాలకు కూడా ఇలాగే బాంబు బెది రింపు కాల్స్, మెయిల్స్ రావడం తెలిసిన విషయమే. ఇక ఇలాంటి కాల్స్, మెయిల్స్ పెడితే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రైవేటుపై ప్రేమ.. సింగరేణిపై వ్యతిరేకత

గనులను సింగరేణికే అప్పగించండి

ప్రైవేటుకు పరోక్షంగా మద్దతిచ్చిన బిఆర్-ఎస్ : కోదండరామ్ విమర్శ




ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రైవేటు సంస్థలపైన ప్రేమ, సింగరేణి సంస్థ పట్ల వ్యతిరేక భావనతోనే గనులను వేలం వేస్తున్నారని టిజెఎస్అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ విమర్శించారు. గనుల వేలాన్ని వెంటనే నిలుపుదల చేసి, ఉత్తర తెలంగాణకు గుండె కాయ లాంటి సింగరేణి సంస్థకే అప్పగించాలని, తద్వారా ప్రభుత్వానికి,రాష్ట్రానికి, ప్రజలకు ఉపయోగ మని తెలిపారు. గనులను సింగరేణి సంస్థకే దక్కేలా రాష్ట్ర ప్రభుత్వం మరింత చొరవ తీసుకోవాలని, కేంద్ర గనుల శాఖమంత్రి కిషన్‌రెడ్డి తక్షణమే వేలాన్ని నిలుపు దల చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సింగ రేణి సంస్థ పరిరక్షణకు పూనుకుంటామని తెలిపారు. హైదరాబాద్‌లోని టిజెఎస్ రాష్ట్ర కార్యాలయంలో సోమ వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొగ్గు గనులను ప్రైవేటుపరం చేస్తే సింగ రేణి సంస్థకు తీవ్ర నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, పైగా ఉపాధి అవకాశాలతో సామాజిక మార్పునలకు దోహదపడిందని వివరించారు. తాడిచెర్ల, కొయగూడం గనులను ప్రైవేటుకు ఇవ్వడం ద్వారా ఏం లాభం జరిగిందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో బొగ్గు నిక్షేపాల తవ్వకాల అంశంలో సింగరేణి సంస్థకు పూర్తి అవగాహన ఉన్నదని, ఆ సంస్థ ప్రజకు నష్టం జరిగే కార్యక్రమాలు చే పట్టబోదని తెలిపారు. ప్రైవేటు సంస్థ లకు అప్పగించడమంటేనే స్థానిక ఉపాధికి దెబ్బకొట్టడ మని, శ్రమ దోపిడీకి అవకాశం కల్పించినట్టుగా ఉంటు దని మండిపడ్డారు. తెలంగాణ పరిధిలోని బొగ్గు గను లను సింగరేణి సంస్థకే ఇవ్వాలని, ప్రస్తుతం సింగరేణి సంస్థ మంచి లాభాల్లో ఉన్నదని కోదండరామ్ వివరిం చారు.సింగరేణి ప్రాంత పరిధిలో ప్రజలు ఆర్థికంగా ఎది గారని, సామాజిక మార్పునకు కారణమైందన్నారు. గనులను కచ్చితంగా వేలం వేయాలని సుప్రీంకోర్ట్ ఎక్కడా చెప్పలేదేని, కేవలం టెండర్ల అంశాన్ని మాత్రమే ప్రస్తావించిందనితెలిపారు. తెలంగాణ సింగరేణి సంస్థను ప్రత్యేక కోణంలో చూడాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి సూచించారు. సింగరేణి పరిరక్షణకు నాడు జెఎసి పోరాటం చేసినప్పుడు అందులో ప్రస్తుత బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి కూడా ఉన్నారని గుర్తు చేశారు.

**ప్రైవేటుకు పరోక్షంగా మద్దతిచ్చిన బిఆర్ఎస్**

గత ప్రభుత్వ కాలంలో గనుల వేలాన్ని జరగనివ్వలేదని బిఆర్ఎస్ నేతలు చెబుతున్నారని, కానీ వారే ప్రైవేటుకు పరోక్షంగా మద్దతునిచ్చారని కోదండరామ్ విమర్శిం చారు. నాటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో బిఆర్ఎస్ ప్రభుత్వం సక్యతగా ఉండేదని, అదే సమయంలో ప్రవేశ పెట్టిన గనుల సవరణ బిల్లులో సింగరేణి సంస్థకు సంబంధించిన అంశంలో చిన్న సవరణ చేస్తే సరిపోయే దని,దీనిపైన బిఆర్ఎస్ పెద్దగా పట్టించుకోలేదని దుయ్య బట్టారు. బొగ్గు గనులను నాటి ప్రధాని ఇందిరా గాంధీ జాతీయం చేసిన విషయాన్ని గుర్తుచేశారు. టిజెఎస్ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ పి.ఎల్. విశ్వేశ్వర్‌రావు మాట్లాడుతూ జస్టిస్ నరసింహారెడ్డి విచారణ కమిషన్ అంశంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరమని, ఎవరిని విచారించాలనేది జగదీష్ రెడ్డి ఎలా నిర్ధారిస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టిజెఎస్ నాయకులు బైరి రమేష్, రమేష్ ముదిరాజ్, పల్లె రవి కుమార్, హనుమంత్ రెడ్డి, ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు

నిరుపేదలు, అర్హులకే సంక్షేమ పథకాలు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ప్రజాపక్షం /హైదరాబాద్ : ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమ పథకాలను నిరుపేదలతో పాటు నిజమైన అర్హులకు అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రైతు భరోసా, రైతు రుణమాఫీకి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సిఎం అంటే కటింగ్ మాస్టర్ అంటూ బిఆర్ఎస్ నాయకులను చేసిన వ్యాఖ్య లపై ఆయన మండిపడ్డారు. సంక్షేమ పథకాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభు త్వం ప్రజాధనాన్ని పూర్తిగా లూటీ చేసిందన్నారు. దానిని సరిదిద్దేందుకే మా సిఎం కరెక్టింగ్ మాస్టర్‌గా మారారని బిఆర్ఎస్ నేతలకు మంత్రి తుమ్మల చురకలంటించారు. దుబారాకు దూరంగా పథకాల అమలు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారం పడకుండ చర్యలు తీసుకోవడంతో పాటు కష్టాల్లో ఉన్న రైతాంగానికి భరోసా ఇచ్చి వారి పురోగతికి తోడ్పడటమే కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు కూడా సంక్షేమ పథకాలు నిరుపేదలు, అర్హులకు మాత్ర మే అందుతాయని, పథకాల అమలు ఆలస్యం ఐనాకూడా దుబారా ఖర్చు ఉండదని, ఆదర్శవంతంగా ఉంటాయన్నారు. రైతుభరోసా అలస్యం చే యడం కాదని, ఆదర్శం చేయడానికే కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశామని వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. తమ ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళని మంత్రి తుమ్మల పేర్కొన్నా రు. రైతుల రూ.2లక్షల రుణమాని ఏక కాలంలో చేస్తుండడం బిఆర్ఎస్ నాయ కులు జీర్ణించుకోలేక పోతున్నారని, అందుకే వారు ఇష్టానుసారంగా మా ట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

**రైతు నేస్తంలో రైతు భరోసాపై రైతుల అభిప్రాయాలు తీసుకోవాలి** :రైతు వేదికల నుంచి మంగళావారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించనున్న రైతు నేస్తం కార్యక్రమంలో రైతు భరో సాపై అమలుకు సంబంధించి రైతుల అభిప్రాయాలను తీసుకోవాలని వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతు భరోసా కేవలం అర్హులకు మాత్రమే అందేవిధంగా రాష్ట్రప్రభుత్వము నిశ్చయించిందని, తదనుగుణం గా ప్రవేశపెట్టే రైతుభరోస విధివిధానాల రూపకల్పనకు రాష్ట్రప్రభుత్వము ఏర్పాటుచేసిన 'కేబినేట్ సబ్ కమిటీ' కు రైతునేస్తంలో అన్ని నియోజకవర్గాల రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను, సూచనల్ని, సమర్పించే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## బాబుఘాట్‌లో పర్యటక శాఖ భూములను కాపాడండి..

సిఎంకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు

చాడ వెంకటరెడ్డి లేఖ

ప్రజాపక్షం/హైదరాబాద్: లంగర్‌హౌజ్‌లోని బాబుఘాట్‌లో ఉన్న పర్యటక శాఖకు చెందిన భూములను కాపాడాలంటూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మంగళ వారం లేఖ రాశారు. బాబుఘాట్ వద్ద ఉన్న సర్వే నెంబర్లు 5/2, 15/2, 13/2లో గల 1 ఎకర 08 గుంటల భూమిని పర్యటక అభివృద్ధి కోసం పర్య టక శాఖకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని లేఖలో తెలిపారు. ఈ భూమిపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడిందని, కబ్జా చేసేందుకు యత్ని స్తున్నారని పేర్కొన్నారు. ఈ భూమిని దేవుని గుడి పేరు చెప్పి కొంత మంది వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ భూమికి ఫెన్సింగ్ వేసేందుకు పలుమార్లు పర్యటక శాఖ అధికారులు ప్రయత్నించగా అక్కడి రియల్‌ఎస్టేట్ దళారులు అడ్డుకున్నారని, దీనిపై పర్యటక అధికారులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారని లేఖలో పేర్కొన్నారు. ఈ భూమిని కబ్జా కాకుండా కాపాడాలని, పర్యటక శాఖ ఆధీనంలో ఈ భూమి కొనసాగేటట్లు వెంటనే చర్యలు చేపట్టాలని లేఖలో తెలిపారు.




బడ్జెట్ కసరత్తులో భాగంగా కేంద్ర కార్మిక సంఘాలతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిర్వహించిన సమావేశానికి హాజరైన నాయకులు విద్యాసాగర్ గిరి (ఎఐటియుసి), తపన్ సేన్ (సిఐటియు), అశోక్ సింగ్ (ఐఎన్‌టియుసి), హర్భజన్ సింగ్ (హెచ్ఎంఎస్), ఆర్.కె.శర్మ(ఎఐయుటియుసి), రాజీవ్ దిమ్రి (ఎఐసిసిటియు), మనాలీ షా (సేవా) తదితరులు

## నేత కార్మికుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు

తాటిపాముల వెంకట్రాములు డిమాండ్

ప్రజాపక్షం / హైదరాబాద్: నేత కార్మికుల ఆత్మ హత్యలపై ప్రభుత్వం స్పందించాలని, ఆత్మహత్య చేసుకున్న నేతన్నల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించి అన్ని విధాలుగా ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు రాష్ట్ర ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత, పవర్‌లూమ్ పరిశ్రమల పరిరక్షణ కోసం నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని, బతుకమ్మ చీరల పాత బకాయిలు వెంటనే చెల్లించాలని, చేనేత మిత్ర, చేనేతకు చేయూత తదితర పథకాలను అమలు జరపాలని, సహకార సంఘాల ఎన్నికలను తక్షణమే నిర్వ హించి సహకార వ్యవస్థను పటిష్టం చేయాలని డి మాండ్ చేశారు. వ్యవసాయం తర్వాత రెండవ పె ద్ద ఉపాధిరంగమైన చేనేతను నిర్లక్ష్యం చేయడం త గదన్నారు. నేతన్నలు మనోధైర్యం కోల్పోవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడవద్దని సంఘటితంగా సమస్యల పరిష్కారానికి పోరాటా లకు సిద్ధం కావాలని వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

## 'నీట్' రద్దు కోసం బిజెపి కార్యాలయం ముట్టడి



ప్రజాపక్షం /హైదరాబాద్ : నీట్ పరీక్ష అవకతవకలపై తక్షణమే చర్యలు తీసుకుని, విద్యార్థుల న్యాయం చేయాలని తెలంగాణ మహిళ కాంగ్రెస్ అధ్య క్షురాలు సునీత రావు డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష పత్రం లీకేజీపై సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరపించడంతో పాటు పరీక్షను మళ్లీ నిర్వ హించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బి జెపి రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టిడి కార్యక్రమాన్ని చేపట్టారు. నిరసన కార్య క్రమానికి వందలాది మంది మహిళ కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావడంతో వారందరినీ పోలీసులు గాంధీ భవన్ వద్దే అడ్డుకున్నారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా సునితరావ్ మాట్లాడుతూ నీట్ పరీక్షలో చోటు చేసుకున్న అక్రమాల కారణంగా 24 లక్షల మంది విద్యార్థు లకు అన్యాయం జరిగిందన్నారు. పరీక్షను వెంటనే రద్దు చేసిన తిరిగి నిర్వ హించడం ద్వారా వారికి న్యాయం చేయ్యాలని డిమాండ్ చేశారు. లేకపోతే టిఎస్‌పిఎస్‌సిఅంశంలో గత బిఆర్ఎస్ ప్రభుతానికి పట్టిన గతే నీట్ విషయం లో బీజేపీ పట్టడం ఖాయమన్నారు. రాష్ట్రం నుంచి 8 మంది బిజెపి ఎంపిలు గెలిచినప్పటకి నీట్‌పై మోదీతో మాట్లాటడానికి జంకుతున్నరన్నారు. విద్యా ర్థులకు న్యాయం చేయాలని కోరేందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినిఅపాయిం ట్మెంట్ కోరితే ఇవ్వకుండ అవమానించారన్నారు. నీట్ విషయంలో న్యా యం చెయ్యక పోతే పార్లమెంట్ ని ముట్టడిస్తాం సునీతరావు హెచ్చరించారు.

## జిఓ10ని సవరించాలి

అంగన్ కేంద్రాల సెంటర్‌లకు పెండింగ్‌లో ఉన్న అద్దెలు, గ్యాస్, ఆరోగ్యలక్ష్మి బిల్లులు, టిఎ, డిఎలు, వేతనాలు సకాలంలో చెల్లించాలి

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి కరుణకుమారి

ప్రజాపక్షం / హైదరాబాద్: అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాల ప్రయోజనా లకు విఘాతం కలి విధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓ.నెం.10ని సవరించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసో సియేషన్ (ఎఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి కరు ణకుమారి డిమాండ్ చేశారు. అంగన్ కేంద్రాల సెంటర్ అద్దెలు 10 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని, గ్యాస్ బిల్లులు, ఆరోగ్యలక్ష్మి బిల్లులు, టిఎ, డిఎలు, వేతనాలు సకాలంలో చెల్లించాలని ఆమె కోరారు. అంగన్వాడీ సమస్యలపై గతంలో అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు మెమోరాండాలు ఇచ్చినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, యూని యన్ నాయకులతో ద్వైపాక్షిక చర్చలు జరపాలని, లేనట్లయితే భవిష్యత్తు పోరాటాలకు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సిద్ధంగా ఉన్నారని ఆమె ప్రభు త్వాన్ని హెచ్చరించారు. గత యాభై ఏళ్లుగా గౌరవవేతనం పేరుతో ఐసిడిఎస్ పథకంలో కింది స్థాయిలో విధులు నిర్వహించుతున్న అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు ఈ ఏ విధమైన విధులు నిర్వహించాలనే నియమ నిబంధనలు లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీరితో వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆమె విమర్శించారు. హైదరాబాద్‌లో అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలు ఇవ్వాలని, వివిరాలను ఆన్‌లైన్ చేయుటకు కొత్త 5జి ఫోన్లు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ఐసిడిఎస్‌లో ఖాళీలన్నింటిని భర్తీ చేయాలి, టీచర్లకు అద నపు పనిని రద్దు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అంగన్‌వాడీ టీచ ర్లకు, ఆయాలకు వర్తింపచేయాలని కోరారు.

## రుణమాఫీ కెసిఆర్, కెటిఆర్‌లకు ఇష్టం లేదేమో : కోదండరెడ్డి



ప్రజాపక్షం /హైదరాబాద్ : రైతులకు రూ. 2 లక్షల పంట రుణాన్ని మాఫీ చేయడం మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు, మాజీ మంత్రి కె.తారక రామారావులకు ఇష్టం లేనట్లుందని, అందుకే వారు రుణమాఫీపై ఇష్టానుసా రంగా మాట్లాడుతున్నారని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీకి కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేస్తున్నారని, ఇదో చారిత్రక నిర్ణయమ ని ఆయన పేర్కొన్నారు. గాంధీభవన్‌లో సోమవారం జరిగిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. అధికారం కోల్పోయినా కెటిఆర్ నిరాధార మైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. కెటిఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ధరణి పో ర్టల్‌లో చేసిన నిర్వాకంతో 18లక్షల ఎకరాల భూమిని పార్ట్ బిలో చేర్చడం, అదేవిధంగా లక్షల కుటుంబాలను రోడ్డున పడేసిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా మాజీ సిఎం కెసి ఆర్ నిజమైన సన్న, చిన్నకారు రైతులకు రైతుబం ధు ఇవ్వకుండా బడా బాబులకు దోచి పెట్టడం ద్వారా వేల కోట్ల ప్రజా సొమ్మును దుర్వినియో గం చేశారని ధ్వజమెత్తారు. ఈ నిర్వాకానికి కెసి ఆర్, కెటిఆర్‌యే బాధ్యులని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ ద్వారా ఈ వాస్తవాలు వెల్లడవు తాయనే భయంతో వారు నిరాధారమైన ఆరోప ణలు చేస్తూ ఎదురుదాడి చేస్తున్నారన్నారు. ధరణిని అడ్డంపెట్టుకుని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నల్లగొండ జిల్లాలో వందల ఎకరాలు కబ్జా పెట్టారని, ఈ అక్రమాలన్నీ త్వరలో బయటికి రానున్నాయని కోదండరెడ్డి తెలిపారు.

## ఉద్యోగులు టిజిఎల్ఐ ప్రతిపాదన పత్రాలను తప్పక సమర్పించాలి

టిజిఎల్ఐ డైరెక్టర్ శ్రీనివాసులు

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ జీవిత బీమా (టిజిఎల్ఐ) పాలసీదారులైన ఉద్యో గులు, ఉపాధ్యాయులు ప్ర తిపాదన పత్రాలు సమ ర్పించాలని టిజిఎల్ఐ డైరెక్టర్ శ్రీనివాసులు తెలి పారు. బీమా అర్హత వయస్సు (56) సంవత్సరాల లోపు ఉండి, వారి జీతభత్యాల నుండి నెలసరి బీమా ప్రీమియంలను క్రమం తప్పకుండా మినహా యించే విధంగా ప్రతిపాదన పత్రాలను సంబంధిత జిల్లా బీమా కార్యాలయాలకు సమర్పించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. తగిన విధంగా పాలసీ పొందిన వారు మాత్రమే బీమా ప్రయోజ నాలకు అర్హులవుతారని తెలిపారు. అయితే కొంత మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు బీమా అర్హత వయస్సు 56 సంవత్సరాల లోపు ఉండి ప్రీమి యంలు క్రమంతప్పకుండా జీతం నుండి మినహా యిస్తున్నప్పటికీ, సంబంధిత జిల్లా బీమా కార్యా లయాలలో ప్రతిపాదన పత్రాలు సమర్పించకపోవ డంతో నేటికీ పాలసీలు పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. అలాంటి వారు అన్ని రకాల బీమా ప్రయోజనాలకు అనర్హులవుతారని హెచ్చరిం చారు. అలాంటి వారు, వారి డిడిఓలు తగిన చొరవ తీసుకొని వారి జీతభత్యాల నుండి మినహాయించే మొత్తం ప్రీమియంకు సరిపడే విధంగా పూరించిన ప్రతిపాదన పత్రాలను సంబంధిత జిల్లా బీమా కార్యాలయాలలో సమర్పించి, వాటికి తగిన విధంగా పాలసీలను పొందాలని సూచించారు. ఆ పాలసీ నెంబర్లను 'సమగ్ర ఆర్థిక నిర్వహణ, సమా చార విధానం (ఐఎఫ్ఎంఐఎస్) పోర్టల్‌లోని ఉద్యోగుల మాస్టర్ జాబితాలో అప్ డేట్ చేసుకోవా లని కోరారు. లేకపోతే వారి నెలసరి ప్రీమియంమొ త్తాలు అనామతు ఖాతాలోకి వెళ్ళే అవకాశం ఉంటుందని, కాబట్టి జాగ్రత్త వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ శ్రీని వాసులు విజ్ఞప్తి చేశారు.

## మందకృష్ణ మాదిగ బిజెపి ఏజెంట్: వీరయ్య

ప్రజాపక్షం / హైదరాబాద్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు మంద కృష్ణ మాదిగ బిజెపి ఏజెంట్ అని వికలాంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్, కాం గ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు ముత్తినేని వీరయ్య విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో ఏర్పా టు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు ప్రభుత్వం అమలు చేసిన ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ పెంపు, మహాలక్ష్మి పథకం ఉచిత బస్ ప్రయాణంలో మా మహిళా వికలాంగ సోదరిమణులులకు ల బ్ధి చేకూరిందన్నారు. ఇది మీరెందుకు పొగడలేక పోతున్నా రని మంద కృష్ణ మాదిగను ముత్తినేని వీరయ్య ప్రశ్నించారు. .ఈ కార్యక్రమంలో స్టేట్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం జనరల్ సెక్రటరీ వి. నరసింహ చారి, గ్రేటర్ హైద్రా బాద్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం అధ్యక్షుడు దేశ గాని సతీష్ గౌడ్ , రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వికలాం గుల విభాగం అధ్యక్షుడు మధ్యపాక సురేష్, మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం కో ఇంఛార్జి కె. నరసింహ చారి, యాదాద్రి భువన గిరి కాంగ్రెస్ పార్టీ వికలాం గుల విభాగం జిల్లా సీనియర్ నాయకులు కె. నరేష్‌లు పాల్గొ న్నారు.

తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం, మిషన్ భగీరథ సర్కిల్ :: ఖమ్మం
(ఎస్.సి. బాయ్స్ హాస్టల్ పక్కన, రామాలయం వీధి, ఎన్.ఎస్.పి. క్యాంప్, ఖమ్మం)
No. 3/2024-25 టెండర్ నోటీసు తేది: 24.06.2024
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, రామవరం దగ్గర, పాల్వంచ ప్రాంతంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌కు మిషన్ భగీరథ తాగునీరు కనెక్షన్ అందించడం కొరకు వివిధ పనులకు అర్హత కలిగిన సివిల్ కాంట్రాక్టర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంలో బిడ్లను ఆహ్వానించడమైనది. అంచనా విలువ: రూ.9.00లక్షలు, షెడ్యూళ్లు 28.06.2024 నుండి 12.07.2024న మ.3.00గం.ల వరకు వెబ్‌సైట్ https://tender.telangana.gov.inలో పొందవచ్చు. బిడ్ల ప్రారంభం: 15.07.2024న సా.4.00గం.లకు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, మిషన్ భగీరథ సర్కిల్, ఖమ్మం.
DIPR R.O. No. : 157-DP/CL/ADVT/1/2024-25 Date: 24-06-2024

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు & భవనాల శాఖ
జిల్లా (R&B) అధికారి, సంగారెడ్డి జిల్లా.
CTN. NIT NO. EE(R&B)/SRD/PAtoEE/DB/T1/02/2024-25/
తేది: 19.06.2024
సంగారెడ్డి జిల్లాలో కి.మీ. 6/439 నుండి 6/500 వరకు కవేలి-కోహిర్-తురమామిడి రోడ్‌కు CC రోడ్డు వేయడానికి FDR. అంచనా విలువ: రూ.15.00లక్షలు, పైన తెలిపిన పనికి బిడ్ దాఖలుకు ఆఖరి తేది: 03.07.2024. ఫోన్ నెం. 9440818095 / 9440818439. మరిన్ని వివరాలకు www.tender.telangana.gov.inలో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), జిల్లా (R&B) అధికారి, సంగారెడ్డి జిల్లా.
DIPR R.O. No. : 159-DP/CL/ADVT/1/2024-25 Date: 24-06-2024

ప్రజాపక్షం
మంగళవారం, జూన్ 25

# ఉన్నత విద్యతో చెలగాటం

ఎంబిబిఎస్ కోర్సుల్లో ప్రవేశానికి ఉద్దేశించిన నీట్–యుజి పరీక్ష నిర్వహణలో పేపర్ లీకేజి సహా వెలుగుచూసిన అవకతవకలు, రేపుపొద్దున (ఆదివారం) పరీక్ష అనగా నీట్–పిజి ఎంట్రెన్స్ పరీక్ష వాయిదా, పరీక్ష నిర్వహించిన మరునాడు యుజిసి నెట్ రద్దు, సిఎస్ఐఆర్–యుజిసి నెట్ వాయిదా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఉన్నత విద్యతో ఆడుతున్న చెలగాటాన్ని లెదా దాని అసమర్థతను బహిర్గతం చేస్తున్నది. నీట్–యుజి 23 లక్షల మంది విద్యార్థులు, యుజిసి నెట్ 9లక్షల విద్యార్థులు, సిఎస్ఐఆర్ –నెట్ 2 లక్షల విద్యార్థులు, నీట్–పిజి–2 లక్షల విద్యార్థులు. ఉన్నత విద్యను కోరుకుంటున్న ఇన్ని లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు సిద్ధం కావటానికి ఎన్ని వ్యయ ప్రయాసలు పడ్డారో కదా! కేంద్ర ప్రభుత్వం స్వయంప్రతిపత్తి సంస్థల ద్వారా, మంత్రిత్వ శాఖల ద్వారా నేరుగా నిర్వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మకమైన పరీక్షలను అవకతవకలు బయటపడి లేదా అనుమానాలతో వాయిదావేసినప్పుడు, రద్దు చేసినప్పుడు, పేపరు లీకేజి నిర్ధారణ అయినప్పుడు తమ బిడ్డల ఉన్నతిని ఆశించి లక్షలులక్షలు ఖర్చుచేసిన తల్లిదండ్రులు, స్వయంగా పరీక్షార్థులు ఆర్థికంగా, మానసికంగా అనుభవించిన క్షోభకు విలువకట్టగల షరాబెవ్వడు. నీట్–యుజి పరీక్షను కేంద్ర విద్యామంత్రిత్వశాఖకు చెందిన నేషనల్‌టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) నిర్వహిస్తున్నది. ఎండి, ఎంఎస్, పిజి డిప్లమా కోర్సుల్లో ప్రవేశానికై నీట్–పిజి పరీక్షను నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఆరోగ్య మంత్రిత్వశాఖ) నిర్వహిస్తోంది. మార్చిలో జరగాల్సిన ఈ పరీక్షను వాయిదా వేయటం ఇది మూడవసారి.

మే 5న నిర్వహించిన నీట్–యుజి పరీక్ష ఫలితాలను షెడ్యూలు తేదీ కన్నా 11 రోజులముందే –సార్వత్రిక ఎన్నికల ఫలితాల ప్రకటనరోజు ప్రకటించటంలోనే ఏదో దాపరికం గోచరించింది. దాదాపు 60 మందికి ఒకే టాప్ ర్యాంక్ రావటంతో అనుమానాలు బలపడ్డాయి. విద్యార్థులు పలువురు సుప్రీంకోర్టు తలుపు తట్టారు. సుప్రీంకోర్టు పరీక్ష రద్దు డిమాండ్‌ను తిరస్కరించి అవకతవకలపై ఆరాతీయటంతో కొందరికి గ్రేస్ మార్కులేకాదు, పేపర్‌లీకేజి బయటపడింది. అప్పటివరకు ఏవో అర్థరహితమైన వాదనలు చేస్తూ వచ్చిన కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్, దేశమంతటా విద్యార్థుల ఆందోళన, ప్రతిపక్షాల దాడి నేపథ్యంలో ఈ వ్యవహారంపై రెండ్రోజుల క్రితం సిబిఐ దర్యాప్తు ఉత్తర్వు చేశారు. అరెస్టులు మొదలుపెట్టారు. అదేసమయంలో ఎన్‌టిఎ డైరెక్టర్ జనరల్ సుబోధ్ కుమార్ సింగ్‌ను తొలగించారు. ఈ కనీస చర్య తీసుకోవటానికి విద్యామంత్రికి దాదాపు పక్షం రోజులు పట్టింది. ఈ పరీక్ష నిర్వహణలో నామమాత్రపు తప్పు జరిగినా క్షమించబోమని సుప్రీంకోర్టు హెచ్చరించాక విద్యామంత్రి చర్యలు వేగవంతం చేశారు. పరీక్ష పత్రాల లీకేజికి పాల్పడే వ్యక్తులు, సంస్థలను కఠినంగా శిక్షించేందుకు కేంద్రం చేసిన చటాన్ని గుర్తుచేశారు. పరీక్షల నిర్వహణ పద్ధతిని క్షుణ్ణంగా పరిశీలించి దిద్దుబాటు చర్యలు సూచించేందుకు ఇస్రో మాజీ ఛీఫ్ కె. రాధాకృష్ణన్ ఛైర్మన్‌గా ఏడుగురు సభ్యులతో కమిటీ ప్రకటించారు. ఇవన్నీ కేంద్రప్రభుత్వ అహన్ని సమర్థించుకునేందుకు అవసరమైన రొటీన్ చర్యలు. కానీ ఇప్పుడవి కన్నీటి తుడుపు చర్యలు.

ఉన్నత విద్య విషయంలో ఇంత అస్తవ్యస్థ పరిస్థితులు బయటపడినప్పుడు విద్యామంత్రికి బాధ్యతలేదా? మోదీ రెండవ ప్రభుత్వంలోనూ ఆయనే విద్యామంత్రి. ఆయన రాజీనామాకు విద్యార్థిసంఘాలు, ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను గౌరవించటం ఆయన నైతికతకాదా? రోజూ ఏదోక సుభాషిత ప్రసంగం చేసే ప్రధానమంత్రి నరేంద్రమోదీ వివాద సందర్భాల్లో తనకు అలవాటైన మౌనమేపాటిస్తున్నారు.

తమది వరుసగా మూడవ ప్రభుత్వం, చరిత్రలో అద్భుతం అని జబ్బలు చరుచుకుంటున్న మోదీ ప్రభుత్వం ప్రతిపక్షంతో ఘర్షణతోనే తన ప్రయాణం ప్రారంభించింది. ప్రొటెం స్పీకర్‌గాఅత్యంత సీనియర్‌ను కాదని రెండవ సీనియర్‌ని నియమించింది. ఇందుకు నిరసనగా ప్రొటెం స్పీకర్ సహాయకుల జాబితా నుండి ప్రతిపక్షసభ్యులు ఉపసంహరించుకున్నారు. నీట్–యుజి తదితర ఎంట్రెన్స్ పరీక్షల భాగోతంపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీయటం ఖాయం.

## పచ్చి మితవాద మలుపును

# ఫ్రాన్స్ నిరోధిస్తుందా?

**జోవాన్ సోనీ చెరియన్**

యూరోపియన్ పార్లమెంటుకు జూన్ 6 నుండి 9వ తేదీలలో ఇయు అంతటా జరిగిన ఎన్నికల్లో ఫ్రాన్స్ దేశంలో అత్యంత మితవాద పార్టీ రాసెంబుల్‌మెంట్ నేషనల్ (ఆర్ఎన్) లేదా నేషనల్ ర్యాలీ అత్యధికంగా 31.5 శాతం ఓట్లు సాధించి అతి పెద్ద జాతీయ పార్టీగా నిలిచింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రోన్ నేతృత్వంలోని మధ్యేమార్గ సంకీర్ణానికి కేవలం 14.6 శాతం ఓట్లు మాత్రమే లభించాయి. ఈ ఫలితాలను చూసి అతి మితవాద శక్తులకు అడ్డుకట్టవేసేందుకు మాక్రోన్ ఆకస్మిక జాతీయ ఎన్నికలను ఆదేశించారు, జూన్ 30, జూలై 7వ తేదీల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి. ఈ రాజకీయ జూదం విఫలమయ్యే అవకాశం ఉందని, అతి మితవాద పార్టీ ఆర్ఎన్ పార్లమెంటరీ పార్టీ నాయకురాలు మెరైన్ లీ పెన్, అధ్యక్షులు జోర్డన్ బార్డెల్లా క్షేత్రస్థాయిలో బలం పుంజుకున్నారని, లీపెన్ దేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకులుగా మారారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఒకప్పుడు 'లీ పెన్ తప్ప ఎవరైనా' అనే అభిప్రాయంతో ఉన్న దేశంలో వ్యూహాత్మక మార్పులతో అనేక సంవత్సరాల తరువాత ఆర్ ఎన్ ఎదిగింది. ఈ దశలో లీ పెన్ నేతృత్వంలోని ఆ పార్టీ తన ఫాసిస్టు మూలాల నుండి దూరం జరగడం ద్వారా ఫ్రెంచ్ ఓటర్లు, ఉన్నత వర్గాల ఆమోదం పొందింది. ఫ్రెంచ్ చరిత్రలోని 1960 కల్లోల కాలంలో 'ఆర్ఎన్' పార్టీ మూలాలు ఉన్నాయి. ఫ్రాన్స్ నుండి ఉత్తర ఆఫ్రికా దేశానికి స్వాతంత్ర్యం కల్పించిన అల్జీరియన్ యుద్ధం; ఐదవ గణతంత్ర ఆవిర్భావం (ఫ్రాన్స్‌లోని ప్రస్తుత ప్రభుత్వ విధానం), 1968 మేలో యూనివర్సిటీ విద్యార్థులు, కార్మిక సంఘాల నిరసనలు,అప్పటి వరకు చెల్లా చెదురుగా ఉన్న నియో నాజీ, అతి మితవాద సంస్థలను 1969లో ఆర్డర్ నావియా (ఒఎన్) లేదా న్యూ ఆర్డర్ అనే పేరుతో ఒక్క గొడుగు కిందకు చేర్చాయి. ఈ సంస్థ 'పశ్చిమానికి రక్షణ' పేరుతో రాజకీయ పార్టీలను నిషేధించి ఫాసిస్టు రాజ్యాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. విదేశీ వలసదారులను వ్యతిరేకించడం ద్వారా 'శ్వేత జాతి'ని పరిరక్షించాలని పిలుపునిచ్చింది.

రాజకీయ క్షేత్రంలో ఒంటరి అవుతామనే భయంతో 'ఒఎన్' ఎన్నికల రంగంలోకి ప్రవేశించాలని భావించింది. ఉద్యమ ముఖంగా ఒక నేత కోసం ఎదురుచూసింది. చివరకు జీన్ మేరీ లీ పెన్‌ను ఎంపిక చేసుకుంది. అల్జీరియన్ యుద్ధయోధుడు, ఈ 44 ఏళ్ళ ఈ నాయకుడిని 1972లో 'ఒఎన్' రాజకీయ అంగమైన ఫ్రంట్ నేషనల్ (ఎఫ్ఎన్) లేదా నేషనల్ ఫ్రంట్‌కు నేతృత్వం వహించేందుకు సరైన నాయకుడని భావించింది.

లీ పెన్ వేగంగా పార్టీ పగ్గాలు చేతికితీసుకోవడంతో 'ఒఎన్', 'ఎఫ్ఎన్'ల బంధం కొంతకాలమే సాగింది. 1973 ఎన్నికలలో విద్యను రాజకీయాల నుండి వేరు చేయడం, చిన్న వ్యాపారాలకు అండగా ఉండడం, మాతృమూర్తులు ఇళ్ళలోనే ఉండాలనే సంప్రదాయ విలువల ఆధారంగా ఎఫ్ఎన్ ప్రచారం సాగడంతో 'ఒఎన్' అతివాద భావాలు ఎక్కడా కనిపించలేదు.

'ఒఎన్'తో తెగదెంపులు చేసుకున్నప్పటికీ 'ఎఫ్ఎన్' ఆవిర్భావం నుండి 2011 వరకు దానికి నాయకుడిగా ఉన్న లీ పెన్ పెద్దగా విస్తృత ఎన్నికల ఆమోదం పొందలేకపోయారు. ఐదు సార్లు అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేయగా, 2002లో రెండవ రౌండ్‌లోకి ప్రవేశించడమే ఆయన సాధించిన అతి పెద్ద విజయం. అదే సమయంలో యూదు మత వ్యతిరేక వ్యాఖ్యలు, వారి మారణహోమం(హోలోకాస్ట్) జరగలేదనే వ్యాఖ్యల ద్వారా ఆయన పెద్ద వివాదల్లో చిక్కుకున్నారు. ఫెడరల్ డెమోక్రసీ భావనకే ఆయన విరోధి అని పరిగణించిన ప్రధాన స్రవంతి మీడియా పార్టీలు ఆయనను 'రిపబ్లిక్'కు భూతం అని ముద్ర వేశాయి.

**ఆర్ఎన్‌కు ప్రజాదరణ ఎలా?**

అలాంటిది ఎఫ్ఎన్ (ప్రస్తుత ఆర్ఎన్)కు ఇప్పుడు ఫ్రాన్స్ దేశంలో ఎలా ప్రజాదరణ పెరిగింది? దీనికి లభించే సమాధానం – మెరైన్ లు పెన్. 2011లో జీన్ లీ పెన్ స్థానంలో ఆయన కుమార్తె మెరైన్ లీ పెన్ 'ఎఫ్ఎన్' అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. తండ్రితో పోల్చినప్పుడు లీ అంత అతివాది కాదు. తన తండ్రి వివాదాస్పద ప్రకటనలకు ఆమె, వారి పార్టీ దూరంగా ఉండడం ప్రారంభించింది. జీన్ లీ పెన్‌ను పార్టీ నుండి 2015లో బహిష్కరించారు. తన తండ్రితో సంబంధాలను సంపూర్ణంగా తెగదెంపులు చేసుకునేందుకు మెరైన్ లు పెన్ 2018లో ఏకంగా తమ పార్టీ పేరును నేషనల్ ఫ్రంట్ (ఎఫ్ఎన్) నుండి రాసెంబుల్‌మెంట్ నేషనల్ (ఆర్ఎన్)గా మార్చేశారు.


లీ పెన్


మాక్రోన్

ఈ మార్పు అంత సవ్యంగా సాగలేదు. మెరైన్ లీ పెన్ తన స్వంత వ్యాఖ్యలపైనే పలుమార్లు వెనక్కి తీసుకున్నారు. ఉదాహరణకు 2017లో ఆమె యూరో కరెన్సీని 'ఆర్థిక వైఫల్యం' అని అన్నారు. యూరోపియన్ యూనియన్ అతిగా ప్రపంచీకరణ చెంది, ఫ్రాన్స్ వృద్ధిని నిరోధిస్తుందని, యుకె 'బ్రెగ్జిట్' తరహాలోనే ఫ్రాన్ కూడా 'ఫ్రెగ్జిట్' కావాలని వ్యాఖ్యానించారు. ఇప్పుడు తన మాటలను సవరించుకొని ఇయును సమర్థించారు. ఆర్ఎన్ ప్రధాన విధానాలకు ప్రాతిపదిక వలసలు, 'జాతీయ ప్రాధాన్యత'. ఆ పార్టీ వలసలను పూర్తి గా వ్యతిరేకిస్తూ అక్రమ వలసదారులందరినీ వెనక్కి పంపేయాలని, సరిహద్దులను కఠినంగా నియంత్రించాలని, జన్మహక్కు పౌరసత్వాన్ని నిషేధించాలనే తదితర డిమాండ్‌లు చేస్తుంది. పెరిగిపోతున్న వలసదారుల జనాభా, రికార్డు స్థాయి కాందిశీకులు, ఫ్రాన్స్‌లో ప్రవేశానికి శరణార్థుల విన్నపాలతో ఒకప్పుడు కఠినంగా ఉండే విధానాలు ఇప్పుడు మరింత మందిని ఆహ్వానిస్తున్నట్లుగా మారాయి. దీనికి తోడు ఫ్రాన్స్‌ను 'ఉగ్రవాదుల ఆక్రమణ' చేసుకుంటున్నారనే కుట్ర సిద్ధాంతాలతో పాటు 2020లో మహమ్మద్ ప్రవక్త క్యారికేచర్‌ను చూపినందుకు పాఠశాల ఉపాధ్యాయురాలిని చంపేసిన హింసాత్మక ఘటనలకు తోడు ఇటీవల 17 సంవత్సరాల అల్జీరియా బాలుడిని మొరాకో మూలాలు కలిగిన పోలీసు అధికారి చంపేయడం భద్రతపై ఆందోళనలను సృష్టించాయి. ఆ దేశంలో సాంస్కృతిక ఘర్షణకు అవకాశాలు కల్పించాయి. కొందరు వలసదారులు (ముస్లింలు అని ఉద్దేశం) ఫ్రెంచ్ సంస్కృతిలో సరిగా మమేకం కావడం లేదని, 'లాయిసైట్' (మతాన్ని, రాజ్యాన్ని వేరు చేయడం) అనే ఫ్రెంచ్ సూత్రానికి కట్టుబడడం లేదని 'ఆర్ఎన్' అధికార ప్రతినిధి పదే పదే చెబుతుంటారు. దాంతో పాటు 'ఫ్రెంచ్ ఫస్ట్' (మొదట ఫ్రెంచ్ జాతీయులే) అనే వైఖరిని ప్రచారం చేస్తూ, ఫ్రెంచ్ పౌరులకు ఉద్యోగాలు, గృహాలు, సామాజిక ప్రయోజనాలలో ప్రథమ ప్రాధాన్యతను ఇస్తామని వాగ్దానం చేస్తోంది.

> ‘ఆదివారం వెల్లడైన తాజా సర్వేలో లీ పెన్ నేతృత్వంలోని అతి మితవాద పార్టీ ఆర్ఎన్‌కు వామపక్ష పోటీనిస్తున్నట్లుగా వెల్లడైంది. లీ పారిసియన్ దినపత్రిక, రేడియో ఫ్రాన్స్‌లు సంయుక్తంగా నిర్వహించి ఇప్సోస్ సర్వేలో ఆర్ఎన్ పార్టీ 35.5 శాతం ఓట్లతో ముందుంది. వామపక్ష కూటమి న్యూ పాపులర్ ఫ్రంట్ (ఎన్‌పిఎఫ్) 29.5 శాతంతో ద్వితీయ స్థానంలో ఉంది. అధ్యక్షుడు మాక్రోన్ నేతృత్వంలోని అధికార మధ్యేవాద కూటమి 19.5 శాతంతో తృతీయ స్థానంలో నిలిచింది.’

తద్వారా 'ఆర్ఎన్' ప్రజాదరణ కలిగిన మితవాద ఉద్యమంగా పెరిగింది. అధ్యక్ష ఎన్నికల్లో లీ పెన్ ఓటు వాటా 2017లో 34 శాతం నుండి 2022లో 41 శాతానికి పెరిగింది. 2023 డిసెంబర్‌లో ఫ్రాన్స్‌ఇన్ఫో, లే మోండే ప్రచురించిన సర్వేలో 45 శాతం మంది ఫ్రాన్స్ ప్రజాస్వామ్యానికి 'ఆర్ఎన్' ముప్పు ఏమి కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే సమయంలో 41 శాతం మంది అందుకు పూర్తి భిన్నంగా ప్రజాస్వామ్యానికి ముప్పు అనేది వాస్తవమే అనే అభిప్రాయాన్ని తెలియజేశారు. లీ పెన్ బహిరంగ సభల్లో మహిళా హక్కులను పరిరక్షిస్తామని (ఇస్లాంలోని పితృస్వామ్య విధానాల అమలుకు భిన్నంగా) చెబుతున్నారు. అలాగే పర్యావరణ వాదాన్ని ప్రచారం చేస్తున్నారు.

**బార్డెల్లా ప్రభావం**

'ఆర్ఎన్' తన స్వదేశీ రక్షణవాద కూడిన ఆర్థిక విధానాలను ప్రజాపనులపై వ్యయాన్ని పెంచుతామనే ప్రజారంజక విధానాలతో సమతుల్యత పాటిస్తుంది. పదవీ విరమణ వయసును పెంచేందుకు మాక్రోన్ ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ క్రమంగా దానిని వెనక్కి తీసుకుంటామని ప్రకటించింది. అదనంగా విద్యుత్, ఇందనం, ఇతర నిత్యావసర వస్తువులపై వ్యాట్‌ను తగ్గిస్తామని వాగ్దానం చేసింది. గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉండే దక్షిణ ఫ్రాన్స్‌పై తన పట్టును నిలుపుకుంటూ, ఉత్తర పారిశ్రామిక ప్రాంతాలలో కూడా 'ఆర్ఎన్' ప్రవేశించింది.

ఇరవై ఎనిమిది సంవత్సరాల టెక్నాలజీ ప్రియుడు జోర్డన్ బార్డెల్లాను పార్టీ అధ్యక్షునిగా నియమించుకోవడం ద్వారా లీ పెన్ ఉన్నత వృత్తి నిపుణులను కూడా తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. అతను లీపెన్ అభిమాని, బహుశా ప్రధాని మంత్రి అభ్యర్థి కూడా. కొవిడ్ మహమ్మారి తరువాత పరిణామాలు, రష్యా–ఉక్రేన్ యుద్ధంతో ఇంధన సంక్షోభం, జీవన వ్యయం పెరుగదలతో ప్రస్తుతం పాతుకుపోయిన రాజకీయాలకు వ్యతిరేకంగా మారిన యువతను మితవాదం వైపునకు మళ్ళించేందుకు బార్డెల్లా కృషి చేస్తున్నారు. బార్డెల్లా తెలివితేటలు, లీపెన్ ప్రణాళికతో 35 శాతం ఓట్లతో 'ఆర్ఎన్' ఫ్రెంచ్ ఎన్నికల తొలి రౌండ్‌లో విజయం సాధించేందుకు సిద్ధంగా ఉందని తాజా ఎన్నికల అంచనాలు చెబుతున్నాయి. 'ఆర్ఎన్' విధానాలు ప్రజాకర్షణీయంగా ఉన్నప్పటికీ, వారి తమ పెడవాద గుణం నుండి బయట ఉండలేకపోతున్నారు. 'ఫ్రెంచ్ ఫస్ట్' అనే విధానం రాజ్యాంగానికి విరుద్ధమైనది. రాజ్యాంగాన్ని మార్చేందుకు రిఫరెండం నిర్వహిస్తామని లీ పెన్ ఇప్పటికే ప్రకటించారు. అలాగే వ్యాట్ కోత విధించే ప్రతిపాదన, పదవీ విరమణ వయసు తగ్గింపు వంటివి జిడిపిలో 5 శాతం అప్పుల భారం పెంచుతుందని ఇప్పటికే అంచనా వేశారు. 'ఆర్ఎన్' ప్రజాకర్షక విధానాలు, నాయకత్వం ఫ్రాన్స్‌ను ఎటు తీసుపోతుందో వేచి చూడాలి.

**'ఆర్ఎన్'కు వామపక్ష కూటమే ప్రధాన పోటీదారు:** ఆదివారం వెల్లడైన తాజా సర్వేలో లీ పెన్ నేతృత్వంలోని అతి మితవాద పార్టీ ఆర్ఎన్‌కు వామపక్ష పోటీనిస్తున్నట్లుగా వెల్లడైంది. లీ పారిసియన్ దినపత్రిక, రేడియో ఫ్రాన్స్‌లు సంయుక్తంగా నిర్వహించి ఇప్సోస్ సర్వేలో ఆర్ఎన్ పార్టీ 35.5 శాతం ఓట్లతో ముందుంది. వామపక్ష కూటమి న్యూ పాపులర్ ఫ్రంట్ (ఎన్‌పిఎఫ్) 29.5 శాతంతో ద్వితీయ స్థానంలో ఉంది. అధ్యక్షుడు మాక్రోన్ నేతృత్వంలోని అధికార మధ్యేవాద కూటమి 19.5 శాతంతో తృతీయ స్థానంలో నిలిచింది.

('ది హిందూ సౌజన్యంతో)

# కర్నాటక మణిహారం నాగరహోళే టైగర్ రిజర్వ్

నాగరహోళే టైగర్ రిజర్వ్‌ను కర్నాటక మణిహారంగా పేర్కోవచ్చు. మైసూరు, కొడగు జిల్లాల్లో 847.981 చదరపు కిలోమీటర్ల వైశాల్యంలో ఉన్న ఈ రిజర్వ్‌కు పాము ప్రవాహం అనే అర్థం వచ్చేలా నాగరహోళే అనే చిన్న నది పేరు పెట్టారు. ఇది దక్షిణాన వాయనాడ్ వన్యప్రాణుల అభయారణ్యం (కేరళ), దాని ఆగ్నేయ భాగాలలో బందీపూర్ టైగర్ రిజర్వ్‌తో కలిసి ఉంది. దీని ఆవాసం కూడా నీలగిరి బయోస్పియర్ రిజర్వ్‌లోని ఒక భాగం. ఈ టైగర్ రిజర్వ్‌కు పశ్చిమాన కబిని, ఆగ్నేయంలో తారక రిజర్వాయర్లు ఉన్నాయి. ఈ రెండూ కర్నాటకలోని అతిపెద్ద నీటి వనరులు. ప్రసుత్తం రక్షిత ప్రాంతంగా రిజర్వ్ మూలాలు మైసూర్ రాజ్య మాజీ పాలకులైన వడయార్ రాజ వంశంతో ముడిపడి ఉన్నాయి. నాటి పాలకులు వేటాడేందుకు ప్రత్యేకంగా నాగరహోళే వెళ్లేవారు. అనంతరం ఇది కూర్గ్ రాష్ట్రంలోకి వెళ్లింది. 1955లో దీనిని వన్యప్రాణుల అభయారణ్యంగా మార్చారు. అనంతరం, 1988లో దీనిని నేషనల్ పార్క్‌గా అభివృద్ధి చేశారు. 1999లో టైగర్ రిజర్వ్‌గా ప్రకటించారు. దీనితో నాగరహోళే ప్రాజెక్ట్ టైగర్ కిందకు వచ్చింది. ఇక్కడ దక్షిణ ఉష్ణమండల వాతావరణ పరిస్థితులు ఉంటాయి కాబట్టి, ఆకు రాల్చే రకం వృక్ష జాతులు ఎక్కువగా ఉంటాయి. ఈ అడవులు 'హడ్లు' అని పిలిచే చిత్తడి నేలలతో కలిసి ఉంటాయి. పచ్చిక బైళ్లు, కూడా ఉన్న ఈ ప్రాంతం అడవి శాకాహారులకు అనుకూలంగా ఉంటుంది. వాణిజ్యపరంగా చూస్తే రోజ్‌వుడ్, టేజ్‌వుడ్, చందనం, సిల్వర్ ఓక్ ఇక్కడ



బాగా పెరుగుతాయి. అత్యధిక వాణిజ్య ఆదాయాన్ని సమకూర్చిపెడతాయి. పులి, చిరుత, అడవి కుక్క, ఎలుగుబంటి, ఏనుగు, సాంబార్, చిటాల్, నాలుగు కొమ్ముల జంక, అడవి పంది, సౌత్‌వెస్ట్ లంగూర్ తదితర జంతువులు కనిపిస్తాయి. కాగా, దీనికి సమాంతరంగా, పశ్చిమ కనుమల్లో నీలగిరి బయోస్పియర్ రిజర్వ్ ఉంది. ఇది తమిళనాడు, కేరళ, కర్నాటక ప్రాంతాల్లో విస్తరించింది. భారత దేశంలో బయోస్పియర్ రిజర్వ్‌గా దీనిని 1986లో నెలకొల్పారు. రిజర్వ్ మొత్తం వైశాల్యం 5,520 చదరపు కిలోమీటర్లు. ఇది భారతదేశంలోనే అతి పెద్ద రక్షిత అటవీ ప్రాంతం. ముదుమలై వన్యప్రాణుల అభయారణ్యం, వయనాడ్ వన్యప్రాణి అభయారణ్యం, బందీపూర్ నేషనల్ పార్క్, నాగర్ హోల్ నేషనల్ పార్క్, ముకుర్తి నేషనల్ పార్క్, సైలెంట్ వ్యాలీ ఈ రిజర్వ్‌లో రక్షిత ప్రాంతాలుగా ఉన్నాయి.

# విస్తృత ప్రొటీన్ల మైక్రోఆల్గే

మైక్రోఆల్గేలో ప్రొటీన్లు ఎక్కువగా ఉన్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఆల్గే అనేది కిరణజన్య సంయోగక్రియను నిర్వహించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న జల జీవుల విభిన్న సమూహం. సముద్రపు పాచి (కెల్ప్ లేదా ఫైటోప్లాంక్టన్ తదితరాలు) వంటి ఆల్గేలు మనకు సుపరచితమైనవే. చెరువు ఒడ్డు లేదా సరస్సులలో ఆల్గల్ వికసిస్తుంది. తద్వారా ఆల్గే ఏర్పడుతుంది. ఆల్గేకు సంబంధించిన విస్తారమైన, వైవిధ్యమైన ప్రపంచం ఉందంటే ఆశ్చర్యం కలగక మానదు. ఇది మనకు సహాయపడటమే కాదు, మన ఉనికికి కీలకమైనది కూడా. ఇలావుంటే, మైక్రోఆల్గే లేదా మైక్రోఫైట్లు అనేవి కంటికి కనిపించని సూక్ష్మ ఆల్గేగా పేర్కోవాలి. ఇవి సాధారణంగా మంచినీరు, సముద్రాల్లోని ఫైటోప్లాంక్టస్, నీటి కాలమ్, అవక్షేపంలో నివసిస్తాయి. ఇవి ఒకొక్కటిగానూ, గొలుసులుగానూ, సమూహాలుగానూ జీవించే ఏకకణ జాతులు. సముద్ర శాస్త్రంలో భౌతిక (ఉష్ణోగ్రత, లవణీయత, కాంతి వ్యాప్తి), రసాయన (పిహెచ్, కరిగిన ఆక్సిజన్, పోషక లవణాలు) సముద్రపు నీటి లక్షణాలను కలిగి ఉన్న పరిమాణాన్ని సముద్ర కాలమ్‌గా పేర్కొంటారు. బయో సర్కిల్‌ను సముద్రపు కాలమ్ రూపంలో కొలుస్తారు. కాగా, ఈ సముద్ర కాలమ్‌లో మైక్రోఆల్గేను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసిటి) శాస్త్రవేత్తలు గుర్తించారు. వీటిలో విస్తృత శ్రేణి ఆహార, ఫీడ్ అప్లికేషన్లను అనువైన పదార్థాలు ఉన్నట్టు కనుగొన్నారు. శాస్త్రవేత్తల అధ్యయనాన్ని అనుసరించి మైక్రోఆల్గే అనేది సూక్ష్మ శైవల జాతులు, స్థూలంగా ఉండే ఇతర ఆల్గేలకు భిన్నంగా ఉంటాయి. ఒక్కోసారి గుంపులుగానూ, సమూహాలుగానూ ఉంటాయిగానీ, ఎక్కువ శాతం ఏకకణ జీవులుగానే కనిపిస్తాయి. మిగతా ఆల్గేల మాదిరి వీటికి మూలాలు, కాండం, ఆకులు అనేవి ఉండవు. అవి ఎక్కువగా కిరణజన్య సంయోగక్రియకు సంబంధించినవి కావడం గమనార్హం. మంచినీరు, ఉప్పునీరు, సముద్ర జల వాతావరణాలలో వృద్ధి చెందగల వివిధ రకాల జల ఆవాసాలలో ఇవి కనిపిస్తాయి. ఈ మైక్రోఆల్గే పర్యావరణ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆహారాన్ని మరింత శక్తివంతంగానూ, అధిక ప్రొటీన్లుతో కూడినదిగానూ చేసే శక్తి మైక్రోఆల్గేకు ఉంది. అంతేగాక, మనిషికి మంచి చేసే వివిధ జీవులకు మైక్రోఆల్గే మద్దతునిస్తుంది. పోషక సైక్లింగ్‌ను ప్రభావితం చేస్తుంది.



# కాలా అజర్‌తో జాగ్రత

కాలా అజర్ వంటి ఉష్ణమండల వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) హెచ్చరించింది. దీని కట్టడి కోసం ప్రపంచ దేశాలకు కొత్త ఫ్రేమ్‌వర్క్‌ను ప్రారంభించింది. కాలా అజర్ అనేది పరాన్న జీవి నుంచి సంక్రమించే ఒక రకమైన ఇన్ఫెక్షన్. దీనిని విసెరల్ లీష్మానియాసిస్ (విఎల్) అని కూడా పిలుస్తారు. ఇది ప్రొటోజోవా వర్గానికి చెందిన పరాన్న జీవి ద్వారా సంక్రమిస్తుంది. లీష్మానియా డోనోవాని వల్ల కలిగే లీష్మానియాసిస్ తీవ్ర రూపంగా కాలా అజర్‌ను నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ వ్యాధి కొన్ని రకాల కీటకాలు కుట్టినప్పుడు మనిషిలోకి ప్రవేశిస్తుంది. ఈ వ్యాధి సోకినవారికి ఒక నిర్ధారిక సమయంగానీ, కాలంగానీ లేకుండా జ్వరం వస్తుంది. అంటే, ఒకసారి జ్వరం ఉంటే, మరుక్షణంలోనే ఉండదు. హఠాత్తుగా తిరిగి వస్తుంది... అంతలోనే తగ్గుతుంది. ఈ నిలకడలేని జ్వరం వల్ల నీరసం, బరువు తగ్గడం, కాలేయం వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయి. సాధారణ జ్వరమే అని నిర్లక్ష్యం చేస్తే, తీవ్రమైన రక్తహీనతకు, కొన్ని సమయాల్లో మరణానికి దారి తీస్తుంది. ఆర్‌కె39 (rK39) డయాగ్నిస్టిక్ కిట్ వంటి పారాసిటోలాజికల్ లేదా సెరోలాజికల్ పరీక్షలతో ఈ రుగ్మతను గుర్తించవచ్చు. ఇది ఆసియా, ఆఫ్రికా, అమెరికా సహా 75 దేశాల్లో కనిపించినట్టు డబ్ల్యుహెచ్ఒ ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాధిగ్రస్థుల్లో 18 శాతం మంది భారత్‌లోనే ఉన్నారని తెలిపింది. ఇది ప్రాణాంతకమైన రుగ్మత కాకపోయినప్పటికీ, సరైన సమయంలో చికిత్స చేయించుకోవడం అత్యవసరం. నిలకడలేని రీతిలో జ్వరం వచ్చినా, నీరసం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించినా, వెంటనే వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలి. క్రమం తప్పకుండా మందులు వాడాలి.



# లిటిగేషన్‌లో ఉన్న ఆస్తులకు రక్షణ 'లిస్ పెండెన్స్'

ఇటీవలి కాలంలో ఆస్తుల బదిలీ అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు 'లిస్ పెండెన్స్' అనే పదం తెరపైకి వస్తున్నది. ఈ పదానికి అర్థం ఏమిటనే ప్రశ్నకు సూక్ష్మంగా సమాధానం చెప్పాలంటే, లిటిగేషన్‌లో ఉన్న ఆస్తులకు రక్షణ కల్పించడం... అంటే, కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పుడు, దానిని మూడో పార్టీకి అమ్మకానికి లేదా యాజమాన్య హక్కులు బదలాయించడానికి వీల్లేదు. కాబట్టి, సదరు ఆస్తి హక్కును కోరుతున్న పార్టీలలో వాస్తవాధికారం ఎవరికి ఉంటుందో, వారి హక్కులను 'లిస్ పెండెన్స్' కాపాడుతుంది. సరైన అనువాదం చేయాలంటే, 'పెండింగ్ దావా'గా పేర్కోవాలి. ఇది భారత ఆస్తి బదిలీ చట్టం 1881 (టిపిఎ)లోని సెక్షన్ 52లోని నిబంధనలకు వర్తించకపోవడమే న్యాయమని ఇటీవల సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఆస్తి బదిలీ చట్టాన్ని ఉటంకిస్తూ, లిన్ పెండన్స్ సూత్రాల వర్తింపును నిరోధించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. సదరు కేసులో తుది తీర్పు వెలువడే వరకూ, ఆ ఆస్తిపై ఎలాంటి లావాదేవీలు జరపడానికి వీల్లేదు. థర్డ్ పార్టీకి హక్కులను బదిలీ చేయకూడదు. అయితే, కొన్ని సందర్భాల్లో ఈ ఉత్తర్వులు లేదా సిద్ధాంతం వర్తించదు. ఒప్పందం కింద లభించిన తన అధికారాన్ని ఉపయోగించి తనఖా చేసిన విక్రయానికి, బదిలీదారుడిని మాత్రమే ప్రభావితం చేసే సందర్భంలో, ఆస్తి వివరాలు సరిగ్గా లేనప్పుడు లేదా దానిని గుర్తించడానికి వీల్లేనప్పుడు, 'లెస్ పెండెన్స్' సూత్రాలు వర్తించవు.



# సింగరేణికి గనులు కేటాయించి ప్రభుత్వ రంగ సంస్థను కాపాడాలి

దేశవ్యాప్తంగా 60 గనులను కేంద్రం వేలం వేయుచున్న నేపథ్యంలో తెలంగాణలోని 'శ్రావణపల్లి' గనితో పాటు గతంలో రెండున్నర సంవత్సరాల క్రితం వేలం వేసి ప్రైవేటు వారికి కేటాయించినప్పటికీ వారు ఉత్పత్తి ప్రారంభించినందున వాటిని కూడా సింగరేణికి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్నది. తెలంగాణ నుంచి రెండవసారి పార్లమెంటు సభ్యులుగా ఎన్నికైన జి.కిషన్ రెడ్డి కేంద్ర గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి.. వారి సారధ్యంలోనే హైదరాబాదులో ఈ నెల జూన్ 21 నుండి గనుల వేలం పాట హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నందున.. వారు సింగరేణిని కాపాడుకుంటామని గత ఎన్నికల్లో వాగ్దానం చేసిన మేరకు.. ఈ వేలములో తెలంగాణలోని 'శ్రావనపల్లి' గని సింగరేణికి కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఎల్‌జిపి( లిబరలైజేషన్, గ్లోబలైజేషన్, ప్రైవేటైజేషన్) విధానాలతో ముందుకు వెళుతున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌వారికి అప్పజెప్పటందుకే మొగ్గుచూపుతుంది. 'తమ ప్రభుత్వం వ్యాపారం చేయదని'..అందుకే ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటికరిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే స్పష్టమైన ప్రకటన చేశారు. దానికి అనుగుణంగానే ప్రైవేటీకరణ స్పీడును పెంచారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మటానికి డీస్‌ఇన్వెస్ట్మెంట్ కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారు. అందుకు అనుగుణంగానే ' 2015 మార్చి 4, 20 తేదీలలో పార్లమెంటు ఉభయ సభల్లో ' బొగ్గు గనుల నిబంధనల ప్రత్యేక చట్టం 2015'ఆమోదించారు. ప్రభుత్వ బొగ్గు పరిశ్రమకు రక్షణగా ఉన్న ' బొగ్గు గనుల జాతికరణ చట్టం 1973' ను 2018 జనవరి 18న రద్దు చేశారు. ' మైన్స్ అండ మినరల్(డెవలప్మెంట్ అండ్ రెగ్యులేషన్) యాక్ట్ 2016 ప్రకారం వేలం పాటలు నిర్వహిస్తున్నారు. వేలం ప్రాతిపదికన బొగ్గు గనులను కేటాయిస్తున్నారు. దీనితో ప్రభుత్వ బొగ్గు పరిశ్రమ భవిష్యత్తుపై ఆందోళనలు ఎక్కువైనవి. ఈ నేపథ్యంలో సంస్కరణలను మరింత స్పీడ 'గా అమలు చేపడుతున్నామని కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మల సీతారామన్ బాధ్యతలు చేపడుతూ ప్రకటించారు. అందుకు వారు ఎంచుకున్నది, గత సంవత్సరంపాటుగా వాయిదా పడుతు వస్తున్న బొగ్గు గనులను వేలం ద్వారా ప్రైవేట్ వారికి అప్పజెప్పాలని నిర్ణయించినారు. 1889లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైన 135 ఏండ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సంస్థ. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రధాన భాగస్వామ్యమైన సంస్థ. పాలకులు అనుసరిస్తున్న విధానాలకు గతంలో నష్టాలకు గురవుతూ బిఐఎఫ్ఆర్(బోర్డ్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ రీ కన్స్ట్రక్షన్ ) పరిధి నుండి కాపాడుకున్నారు.

## అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : జిల్లాలో ఉన్న ప్రతి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నామని జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. జిల్లా పరిషత్తు 15వ ఆర్థిక సంఘం నిధుల (20 లక్షల ఖర్చు) నుండి భువనగిరి మండలం వడపర్తి, వీరవల్లి గ్రామాల్లో నిర్మించబోయే ఆరోగ్య ఉప కేంద్రం భవనానికి ఆయన శంకుస్థాపన పనులు ప్రారంభించారు. సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఈ ఆరోగ్య ఉపకేంద్రం పనులు పూర్తి చేసుకొని విరవెల్లితో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలకు కోసం అందు బాటులోకి తీసుకు రావాలన్నారు.స్థానిక జడ్పిటిసి బీరు మల్లయ్య, ఎంపీపీ నరాల నిర్మల వెంకట్ స్వామి, ఎంపీటీసీ కంచి లలిత మల్లయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైద్య సిబ్బంద, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి



ప్రజాపక్షం/భువనగిరిరూరల్: సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యే వరకు ఎదిగిన బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలని మాజీ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్ తెలిపారు. చందుపట్ల గ్రామంలో బీరప్ప దేవాలయం ఆవర ణంలో కురుమ కులస్తుల ముఖ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గా ల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మా నించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ సుబ్బిలు బీరప్ప, కురుమ సంఘం అధ్యక్షులు సుబ్బిలు జాంగిర్, చిన్నం బీరప్ప కంకల ఐలయ్య, కంకాల సాయిలు, సుబ్బిరు పాండు, బచ్చు శ్రీనివాస్, తోటకూర మల్లయ్య, చిన్నం ఆంజనేయులు, నరేష్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రూ.7కోట్లతో హుజూర్‌నగర్ అభివృద్ధి

మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనరవి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : రూ.7కోట్లతో మున్సిపాలిటి పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డిలు తెలిపారు.సోమవారం మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, సిడిఎంఎ దివ్యలతో సమావేశం జరిగింది.ఈ సమావేశంలో హుజూర్‌నగర్‌కు సంబంధించి గోవిందాపురం బ్రిడ్జి నిర్మాణానికి రూ.2కోట్లు, ఎన్జీవోస్ కాలనీలో దోబీఘాట్‌కు రూ.2కోట్లు, మెయిన్‌రోడ్డుకు రూ.40లక్షలు, టీచర్స్ కాలనీ రోడ్డుకు రూ.40లలక్షలు, ఎన్నెస్పీ క్యాంపు లింకురోడ్డుకు రూ.40లక్షలు,హిందూ స్మశానవాటిక మహాప్రస్థానానికి రూ.50లక్షలు, 1,7,8,9 వార్డులలో స్మశాన వాటికల నిర్మాణానికి రూ.70లక్షలు మొత్తం రూ.7కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసేందుకు క్లియరెన్స్‌లు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి,పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 26న కలెక్టరేట్ ఎదుట ధర్నా



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కెసిఆర్ పాలనలో నిరాధారణకు గురైన గ్రామ పంచాయతీ కార్మికులను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. తక్కువ వేతనాలతో గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేసి కేటగిరి వైజ్‌గా రూ.26 వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, నాయకులు ఏకలక్ష్మి , సోమన్న, శ్రీనివాస్, ప్రకాష్, ముత్యాలు,వరలక్ష్మి , వజ్జె సైదులు, బి రాంమూర్తి, పాల్గొన్నారు.

## నైపర్‌లో ర్యాంకులు సాధించిన శాతవాహన ఫార్మసీ విద్యార్థులు

ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి: శాతవాహన విశ్వవిద్యాలయం యల్.యం.డి క్యాంపస్‌లో గల ఫార్మసీ కళాశాల విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన జాతీయ ఫార్మసీ విద్యా, పరిశోధన సంస్థ (నైపర్) ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీ శైలం ఒక తెలిపారు. ఈ పరీక్షలో జి.నందిని(296), వై.స్నేహ(429), యం.సాయి కిరణ్(1633),జి.ప్రత్యూష(1819),ఎ.లోకేష్ (2244), బి.పల్లవి (2327),ఎ.రమ్య(2661),పి.సాయిపూజిత(2931),యం.భాను మతి 3324, ఎస్.జగదీష్ 3940,జి.ప్రగతి 5228ర్యాంకులు సాధించి యం.ఫార్మసీలో ప్రవేశానికి అర్హత సాధించారని ఆయన తెలిపారు. ఈ విద్యార్థులకు అంత ర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య లభిస్తుందని, అంతర్జా తీయంగా పేరుగాంచిన శాస్త్రవేత్తలతో కలిసి పనిచేసే అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రవేశానికి అర్హత పొందిన విద్యార్థులను సురేంద్ర మోహన్ ఐఎఎస్, రిజిస్ట్రార్ ఆచార్య యం.వర ప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై.కిషోర్, అధ్యాపకులు అభినందించారు.

## కోదాడ మున్సిపాలిటీకి మహర్దశ



ప్రజాపక్షం/కోదాడ : స్థానిక మున్సిపాలిటికి మహర్దశ చేకూరనున్నది. ఈ మేరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిలు కోదాడ, హుజూర్‌నగర్ నియో జకవర్గాల్లోని మున్సిపాలిటీలు కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలకు నిధుల మంజూరీపై ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, ఇతర అధికారులతో సోమవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపాలిటిలోని పెద్ద చెరువు వద్ద మినీట్యాంకు బండ్ అభివృద్ధికి రూ.8కోట్లు, టౌన్‌హాల్ నిర్మాణానికి రూ.6కోట్లు,ఖమ్మం క్రాస్‌రోడ్డు జంక్షన్ అభివృద్ధికి రూ.50లక్షలు, మున్సిపాలిటిలోని హైదరాబాద్ విజయవాడ రోడ్లలో స్వా గత తోరణాల (ఆర్చిల)నిర్మాణానికి రూ.1.10కోట్లు,చెరువుకట్ట బజా ర్ నుండి అనంతగిరి రోడ్డు వరకు మేజర్ అవుట్‌ఫాల్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.4.40కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు తెలిపారు.మున్సిపాలిటికి అదనపు ఔట్ సోర్సింగ్ శానిటరీ సిబ్బందిని మంజూరు చేస్తామని తెలిపారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజావాణి

నల్లగొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి





ప్రజాపక్షం/చింతపల్లి : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రభుత్వం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని నల్గొండ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి తెలిపారు. చింతపల్లి మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మొట్టమొదటి ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలోనే ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారం కావాలని మండల, గ్రామ అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ప్రతి సోమవారం క్రమం తప్పకుండా ప్రజావాణి నిర్వ హించాలని,వచ్చిన ఫిర్యాదులలో పరిష్కారం అయ్యేవి వెంటనే పరిష్కరిం చాలని, లేకుంటే పిర్యాదుదారుకు స్పష్టంగా వివరించాలన్నారు. ప్రజా పాల నలో లబ్దిదారులకే నేరుగా లబ్ది జరగాలన్నారు. మండల, గ్రామ స్థాయిలో రెగ్యులర్ శానిటేషన్, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆదేశించారు. ప్రజా పాలన పథకాల అమలుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ధరణి సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రధాన్యత ఇవ్వాలని, నిజమైన రైతు పట్టా కోసం ఇబ్బంది పడకూడదన్నారు. పథకాల అమలులో పంచాయతీ కార్యదర్శులదే ముఖ్య పాత్రని, ఆయా పథకాల కింద గ్రామ స్థాయిలో లబ్దిదారులను గుర్తించాలన్నారు. గ్రామ స్థాయిలో పరి ష్కారం కాని ఫిర్యాదులు మండల స్థాయికి రావాలన్నారు. పంచాయతీ కార్య దర్శిలది మినీ కలెక్టర్ పాత్రని, గ్రామ పంచాయతీ సెక్రటేరియట్ లాగా పని చేయాలని కలెక్టర్ అన్నారు. అనంతరం కలెక్టర్ నారాయణరెడ్డి ప్రజల వద్ద నుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రంలో దేవరకొండ ఆర్‌డిఓ శ్రీరాములు, నల్లగొండ డిపిఓ, మండల ప్రత్యేక అధికారి డిడబ్ల్యుఓ సక్కుబాయి, ఎం పిపి కొందూరి భవాని పవన్‌కుమార్, తహసీల్దార్ విజయ కుమార్, ఎంపిడివో సుజాత, అధికారులు పాల్గొన్నారు.

మునుగోడులో : మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్క రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేశారని మునుగోడు మండల ప్రత్యేక అధికారి ప్రేమ్ కరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తహసీల్దార్ ఎం నరేందర్, ఎండిఓ పూజ,మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లకు మరమ్మతులు చేపట్టాలి

లబ్ధి దారులకు ఇండ్లను ఇవ్వాలి

అఖిల పక్షం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముట్టడి



ప్రజాపక్షం/భువనగిరిరూరల్: భువనగిరి పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభు త్వంలో నిరుపేదలకు, కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్లలో అన్ని వస తు లు కల్పించి ప్రజలకు ఇవ్వాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి, హైదరాబాద్ చౌరస్తా నుండి ర్యాలీగా, బయలు దేరి స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం తహసీల్దార్‌కు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్, తహసీల్దార్ నెల రోజుల్లో లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి, కిరణ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో 444 నిరు పేద ప్రజలకు డబల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి పట్టాలు, ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ రావడంతో చిన్న చిన్న పనులు చేయాలకపోయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 6నెలలు గడుస్తున్న ఇప్పుడున్న, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి డబల్ బెడ్ రూం బాధితులను ఏ నాడు పట్టించుకోకపోవడం శోచనియమని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేసారు. గత రెండు రోజులక్రితం కోటి రూపాయలు నిధులు వేరే వార్డులో కేటాయించారని, అవే కోటి రూపాయలు డబల్ బెడ్ రూం బాధితుల కోసం కేటాయించి మరమ్మతులు చేసి వారి ఇండ్ల తా ళాలు వారికి ఇస్తే బాగుండేదని అన్నారు. వెంటనే లబ్ది దారులకు ఇవ్వకుంటే మరో ఉద్యమం తప్పదని అన్నా రు. అలాగే అఖిల పక్షం నాయకులు మాట్లాడుతూ నెల రోజుల్లో డబల్ బెడ్ ఇండ్ల మరమ్మత్తులు చేసి లబ్ది దారులకు అందజేయకుంటే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తీవ్రంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బట్టు రాం చంద్రయ్య, ఏషాల అశోక్, బలరాం, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మైనారిటీ నాయకులు రహీం, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నర్సింహ, పెంట నితీష్, నాగారం సూరజ్, సైదులు, సుభాష్, మరియు డబుల్ బెడ్రూం కమిటీ అధ్యక్షులు చేగూరి సుధాకర్, కొత్త సత్యం, శివశంకర్, ప్రవీణ్, మంజుల, శ్రీదేవి, జ్యోతి, సామల శ్రీనివాస్, గుర్రం పవన్, దావుద్ మరియు తదితర బాధితులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## 'ధరణి'ని ప్రక్షాళన చేయాలి : సిపిఐ



ప్రజాపక్షం/హుజూర్ నగర్(గరిడేపల్లి) : రాష్ట్ర ప్రభుత్వం ధరణిని ప్రక్షాళన చేసి రైతుల బాధలు తీర్చాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ధరణియాప్‌ను ప్రక్షాళన చేయాలని కోరుతూ సోమవారం సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు మండల తహసీల్ధార్ కార్యాలయం ముందు ధర్నా చేసినంతరం కార్యాలయ అధికారిణికి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకవచ్చిన ధరణి యాప్ వలన రైతులకు సంబంధించిన భూములు ఒకరి భూములు ఒకరి పేరుతో రావడం,కొందరికి భూములు ఉండి కూడా పాస్‌పుస్తకాలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి యాప్‌ను ప్రక్షాళన చేసిన రైతుల కష్టాలు తీర్చుతామని హామీ ఇచ్చి ఏడునెలలు అయినా ఇంత వరకు ఆ దిశగా అడుగులు వేయకపోవడం సరికాదన్నారు. ధరణి యాప్‌లో భూములను కంప్యూటీ కరణ చేసేటప్పుడు అధికారులు కంప్యూటర్ ఆపరేటర్లు చేసిన తప్పులకు రైతులు బలైనారన్నారు.చిన్న,సన్నకారు రైతుల భూములు ఇతరుల పేరుతో రావడంతో,విస్తీర్ణం తప్పులుగా రావడం, దశాబ్దాల క్రితం భూములు అమ్మిన వారిపై మళ్లీ పట్టాలు రావడం ఇలా అనేక రకాల తప్పులు జరిగి రైతులు తహసీల్ధార్,ఆర్డీవో,కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగి వేసారిపోయినారని,ఈ బాధలకు తట్టు కోలేక కొంత మంది రైతులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు యడ్ల అంజిరెడ్డి, కడియాల అప్పయ్య, రైతు సంఘం మండల నాయకులు పందిరి నాగయ్య, చేవ వెంకన్న,అలవాల అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పెచ్చులూడిన ఆర్‌డబ్ల్యుఎస్ భవనం

* అధికారులు ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం



ప్రజాపక్షం/మునుగోడు మునుగోడు మండల కేంద్రంలోని సోమవారం ఆర్‌డబ్ల్యుఎస్ సబ్ డివిజన్ కార్యాలయ భవనం పురాతనమైనది కావడంతో గత రెండు మూడు రోజులుగా కురిసిన వర్షాలకు తడిచి ఒక్క సారిగా పై నుంచి శబ్దం వచ్చి స్లాబ్ పెచ్చులు ఊడి కిందపడ్డాయి. ఆ సమయంలో అధికారులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

## ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు దృష్టి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: ప్రజల నుండి వచ్చిన ప్రతి ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశంలో మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, బిఎస్ లతతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు పూర్తి అయ్యాయని అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులపై వారంలో రెండు సార్లు ఆయా శాఖల అధికారులతో సమీక్ష చేయనున్నట్లు చెప్పారు. మండల స్థాయిలో ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను అధికారులు సత్వరమే పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 68, డిఆర్‌డిఓ శాఖకు 7, డిపిఓ శాఖకు 6తో పాటు ఇతర శాఖలకు సంబంధించి 27 దరఖాస్తులు రాగా మొత్తం 108 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి మధుసూదన రాజు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఈఓ అశోక్, సిపిఓ కిషన్, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎంఓ శర్మ, ఇంజనీరింగ్ అధికారులు, అర్జీదారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ హర్షణీయం

తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్



ప్రజాపక్షం/నూతనకల్: ఏకకాలంలో రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం తీసుకోని సహసోపేదమైన రూ. 2లక్షల రైతు రుణమాఫీని సిఎం రేవంత్ రెడ్డి తీసుకోవడం చారిత్రాత్మకమైందన్నారు. త్వరలో ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తుందని, అర్హులైన ప్రతి పేదవారికి ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. మండల కేంద్రం నుండి చిల్పకుంట్ల మీదుగా తిమ్మాపురం గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. అల్లునూరు గ్రామానికి రోడ్డు నిర్మా ణం చేయించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. మాచనపల్లి గ్రామానికి ఎస్ఆర్ఎస్పి కాలువ ద్వారా నీరు రావడం లేదని రైతులకు చెప్పడంతో స్వయంగా పరిశీలించి రైతులకు నీరు అందించేలా కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, ఎంపిపి భూరెడ్డి కళావతిసంజీవ రెడ్డి, జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ, ఎంపిటిసి రమామల్లారెడ్డిలు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌డేలో పలు ఫిర్యాదుల పరిశీలన

జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్



ప్రజాపక్షం/నల్లగొండ : ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదుల పరిశీలన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ పరిశీలించారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 80 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఫిర్యాదుదారులతో ఫ్రెండ్లిగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అ న్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## నేటి నుంచి కరీంనగర్‌లో రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :కరీంనగర్‌లో మంగళవారం నుంచి జరగబోయే ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్‌లు పిలుపునిచ్చారు. ఈ నెల 25, 26,27 తేదీల్లో కరీంనగర్‌లోని పెద్దపల్లి బైపా స్‌లో గల ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాలులో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బిజెపి జాతీయ నూతన విద్యావిధానాన్ని తీసుకొచ్చి విద్యను కార్పోరేటీకరణ, కాషాయీకరణ చేయడానికి ఈ జాతీయ నూతన విద్యావిధానం తీసుకొచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ విభజన హామీల్లో తెలంగాణకు రావాల్సిన నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయాలు, ఐఐటి, ఐఎం లాంటి అనేక విద్యాసంస్థలు తెలంగాణకు కేటాయించకుండా విద్యార్థుల పట్ల నరేంద్ర మోదీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుం దన్నారు. నీట్ పరీక్షలో పేపర్ లీక్ అవకతవకలు జరిగాయని దేశమంతా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యాన్ని మరవకుముందే దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజిసి ఎన్‌ఏటి యుజిసి నెట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్, యుజిసి, ఎన్‌ఏటి పరీక్షలో జరిగిన అవతకవలపై సుప్రీం కోర్టు జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలన్నారు. ఈ శిక్షణ తరగతులలో ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు విద్యార్థి కార్యచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో 'అల్ఫోర్స్' సంచలనం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత మార్కులతో అఖండ విజయం సాధించారు. బైపిసి విభాగంలో జె.అం జన 440 మార్కులకు గాను 439 మా ర్కులు సాధించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఎం.పి.సి విభాగంలో 30మంది విద్యార్థులు 470 మార్కులకుగాను 468మార్కులతో చారిత్రాత్మక విజయం సాధించారు. 81మంది విద్యార్థులు 467 మార్కులు, 131 మంది విద్యార్థులు 466 మా ర్కులతో సంచలనం సృష్టించారు. అనేక మంది విద్యార్థులు 465 మార్కులు సాధించడం విశేషం. బైపిసి విభాగంలో స్టేట్ ఫస్ట్ మార్కులు సాధించడంతో పాటు నలుగురు విద్యార్థులు 438 మార్కులు, 14 మంది విద్యార్థు లు 437 మార్కులు, 34 మంది విద్యార్థులు 436మార్కులు సాధించారు.ఎంఈసి విభాగంలో టి.అఖిల్, వి.రిషిత, యం.శ్రీవల్లికా పటేల్ 500 మార్కులకుగాను 494 మా ర్కులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు.సిఈసి విభాగంలో బి.గ్రీష్మ, సిహెచ్. నిఖిత 500 మార్కులకు 494 మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానంలో నిలిచారు. అన్ని విభాగాలలో అత్యద్భుత ఫలితాలు సాధించడం అల్ఫోర్స్‌కు మాత్రమే సాధ్యమని తెలియజేశారు. పటిష్ట ప్ర ణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అహర్నిషల కృషితోనే ఇంతటి ఘన విజయం సాధ్యమయ్యిందని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి.నరేందర్‌రెడ్డి తెలిపారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ ఫలితాలలో అద్భుత మార్కు లు సాధించిన అల్ఫోర్స్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులనుఅల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి.నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన అల్ఫోర్స్ అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## వ్యాపారులకు జరిమానాలు

మున్సిపల్ అధికారులు కొరడా



ప్రజా పక్షం/ హాలియా : హాలియా మున్సిపాలిటీలోని అంగడి బజార్లో రహదారుల ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వారిపై మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. సోమవారం హాలియా మున్సిపాలిటీలోని అంగడి బజార్లో చిరు వ్యాపారం చేస్తున్న కొందరు వ్యాపారులు రహదారిని ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఇటువంటి వారిపై హాలియా మున్సిపల్ కమిషనర్ మున్వర్‌అలీ ఆధ్వర్యంలో రహదారి ఆక్రమించుకొని వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు జరిమానాలు విధించారు. వారితోపాటు హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణిని పరిరక్షించండి

ఈనెల 28నుంచి సిపిఐ రాష్ట్ర సమావేశాలు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు




**ప్రజాపక్షం/ఖమ్మం:** బొగ్గుబ్లాకుల వేలం పాటతో సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంమైందని సింగరేణి పరిరక్షణకు బొగ్గుబావులను సింగరేణికి అప్పగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలం గిరిప్రసాద్‌భవన్‌లో జరిగిన సిపిఐ ప్రజా సంఘాలు, జిల్లా సమితి సభ్యులు సమావేశం మొహమ్మద్ మౌలానా, సలాం అధ్యక్షతన జరిగింది. సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ..గతంలో బిఆర్ఎస్ బొగ్గుబ్లాక్‌ల వేలానికి పరోక్ష అనుమతిచ్చిందని దీనితో కోయగూడెం, సత్తుపల్లి, ఉపరితలగనులు ప్రైవేట్ పరం అయ్యాయన్నారు. ఇప్పుడు మరో 3బ్లాకులను వేలం వేసేందుకు సిద్ధమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వేలాన్ని అడ్డుకోవాలని ఆయన సూచించారు. వ్యవసాయ రుణం తీసుకున్న రైతులకు షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీని అమలు చేయాలన్నారు. రేషన్‌కార్డు, తదితర వ్యవహారాలను రుణమాఫీలతో ముడిపెట్టరాదని అన్నారు. రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని రైతు రుణమాఫీచేసి కొత్తరుణాలను ఇవ్వాలని ఆయన కోరారు. సిపిఐ రాష్ట్రస్థాయి సమావేశాలు ఈనెల 28నుంచి30వ రకు జరగనున్నాయన్నారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిథులుగా జాతీయకార్యదర్శి కె.నారాయణ, జాతీయకార్యవర్గసభ్యులు అజీజ్‌పాషా, చాడా వెంకట్‌రెడ్డి, రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరవుతున్నారన్నారు. ఈ సమావేవాలలో గత కార్యక్రమాలను సమీక్షించుకుని, భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మొహమ్మద్ మౌలానా, రాష్ట్రసమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు తదితరుల పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం గళమెత్తారు




**ప్రజాపక్షం/మహబూబాద్ ప్రతినిధి:** చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని, వేతనాలు పెంచాలని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు లలిత, ఎల్లమ్మ, వరలక్ష్మి, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ డిమాండు చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ర్యాలీ, ధర్నా నిర్వహించారు. వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 24 రోజుల పాటు చేసిన సమ్మెలో భాగంగా అంగన్వాడీ టీచర్లకు రూ. 18,000, హెల్పర్లకు 15,000 ఇస్తామని హామీ ఇచ్చారని, కాని నేటికీ నేరవెర్చలేదన్నారు. అధికారంలోకి రాగానే వేతనం పెంచుతామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా నేటికీ అమలు చేయలేదన్నారు.రిటైరవుతున్నటీచర్లకురూ.2లక్షలు, హెల్పర్లకు ఒక లక్ష రూపాయలు ఇస్తామని చెప్పారని, ప్రస్తుత ప్రభుత్వం టీచర్లకు లక్ష రూపాయలు, హెల్పర్లకు రూ.50వేలు అని జిఒ జారీ చేయడం దారుణమన్నారు. ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శ్రావణ్, పద్మ, శారద, బీరమ్మ జయమ్మ స్వప్న, గీతా రాణి రాజమ్మ రమాదేవి, వరిపల్లి వెంకన్న, వెలుగు శ్రావణ్,మంద శంకర్, పెరుగుకుమార్ పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసిన సిపి అనురాధ

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** అవినీతి ఆరోపణలు వచ్చిన టూటౌన్ కానిస్టేబుల్ పి. రవీందర్‌ను సస్పెండ్ చేస్తూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఉత్తర్వులు జారీ చేశారు. పి.రవీందర్ ఇసుక ట్రాక్టర్లు, లారీల వద్ద డబ్బులు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావటంతో విచారణకుఆదేశించారు. విచారణలో ఇసుక లారీలు, ట్రాక్టర్ల వ్యాపారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తేలటంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## కౌడిపల్లి రైతు బజార్ రూ.4.63 లక్షలకు వేలం



**ప్రజాపక్షం/కౌడిపల్లి :** మండల కేంద్రంలోని కూరగాయల సంత బహిరంగ వేలం సోమవారం గ్రామ పంచాయతీ లో ప్రత్యేక అధికారి, ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి వెంకటేశం 2024–2025 ఆర్థిక సంవత్సరానికి గాను బహిరంగంగా వేలం నిర్వహించగా 9 నెలలు గాను కౌడిపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె షఫీహోద్దీన్ 4 లక్షల 63 వేలం పాడి సంతను కైవసం చేసుకున్నాడు గత సంవత్సరము 6 లక్షల, 15 వేలకు పోగా ఈ సంవత్సరం ఎలక్షన్ కోడ్ ఉన్నందున మార్చి లో నిర్వహించిన సంతను జూన్ నిర్వహిస్తామని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. నిర్ణయించిన రేట్లకే డబ్బులు వసూలు చేయాలని అదనంగా వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పుణ్యదాస్, కారోబార్ ఎల్లం, కాంట్రాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం చూపాలి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ విభాగం 340, ఇంజనీరింగ్ 272, ఎలక్ట్రికల్ 124, ప్రాపర్టీ ట్యాక్స్ 151, డిఆర్ఎఫ్ 45, పెన్షన్ 6 హార్టికల్చర్ 157 కుడాకు సంబంధించి 22 సెప్టిక్ ట్యాంక్ 5 వివిధ పథకాల గురించి 58 గ్రీవెన్స్ దరకాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఫిర్యాదులు ఏ దశలో ఉన్నయో తెలుసుకొని పరిష్కరించాలని, కోర్టు కేసులు ఉంటే ఏటిఆర్ సమర్పించాలని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నవని వెంటనే పరిష్కరించాలని ఫిర్యాదులో ఏమైనా సమస్యలు ఉంటే అక్కడే రాయాలని కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 46, హెల్త్, సానిటేషన్ 7, ప్రాపర్టీ ట్యాక్స్( రెవెన్యూ) 8, టౌన్ ప్లానింగ్ 93, మొత్తం 154, ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈ కృష్ణారావు, సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, డిఎఫ్ఓ శంకర్, లింగం హెచ్ఓ రమేష్, డిప్యూ కమిషనర్ కృష్ణారెడ్డి, డిసిపి ప్రకాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీలో రూ.27.60 లక్షలతో కొత్తగా నిర్మించిన కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్ (సీఆర్సీ) భవనాన్ని ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని, మహాలక్ష్మి పేరిట ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. త్వరలోనే 55 ఏళ్లలోపు మహిళలకు నెలకు రూ.2500 అందించేలా కసరత్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అట్లాగే మహిళలకు 500 వంట గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మహిళలకు డ్వాక్రా రుణాలు అందజేస్తూ మహిళలు సమాజంలో తలెత్తుకునే విధంగా ప్రభుత్వం మహిళా సంక్షేమ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, కమిషనర్ రాజేశ్వర్, స్థానిక కౌన్సిలర్లు, మెప్మా రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ స్టేట్ ర్యాంకర్‌కు అభినందనలు

**ప్రజాపక్షం/నెక్కొండ :** పాలిటెక్నిక్ ఎంట్రెన్స్‌లో వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విద్యోదయ పాఠశాల విద్యార్థిని మహమ్మద్ హర్షియ జాబిన్ 120కి గాను 107 రాష్ట్ర స్థాయిలో నాలుగవ ర్యాంక్ జిల్లాలో ఫస్ట్ ర్యాంక్ సాధించినందుకు విద్యోదయ పాఠశాల కరస్పాండెంట్ చల్ల నాగార్జున రెడ్డి సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో నాలుగవ, జిల్లా స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ పాలిటెక్నిక్ ఎంట్రన్స్‌లో సాధించిన మహమ్మద్ హర్షియా జాబిన్‌ను ప్రతి విద్యార్థిని, విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని విద్యను కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే ఏదైనా సాధించవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చల్ల పారిజాతం, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మహమ్మద్ షరీఫ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు

ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తురెడ్డి డిమాండ్

**ప్రజాపక్షం/పటాన్ చెరు:** పటాన్ చెరు నియోజకవర్గంలోని పటేల్ గూడ్ లో కృష్ణవేణి పాఠశాలలో ప్రభుత్వ నింబధనలకు విరుద్ధంగా పుస్తకాలు విక్రయిస్తున్నారని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా నిర్వహించి అనంతరం స్థానిక మండల విద్యాధికారి తెలియజేయడంతో మండల విధ్యాశాఖ సిబ్బంది సీఆర్పి సంతోష్ మేడల పాఠశాలకు వచ్చి తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు, సాక్షులు అమ్ముతున్నారని మండల విద్యాధికారి తెలియజేయడంతో మండల విద్యాధికారి జిల్లా విద్యాధికారికి పంపిస్తామని తెలియజేశారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ దత్తురెడ్డి మాట్లాడుతూ పాఠశాలో స్టేషనరీ సా క్షులు, పుస్తకాలు ,టై బెల్టులు అమ్మడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేశారు. పాఠశాల యాజమాన్యం త మకు మా అసోషియోషన్ నుండి పిలుపు ఉంది మా ఇస్టానుసారంగా అమ్ముతామని ఏం చేసుకుంటరో చేసుకొండి అని విద్యార్థి సంఘా నా యకులుపై దురుసుగా ప్రవర్తించిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లే నిచో విద్యా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంల ఎఐఎస్ఎస్ జిల్లా నాయకులు అశోక్, ఇసాక్, ప్రవీణ్ మాణిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ గుర్తింపు దిశగా మంజీర వన్య ప్రాణుల అభయారణ్య కేంద్రం

కలెక్టర్ క్రాంతి వల్లూరు



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లాలో ఉన్న మంజీరా వన్య ప్రాణుల అభయారణ్య కేంద్రానికి అంతర్జాతీయ గుర్తింపు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ క్రాంతి తెలిపారు. సోమవారం స్థానిక సంగారెడ్డి జిల్లాలో ఉన్న మంజీర వన్యప్రాణుల కేంద్రంను శ్రీదర్ రావు డిఎఫ్ఒ ప్రిన్సిపల్ సెక్రటరీ ఇఎస్ఎఫ్&ఎఫ్ వాణి ప్రసాద్ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఇటిఆర్ఐ శాస్త్రవేత్తలు పక్షుల పరిశీలకుల మంజీర వైల్డ్ లేఫ్ శాంక్చురీని సందర్శించారు. మంజీరా నుండి సింగూరు డ్యాం వరకు మంజీరా నదిలో మొత్తం 20 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ఉందని, ఈ నీటి ప్రదేశంలో తొమ్మిది ద్వీపాలు ఇవి పడవ ద్వారా తప్ప ఇతర మార్గాల ద్వారా చేరుకోలేమని తెలిపారు. అక్కడ పెద్ద జంతుజాలానిక నివాసంగా ఉందన్నారు. అభయారణ్యం సరిహద్దు నుండి 1000 మీటర్ల వరకు ఎకోసన్సిటివ్ జోన్ నోటిపై చేయబడిందన్నారు. మంజీరా వైల్డ్ శాంక్సురీ లోజీవవైవిధ్యం ఉండడం వల్ల రాంసర్ సైట్ ప్రకటించే అవకాశాన్ని అంచనా వేయడం జరిగిందని జిల్లా అటవీ అధికారి శ్రీదర్‌రావు శ్రీరామరెడ్డి ఈ అభయారణ్యంలో లభ్యమయ్యే జంతుజాలం యొక్క వైవిద్యాన్ని వివరించారు. ఈ అభ్యయారణ్యంలో దాదాపు 303 రకాల పక్షులు తమ నివాసాలను కలిగి ఉన్నాయనీ వాటిలో 117 కంటే ఎక్కువ జాతులు వలసి వచ్చినవి ఈ సరస్సులోని ప్రతి ఏవియస్, జంతుజాలం యొక్క వైవిద్యం, సంఖ్యలు భారతదేశంలోని ఇతర రామ్ సర్ సైట్‌ల కంటే ఎక్కువ జంతుజాలం కాకుండా 14 జాతుల ఉభయచరాలు, 32 సీతాకోకచిలుకలు, 25 ఆకశేరుకారులు, 25 ఆర్కినిడ్‌లు, 28 ఓడోనేట్స్, 31 నరీసృపాలు ఈ అభయారణ్యంలో నివసిస్తాయి. ఇది రాంసర్ కింది జబితా చేయడానికి ఈ అభయారణ్యం ఖచ్చింతంగా అర్హత పొందుతుంనీ పర్యటన బృందానికి కలక్టర్ వివరించారు. రామ్‌సర్ కింద మంజీరా వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని సిఫార్సు చేయడం పట్ల సందర్శకుల తాకిడి పెరిగి మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబందిత అధికారులు పాల్గొన్నారు.

## 26న సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా

ఎఐటియుసి బ్రాంచి కార్యదర్శి రమేష్




**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఈ నెల 26 న సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిం చే ధర్నా కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని ఎఐటియుసి భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలకుల రమేష్ పిలుపునిచ్చారు. సోమవా రం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎఐటియుసి కొమురయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 60 బొగ్గు బ్లాక్‌లను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి వేలం వేయడాన్ని నిరసిస్తు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కోన్నారు. సింగరేణి ప్రైవేటికరణ చేయడం కోసం బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ముందుగా సింగరేణి బ్లాక్‌లను వేలం వేయడం ఆ తరువాత సింగరేణి సంస్థను మెల్లమెల్లగా ప్రైవేట్ పరం చేయడం కోసం కొత్త పంతాలో ముందకు పోతుందని, అట్లాగే నూతన బొగ్గు బాయిలకు పర్మిషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని తెలిపారు. సింగరేణి నూతన గనులు రాకుంటే సంస్థను మూతపడే ప్రమాదం పొంచి ఉందని దాన్ని తిప్పి కొట్టి సింగరేణి సంస్థను రక్షించుకోవాలని అన్నారు. కావున ధర్నా కార్యక్రమంలో కార్మికులు యూనియన్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గోని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఎఐటియుసి నాయకులు మాతంగి రామ్‌చెందర్, గురిజెపెల్లి సుధాకర్ రెడ్డి, సొత్కు ప్రవీన్ కుమార్ పాల్గోన్నారు.

## మహాసముద్రాల గండి చెరువును పరిశీలించిన మంత్రి

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** హుస్నాబాద్‌కు 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉమ్మాపూర్ గ్రామ పరిధిలోని అత్యంత ఆహ్లాదకరంగా ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన ఎతైన పర్వత ప్రాంతాలను, గుట్టల మధ్య మహాసముద్రాల గం డి చెరువును జిల్లా కలెక్టర్ మనుచౌదరితో కలసి, రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎతైన గుట్టలను కలుపుతూ మధ్యలో ఉన్న చెరువును మహా సముద్రాల నుండి బరంపూర్ చెరువును ఇతర చెరవులు ఒక్క చోట పలు ఆలయాలు ఉన్నాయని, ఈ ప్రకృతిని చూడటానికి చాల పర్యాటకులు వస్తారని స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకరాగ ఈ ప్రాంతాన్నంతటిని ఒక పర్యాటక క్షేత్రంగా చేయటం కోసం టూరిజం శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ప్రణాళిక బద్ధంగగా డెవలప్ చేద్దామని అధికారులకు సూచించారు. ప్రకృతికి ఏలాంటి ఇబ్బంది కలుగకుండ నేచరల్‌గా కొండల మధ్య జాలుద్వారా నిండే చెరువును చూడటానికి వచ్చే పర్యాటకులను వచ్చేందుకు రోడ్డు నిర్మాణం, అలాగే చెరువు నుండి నీరు వదిలే తూము మార్గం చెరువు నిండిన తర్వాత బయటకువెళ్లే ప్రాంతాలను పరిశీలించారు. ఆనంతరం ఉమ్మాపూర్, నాగారం గ్రామంలో ఉన్న వాహనాన్ని ఆపి గ్రామస్తులతో మాట్లాడారు. ఏలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకరావాలని హామీనిచ్చారు. పలు గ్రామాల్లో మత్స్యకార సోసైటి సంఘాలను చేపలు పట్టే విషయంలో గొడవలు జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తెలుపగా మత్స్యశాఖాధికారి రెవెన్యూ, ఇరిగేషన్, పోలీసు అధికారులతో కలసి గ్రామంలో ఏలాంటి గొడవలు జరుగకుండ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు.



**హుస్నాబాద్ జాబ్ మేళ విజయవంతం**

ఎన్నికల ముందే రాజకీయాలు ఎన్నికల తర్వాత రాజకీయాలు లేవని, తనని గెలిపించిన నియోజకవర్గం హుస్నాబాద్ ప్రజల గౌరవం పెరిగేల, చేస్తానని గతంలో మంత్రి చెప్పిన విధంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తన అనుభవంను వారి అభవృద్ధికి ఉపయోగించి హుస్నాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభకర్ గౌడ్ ఆధ్వర్యంలో మేగా జాబ్‌మేళ నిర్వహించారు. 60కి పైగా కంపెనీలు 5225 మందికి ఉద్యోగాలతో జాబ్ మేళను సోమవారం మంత్రి పొన్నం సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరితో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అయిలేని అనిత, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, హుస్నాబాద్ ఆర్‌డిఓ శ్రీరామమూర్తి, మునిపల్ కమిషనర్ మల్లికార్జున్, స్థానిక అధికారులు తదితరులు పాల్గోంన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం

కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. రాష్ట్రస్థాయి ప్రజావాణి నుండి జిల్లాకు 135 ఫిర్యాదులు సిఫారసు చేసారని రానున్న వారంలో పరిష్కరించాలని పెండింగ్ ఉంచొద్దని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి**

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ ప్రతినిధి :** గ్రీవెన్స్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రోజున ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ డేవిడ్‌లు పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జిల్లా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో 173 దరఖాస్తులు వివిధ సమస్యల పైన వచ్చాయి. దరఖాస్తులు పరిశీలించి అర్హత మేరకు సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండర్స్ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్‌లో సీఈఓ నర్మద, డిడబ్ల్యూఓ వర లక్ష్మి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**45 దరఖాస్తులు స్వీకరణ**

కలెక్టర్ టిఎస్ దివాకర



**ములుగు జిల్లా ప్రతినిధి :** ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్యత కల్పించి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 45 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి, ఆర్‌డిఓ సత్యపాల్‌రెడ్డిలతో కలిసి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన వాటిని పరిష్కారం మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్‌కుమార్, డిఎంహెచ్ఓ అప్పయ్య, విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్‌సి ఈడి తుల రవి, జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లేనిన, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయచంద్ర, సివిల్ సప్లయ్ మేనేజర్ రాంపతి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్ధార్‌సింగ్, మైనార్టీ శాఖ అధికారి ప్రేమలత, ఎల్‌డిఎం రాజ్‌కుమార్, తహాసీల్దారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

**124 దరఖాస్తులు**

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి :** ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను నిబద్ధతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతమిచ్చి ప్రజలు ఇచ్చిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నాటి ప్రజావాణిలో మొత్తం 124 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను సంబంధిత శాఖ అధికారులకు పరిష్కారం నిమిత్తం కలెక్టర్ సిఫారసు చేశారు. ప్రజల నుండి వారం వారం స్వీకరించిన దరఖాస్తుల్లో పరిష్కరించేందుకు వీలుకాని పక్షంలో దరఖాస్తుదారునకు అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేస్తూ ప్రజావాణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులు లేకుండా చూడాలని కలెక్టర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్‌డిఓ కృష్ణవేణి, జిల్లా పరిషత్ సిఈఓ రాంరెడ్డి, డిఆర్‌డిఓ కౌసల్యాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**నిర్లక్ష్యం వహించొద్దు**

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ ప్రతినిధి:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి కలెక్టర్ వివిధ సమస్యలపై వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 71 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, డిడబ్ల్యూవో జయంతి, డీఏవో వినోద్ కుమార్, సంబంధిత శాఖల జిల్లా అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

**75 ఆర్జీలు : క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశమందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 75 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 75 ఆర్జీలకు గాను ధరణి, రెవెన్యూ శాఖకు సంబందించినవి 40 రాగా పెన్షన్ పంచాయతీ, రాజ్, శిశు సంక్షేమ శాఖ ఇతర శాఖలకు సంబందిచినవి 35 వచ్చాయిని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణి, సంబంధిత అధికారులు, తహాసీల్దారులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆందోళన



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : గత ప్రభుత్వ హయాంలో డ్రా ద్వారా ఎంపిక చేసిన తమకు తక్షణమే డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని రామగుండం నియోజక వర్గానికి చెందిన లబ్ధిదారులు సోమవారం పెద్ద పల్లి కలక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అప్పటి కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం తహసీల్దార్ డబుల్ బెడ్ రూం ఇండ్లకోసం 660 మంది లబ్ధిదారులకు ఎంపిక చేశారని వాపోయారు. అప్పటి నుండి ఇప్ప టివరకు లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించడంలో అధికారులు తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూంలు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ప్రజావాణిలో వినతిపత్రం అంద జేశారు. ఆందోళనలో సమ్మయ్య, జమీర్, దేవేందర్, రాజేష్, గోపి, మాధవి, సుజాత, అనురాధ, పెద్దసంఖ్యలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పాన్ షాప్ లలో పోలీసు జగిలాలతో తనిఖీలు




ప్రజాపక్ష/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని, ప్రభుత్వం నిషేధించిన గంజాయి,మరే ఇతర మత్తు పదార్థాల గురించి జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్, ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ పరి ధిలో ఉన్న ఉన్న పాన్ షాపులలో, కిరాణా షాప్ లలో మత్తు పదార్థాలను గుర్తించే పోలీస్ జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింద న్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. జిల్లాలో జిల్లాలో మత్తు పదా ర్థాల నిర్మూలానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని,జిల్లాలో విస్తృత కార్యక్రమాల ద్వారా ప్రజలకి మత్తు పదార్థాల వల్ల కలుగు అనా ర్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. జిల్లాల్లో కూడా గతంలో సిరిసిల్ల పట్టణ పరిధిలో గాంజా చాకి లెట్లకు సంబంధించిన కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. అందు వలన పట్టణ పరిధిలో ఉన్న పాన్ షాప్ లలో గంజాయి పదార్థాలను గుర్తించే జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, జిల్లాలో గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎవరైనా వ్యక్తుల వద్ద , పాన్ షాప్ లలో కిరాణా షాపుల్లో మరే ఇతర షాపుల్లో నైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే దయల్ వంద లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## తాగు నీటి పరిష్కారం బోర్‌వెల్‌తో



ప్రజాపక్షం/జైపూర్ : గతవారం రోజుల నుండి దుబ్బపల్లి గ్రామ ప్రజలు నీటి సమస్యతో బాధపడుతున్నామని తెలియడంతో స్పందించిన ఎంపిటిసి ఆర్. లింగస్వామి ఎంపిటిసి నిధుల నుండి బోర్వెల్ ఏర్పాటు చేయుటుకు అధికారులతో మాట్లాడి గ్రామానికి బోర్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషికి నిద్రలేచినప్పటినుండి నిద్రపోయే వరకు నీరు చాలా అవసరం ఉంటుందని అన్నారు. ప్రజల సమస్యను పరి ష్కరించేందుకు ప్రభుత్వం బోర్వెల్ వేసిందని, ప్రజలు నీటిని ఇష్టం వచ్చి నట్లు ఉపయోగించకుండా పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఇరిగేషన్ ఎఇ విద్యాసాగర్. ఎంపిడిఒ సత్యనారాయణ, వెంక ట్రావుపల్లి కార్యదర్శి రమాదేవి, మండల నాయకులు గోదరి లక్ష్మణ్, బల్మూరి అరవిందరావు, నీలం శ్రీనివాస్, సమ్మయ్య, దుర్గయ్య రాజం, బాపు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి దందాతో 'మైనింగ్ ఆదాయానికి గండి



ప్రజా పక్షం/ మల్లాపూర్ : మల్లాపూర్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామా లలో ఎలాంటి ప్రభుత్వ మైనింగ్ అనుమతులు లేకుండా మట్టి దందాను కొనసాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. పలు గ్రామాల్లో నిర్మిస్తున్న భారీ నిర్మాణాలకు అనుమతులు తీసుకోవాల్సి ఉండగా ప్రభుత్వా అనుమతులు తమకు ఏమి పట్టనట్లు చెరువులు కుంటలను యదే చ్ఛగా తోడుస్తూ తమ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. పట్టపగలే ప్రధాన రహదారుల వెంబడి మట్టిలోడ్ లతో ట్రాక్టర్ లు వెళుతున్న అధికారులు చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారే తప్ప అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చేలా పనిచేసే అధికారులే ఇలా చూచి చూడనట్లు వదిలేస్తుండడంతో మైనింగ్ ఆదాయా నికి పెద్ద ఎత్తున గండి పడుతుందని పలువురు వాపోతున్నారు. సామాన్యు డికి మట్టి అవసరమైతే సవాలక్ష రూల్స్ పెట్టే అధికారులు, భారీ నిర్మాణా లకు మాత్రం అవేమి అవసరం లేదనే విధంగా తమ బాధ్యతను నిర్వర్తిస్తు న్నారు. ఇకనైనా ప్రభుత్వాదాయానికి గండి కొట్టే వారిపట్ల దృష్టిసారించి అక్రమ మట్టి దందాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఢిల్లీలో ఎంపిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : పెద్దపల్లి ఎంపీగా ప్రమాణస్వీకారం చేయ నున్న గడ్డం వంశీకృష్ణను పెద్దపల్లి కాంగ్రెస్ నాయకులు సోమవారం ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంటులో మంగళవారం ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ క్రమంలో పెద్దపల్లి నాయకులు ఎంపీని కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బషీర్, వునుకొండ శ్రీధర్ పటేల్, మల్లి ఖార్జున్ గౌడ్, హేమంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య




ఎమ్మెల్యే అనిల్ జాధవ్

ప్రజా పక్షం/ ఇచ్చోడ : సమాజంలో గౌరవం, ఆర్థిక స్వావలంబన సాధించడానికి చదువు ఒక్కటే మార్గమని, ప్రభుత్వ బడుల్లోనే నాణ్య మైన విద్య అందుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. సోమవారం మండలంలోని బోరిగామ గ్రామంలోని జడ్పీ సెకండరీ పాఠశాలలో రూ. 13.50 లక్షల నిధులతో సైన్స్ ప్రయోగశాల నిర్మా ణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలను సద్వ నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, ఎంపీపీ ప్రీతమ్ రెడ్డి, నాయకులు ముండే పాండురంగ్, గాడ్గె సుభాష్, సురేం దర్ రెడ్డి, రమేశ్, సాబీర్, మహేందర్ రెడ్డి, దిలీప్ యాదవ్, నర్సింహారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 202 దరఖాస్తులు



కలెక్టర్ సందీప్ కుమార్

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించా లని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీ లించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు 91, ఉపాధి కల్పన శాఖకు 13, డీఆర్డీఓ 3, సిరిసిల్ల మున్సిపల్ 18, వేములవాడ మున్సిపల్ 3, ఎడి సర్వే 6, బి.సి.వెల్ఫేర్ 2, అగ్రికల్చర్ 2, ఎడ్యుకేషన్ 3, ఫారెస్ట్ 2, సివిల్ సప్లై 4, ఇరి గేషన్ 6, డి.ఎం. సివిల్ సప్లై 1, డి.ఎం.హెచ్. ఓ., 1, డి.పి. ఓ. 5, ఎక్సైజ్ 2, ఎస్సీ కార్పొరేషన్ 1, పంచాయితి రాజ్ 2, 2బి.హెచ్. కే. 2, ఎల్.డి.ఎం.1, సెస్ 8, ఎంపి డిఒ ఇల్లంతకుంట 1, వేములవాడ 2, అర్సిఒ బిసి వెల్ఫేర్ 9, అర్సిఒ సోషల్ వెల్ఫేర్, 2, ఎస్డిసి 3, పోలీస్ 8, హాండ్లూమ్స్ టెక్టైల్స్ 1 ఆయా శాఖలకు అన్ని కలిపి మొత్తం 202 వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల అక్రమ రవాణాలను అరికట్టాలి




ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవా ణాను అరికట్టాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సము దాయంలో గల కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 26న ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవ నిర్వహణ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్ష సమావే శంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యాన్ని కోల్పోవ డమే కాకుండా కుటుంబమంతా ఆర్థికంగా నష్టపోతారన్నారు. విద్యార్థులు, యువత చెడువ్యసనాలకు అలవాటు పడకుండా అధికారులు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రపంచ మాదకద్రవ్య నివారణా దినో త్సవం రోజున కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యార్థులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, అధికారులతో సమావేశం నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. అలాగే మాదక ద్రవ్యాల వినియోగం వలన వచ్చే నష్టాలపై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందచేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, ఆసిఫాబాద్ డీఎస్పి సదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

### ప్రజలకు అధికారులు జవాబుదారీగా ఉండాలి...

## ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ప్రజాపక్షం/ఖానాపూర్: ప్రజల సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి, వారికి అందు బాటులో ఉండాలని, జవాబుదారీతనంతో, ప్రజా సమస్యలు తీర్చాలని, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమ వారం ఖానాపూర్ మండలం సర్వసభ్య సమావే శానికి,ఆయన హాజరై మాట్లాడారు. ఈ సంద ర్భంగా విద్యుత్ కోతలు ఉండరాదని, రానున్న వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని, రైతులకు, ప్రజలకు విద్యుత్ అవసారాలు తీర్చాలని, విద్యుత్ శాఖ ఏఈ యశ్వంత్ కు సూచించారు. ప్రభుత్వ భూములను కబ్జాకు గురికాకుండా చూడాలని,అలాంటి వారిపై చర్యలు తీసుకోవా లని, అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని,సీజనల్ వ్యాధులపై, వైద్య సిబ్బంది ప్రజలకు అవగా హన కల్పించాలని,అన్నారు.ప్రస్తుత పంట కాలం దృష్ట్యా, నకిలీ విత్తనాలను అరికట్టి, రైతు లకు పలు సూచనలు చేసి,సిబ్బంది,రైతులకు సహకారులుగా ఉండాలని,వ్యవసాయ అధి కారి ఆసం రవి కి ఎమ్మెల్యే సూచించారు.పోడు భూముల పట్టాల సమస్య తీర్చేందుకు,కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ,ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు, ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్నామని,పంటకు కూడా బోనస్ చెల్లించేం దుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందించేందుకు తాను ఎల్లప్పుడూ ఫోన్ ఇన్, మార్నింగ్ వాక్, వంటి కార్యక్రమాలు నిత్యం చేపడుతున్నామని, ఆయన అన్నారు. అనంతరం పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రప టానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ మోహిత్, మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, పిఏసిఎస్ అధ్యక్షులు ఇప్ప శ్రీని వాస్ రెడ్డి, అమంద శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ వాల్ సింగ్, ఎంపీడీవో తాసిల్దార్ శివరాజ్, పలు శాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొ న్నారు.

## ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల విడుదల చేయాలి

జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు..



ప్రజాపక్షం/కోరుట్ల : రాష్ట్రం లోని డిగ్రీ కళాశాలల కు రాష్ట్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాలనుండి ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయక పోవడం తో కళాశాలలు ఆర్థి కంగా నష్టాల్లో మునిగిపోతున్నా యని ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి ఆదుకోవాలని డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్ట ర్‌కు దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ జూన్ నెల 19వ తేదినా హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో రాష్ట్ర స్థాయిలో శాంతి దీక్ష చేసినా ప్రభుత్వం నుండి స్పందన లేక పోవడంతో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు నిధుల విడుదల లేదా ప్రభుత్వం నిధులు విడుదల చెసే వరకు విద్యార్థుల నుండి పూర్తి ఫీజు వసూలు చేసుకోవడానికి అనుమతి ఇవ్వాలని ప్రజా వాణి లో జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాల సంఘం ఆధ్వ ర్యంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామ కృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండంట్ యదా రామ కృష్ణ, శాతవాహన యూనివర్సిటీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నలంద డిగ్రీ కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్, జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాల ల సంఘం అధ్యక్షులు కోరుట్ల అరునోదయ డిగ్రీ కళా శాల కరస్పాండంట్ పోతాని ప్రవీణ్ కుమార్,ప్రిన్సి పాల్ నవీన్ కుమార్, జగిత్యాల శ్రీ చైతన్య డిగ్రీ కళా శాల కరస్పాండంట్ ముసిపట్ల రాజేందర్, మెట్‌పల్లి వాగ్దేవి డిగ్రీ కళాశాల కరస్పాండంట్ వేణుగోపాల్ లు పాల్గొన్నారు.

### ఇంటర్ ఫలితాలలో

## మాస్ట్రో విద్యార్థుల విజయకేతనం



ప్రజాపక్షం / కోరుట్ల : ఇంటర్ ఇంప్రూవ్‌మెంట్ ఫలితా లలో మాస్ట్రో జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి నిలు రాష్ట్ర, జిల్లా ర్యాంకులు కైవసం చేసుకున్నారు. సిఈ సిలో జోగ మహాలక్ష్మి (491/500 జిల్లా టాపర్), తహ సీన్ (490/500 జిల్లా సెకండ్ టాపర్), ఎంపిసిలో సత్తి సీతారెడ్డి, సంకోజి నిహారిక, వాసాల వైష్ణవి, గుండేటి శార్వాణి(466/470), అలాగే బిపిసిలో ఇద్దరు విద్యార్థి నిలు గుండవేని సుష్మశ్రీ, సాయిస్త న్యూరెన్ ( స్టేట్ ఫస్ట్ 437/440), సుహానా, ఫైజా తాహూర్ 436/440 (స్టేట్ సెకండ్) ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల కర స్పాండెంట్ రాజేష్, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

## సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్




ప్రజాపక్షం/నిర్మల్ టౌన్: ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్య క్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీ లను ఆమె స్వీకరించారు. ఇప్పటి వరకు శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి, దరఖాస్తుల పరి శీలను చేపట్టి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదే శించారు. ధరణి, రెవెన్యూ, వ్యవసాయం, కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, భూ సమస్యల వంటి అంశాలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయని సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తు లను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీ.ఆర్.ఓ భుజంగ్ రావు, ఆర్డీఓ రత్నా కళ్యాణి, జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## పట్టుబడిన ఇసుక నేడు వేలం

ప్రజాపక్షం / ధర్మపురి : గోదావరి నది పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ ఇసుకను ఈనెల 26న వేలం వేస్తు న్నట్లు జగిత్యాల జిల్లా ధర్మపురి తహశీల్దార్ కృష్ణ చైతన్య తెలిపారు. మండలంలోని రాయపట్నం గోదావరి నది బ్రిడ్జి సమీపంలో నిల్వ చేసిన 300 ట్రాక్టర్ల అక్రమ ఇసుకతోపాటు, ధర్మపురి గోదావరి నదీ తీరంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర 25 ట్రిప్పుల ఇసుకను మైనింగ్, రెవెన్యూ, పోలీసుల ఆధ్వర్యంలో ఇటీవల పట్టుకుని సీజ్ చేసినట్లుగా తహశీల్దార్ తెలిపారు. సదరు ఇసుకకై 26న జరిగే వేలంలో పాల్గొనేం దుకు ఆసక్తి ఉన్నవారు ధరావత్ చెల్లించి ఉదయం 11.30 కు హాజరు కావాలని తెలిపారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియ జేయునది ఏమనగా ! **శ్రీ వేదాంతం రోహిత్ కుమార్, తండ్రి వెంకటేశ్వర్లు**, నివాసం : 2-11-24/1, గణేష్ స్ట్రీట్, జనగామ పట్టణం మరియు జిల్లా గారు, **శ్రీ తాటిపల్లి ఉపేందర్, తండ్రి : భద్రయ్య**, నివాసం: ఇ.నెం. 1-10-109, బ్యాంక్ వీధి, జనగామ పట్టణం మరియు జిల్లా వారి వద్ద నుండి ప్లాట్ నెం. 11, సర్వే నెం. 122/1లో గల విస్తీర్ణం : 161.00 చ.గజములు, వెంకన్నకుంట ఏరియా, జనగామ పట్టణము మరియు జిల్లాలో గలది. ఈ దిగువ తెలుపబడిన హద్దులు గలదానిని రిజిష్టర్ దస్తావేజు నెం. 686/2023, తేది: 23-01-2023 ద్వారా కొనుగోలు చేసి స్వాధీన పరుచు కున్నారు. కానీ అట్టి ఆస్తికి సంబంధించిన పూర్వపు రిజిష్టర్ దస్తావేజు నెం. 9657/2016, తేది : 07-11-2016న **శ్రీమతి గోపగాని లలిత మరియు శ్రీమతి గోపగాని సరిత గార్లు శ్రీ చింతల మదన్‌మోహన్‌రెడ్డి, తండ్రి : మల్లారెడ్డి** గార్కి అదే ప్లాట్‌ను విక్రయ పరిచారు. అట్టి అసలు దస్తావేజు ఎక్కడో పోయినది అని మరియు దొరకడం లేదని తెలియజేయు చున్నారు. కావున అట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి అభ్యంతరము ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజులలోపు నా ఆఫీసుకు వచ్చి చట్టపరమైన దస్తావేజులతో మరియు లిఖిత పూర్వకముగా అభ్యంతరములు తెలుప గలరు. సకాలంలో అభ్యంతరము రానిచో అట్టి అసలు దస్తావేజు ఎక్కడో పోయినది అని నమ్మి M/s, Mahindra Rural Housing Finance Limited, Warangal వారు **శ్రీ వేదాంతం రోహిత్ కుమార్** గారికి వారి యొక్క నియమ నిబంధనల ప్రకారం అట్టి ఆస్తిని (Mortgage) కుదువ పెట్టుకొని అప్పు మంజూరు చేయుటకు నిర్ణయం తీసుకోగలరు. **హద్దులు : తూర్పు :** 30 ఫీట్ల రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం. 12, **ఉత్తరం:** ప్లాట్ నెం. 10, బిట్ల రాంప్రభాకర్ గారు, **దక్షిణం:** ఇతరుల ప్లాట్. M/s, Mahindra Rural Housing Finance Limited, Warangal వారి అనుమతితో...

DUSSA JANARDHAN
B.Com., LLB
ADVOCATE
# 1-7-1246, Advocates Colony, Hanmakonda, Warangal - 506011
Cell : 9849494941.


# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎస్పి డి.వి శ్రీనివాసరావు



ప్రజాపక్షం/ఆసిఫాబాద్‌ప్రతినిధి:జిల్లావ్యాప్తంగా మూడు రోజుల పాటు భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవ కాశం ఉందని వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లా ప్రజలు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి డి. వి శ్రీనివాసులు అన్నారు. వర్షాల నేపథ్యంలో ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పాత ఇండ్లు, శిథి లావస్థలో ఉన్న నివాసాలలో ఉండే వారు కూడా అప్రమ త్తంగా ఉండాలని, జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు తలె త్తకుండా పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు వాగులు పొంగే రహదారుల్లో ప్రయా ణాలు మానుకోవాలని, రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున రోడ్లపై వెళ్లే ప్రయాణికులు సాహసాలు చేసి ప్రమాదాలకు గురికావద్దని, ఆయా ప్రాంతాలలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో 24 గంటల పాటు పెట్రోకార్స్ బ్లూ కోల్ట్స్ సిబ్బందితో గస్తీ నిర్వ హిస్తూ ప్రజలను మరింత అప్రమత్తం చేయాలని, ప్రాణహిత నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నది దగ్గ రకు ఈతలకు వెళ్లరాదని, సెల్ఫీ ఫోటోలు తీసుకోవడానికి వెళ్లరాదని సూచించారు. గ్రామాలలో చెరువులు అలుగుల వద్ద పెద్దలు తమ పిల్లలను నదులలోకి, అలుగుల వద్దకు వెళ్ల కుండా చూడాలని, వాగులు వంకలలో కూడా నీటి ప్రవా హాలు వచ్చే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్ర మత్తంగా ఉండాలని, వర్షాల దృష్ట్యా పోలీసు అధికారులు సిబ్బంది తమ వెంట ఫస్ట్ ఎయిడ్ కిట్‌తో పాటు రోప్స్, టార్చ్ లైట్స్, ట్యూబ్స్, లైవ్ జాకెట్స్ ఉంచుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్లపై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా, రెండు దిక్కులా ప్లాస్టిక్ కోన్స్, బారిగేడ్స్, హెచ్చరిక గల ఫ్లెక్సిలు ఏర్పాటు చేసి సంబంధిత గ్రామాల సర్పంచ్‌లను, ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కు సమాచారం అందించినచో తక్షణ సహాయక రక్షణ చర్యలు చేపడతామని జిల్లా ఎస్పి తెలిపారు

## బదిలీలు, పదోన్నతుల్లో అన్యాయం జరిగితే సహించం

**ప్రజాపక్షం/యాచారం :** బదిలీలు పదోన్నతుల్లో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులకు అన్యాయం జరిగితె సహించేది లేదని టిఎస్ యూటిఎఫ్ యాచారం మండ అధ్యక్షకార్యదర్శులు సలువాల నర్సింహ్మా ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య హెచ్చరించారు. సోమవారం యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాకు క్యాడర్ స్ట్రేంత్ కు మించి ఇచ్చిన ఉపాధ్యాయ పోస్టులను సరిచేసి అన్ని జిల్లాల మాదిరిగా నే పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. యూఎస్‌పిసి ఉధ్యమ పంథాను ఎన్నుకున్నామని అన్నారు.యాచారం, మాల్ కుర్మిద్ధ, నందివనపర్తి, గున్‌గల్,, బోల్లిగుట్ట తండా, ధర్మన్నగూడ, మేడిపల్లి, నల్లవెల్లి, నక్కగుట్ట తండా, నానక్‌నగర్,మెగుళ్ళవంపు, మంథనిగౌరేల్లి పాఠశాలల్లో నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## టీచర్ల బదిలీలపై విచారణకు వినతి

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** 317 జి ఒ అదునుగా ఉపాధ్యాయుల కేటాయింపులో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి జిల్లాకు అక్రమంగా వచ్చిన వారిని ఆయా జిల్లాలకు తిరిగి పంపించాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కోరుతూ సేవ్ రంగారెడ్డి జిల్లా ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో పలువురు నిరుద్యోగ యువకులు,ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా విద్యాశాఖలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి జిల్లాలోని నిరుద్యోగులు, ఉపాధ్యాయులకు మన ప్రభుత్వం న్యాయం చేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సేవ్ రంగారెడ్డి జిల్లా ఉద్యమ సంస్థ కోర్ కమిటీ సభ్యులు పొనగంటి మహిపాల్ రెడ్డి,బి.మధుకర్ రెడ్డి,తలారీ సురేష్,జయశీల, జగదీశ్వర్ రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి,సునీత,మాధురి, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నందివనపర్తిలో ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/యాచారం :** మండల పరిధిలోని నందివనపర్తిలో నందీశ్వర ఆలయంలో దత్తాత్రేయ కొదండారామ స్వామి కళ్యాణ మహోత్సవం ఓంకారేశ్వర ఆలయంలో జరిగింది. దత్తాత్యేయ విగ్రహాలకు సంప్రోక్షణ కార్యక్రమంలో అంగరంగ వైభవంగా జరిగింది. దాతలు కొడూరి రామనాధం, సంధ్యారాణి దంపతుల సహకారంతో జరిగింది. పెద్దలు వన్నావాడ మల్లారెడ్డి, , దశరథ, కాలే యాదయ్య, నందీశ్వర స్వామి ఆలయం పూజారి సిద్దేశ్వర, రాయికంటి విజయ్‌కుమార్, సత్తు మోహన్‌రెడ్డి సమక్షంలో అన్నదానం జరిగింది.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త చైర్మేన్ పప్పు వెంకట శివకుమార్, అలయ ఎగ్జుక్యూటివ్ అఫిసర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వాలి

**ప్రజాపక్షం /హైదరాబాద్ :** రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాల భర్తీకి వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. ఓయూ విద్యార్థి నాయకులు, పలు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం టిజిపిఎస్‌సిని ముట్టడించేందుకు యత్నించారు. దీంతో పోలీసులు వారి అడ్డుకుని అరెస్టు చేసి అక్కడి నుంచి తరలించారు. విద్యార్థి, నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రాజారాం యాదవ్ మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి..ఇప్పుడు నిరుద్యోగులను పూర్తిగా గాలికొదిలేశారని ఆరోపించారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికైనా 2 లక్షల ఉద్యోగాల కోసం తక్షణమే నోటిఫికేషన్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజావాణిలో 137 వినతులు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో నగరంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించారు. ప్రజావాణిలో ప్రజల నుంచి అర్జీలను అదనపు కమిషనర్లు కె. శ్రీనివాస్, సత్యనారాయణ, ఉపేందర్ రెడ్డి, నళిని పద్మావతి, చంద్ర కాంత్ రెడ్డి, చీఫ్ సిటీప్లానర్ రాజేంద్ర ప్రసాద్ నాయక్‌లు స్వీకరించారు.ప్రజలు టౌన్ ప్లానింగ్, డబుల్ బెడ్‌రూమ్, ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించిన ఎక్కువగా వచ్చాయి. మొత్తం 137 భౌతికంగా అర్జీలు రాగా, 15 ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా స్వీకరించారు. భౌతికంగా మొత్తం 137 లలో హౌసింగ్ 53, టౌన్ ప్లానింగ్ 42, ఇంజనీరింగ్ 15, అడ్మిన్ 6, ఎస్టేట్ 5, ఎలక్ట్రికల్ 2, ట్యాక్స్ 8, ఎంటమాలజీ 1, ట్రేడ్ లైసెన్స్ 1 సమస్యలపై ఫిర్యాదు చేశారు. జిహెచ్‌ఎంసి పరిధిలో 6 జోన్‌లలో 105 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, చీఫ్ ఎంటమలాజిస్ట్ డాక్టర్ రాంబాబు, హౌసింగ్ ఎస్ఈ విద్యాసాగర్, డిప్యూటి సిఈ కె.ఎస్.రెడ్డి, కంట్రోల్ రూమ్ ఓఎస్‌డి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## స్నాచర్‌పై పోలీసులు కాల్పులు

ముగ్గురు స్నాచర్ల అరెస్టు



**ప్రజాపక్ష/హైదరాబాద్:** నగరంలో చోటుచేసుకున్న వేరు వేరు పోలీసు కాల్పుల ఘటనల్లో ముగ్గురు స్నాచర్లను అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. సికింద్రాబాద్‌లో పోలీసుల కాల్పుల ఘటన మరువకముందే నగరంలో మరో చోట కాల్పులు కలకలం రేగింది. గత కొన్ని రోజులుగా వరుసగా దొంగతనాలు చేస్తూ చెలరేగిపోతున్న చైన్‌స్నాచర్లపై సైదాబాద్ పోలీసుల కాల్పులు జరిపారు. సైదాబాద్‌లో అమీర్ గ్యాంగ్ స్నాచింగ్‌కు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో పోలీసులు వారిని పట్టుకునేందుకు వెంబడించగా..గ్యాంగ్ పోలీసులపై ఎదురుదాడికి దిగారు. దీంతో పోలీసులు తమ వద్ద ఉన్న తుపాకులతో ఫైరింగ్ చేశారు. రెండు రౌండ్లు కాల్పులు జరపగా భయపడిన అమీర్ పోలీసులకు లొంగిపోయాడు.ఇతను ఎక్కడెక్కడ స్నాచింగ్‌లకు పాల్పడ్డాడో పోలీసులు ఆరా తీస్తున్నారు. కాగా ఈ నెల 20న సికింద్రాబాద్‌లోని సిటీలైట్ హోటల్ వద్ద యాంటీ స్నాచింగ్ టీమ్ పోలీసులు..పారిపోతున్న స్నాచర్ల బైక్ టైర్‌ను కాల్చాలని ఫైరింగ్ చేశారు..ఆ తూటా బైక్ వెనుక కూర్చున్న నేరగాడి కాలులోకి దూసుకుపోయింది. గురువారం తెల్లవారు జామున చోటుచేసుకున్న ఉదంతంలో తప్పించుకున్న ఇద్దరు స్నాచర్లను పోలీసులు సోమవారం పట్టుకున్నారు.

## హత్య కేసులో 12 మంది అరెస్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పాతబస్తీలోని శాలిబండ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ నెల 18 అర్ధరాత్రి జరిగిన యువకుడి హత్య కేసులో 12 మంది నిందితులను అరెస్టు చేయగా మరో ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్‌జోన్ డిసిపి స్నేహ మెహ్రా వెల్లడించారు.శాలిబండకు చెందిన రఫీక్ షిమ్లా (32)కు కాలపత్తర్‌కు చెందిన రౌడీషీటర్ మహ్మద్ అసద్ (35)కు మధ్య డబ్బుల లావాదేవీల గొడవలు ఉన్నాయి. ఈ క్రమంలోనే డబ్బుల గురించి మాట్లాడంటూ రఫీక్‌ను ఈ నెల 18 అర్ధరాత్రి శాలిబండకు పిలిపించారు. అనంతరం అసద్‌తో పాటు అతని 16 మంది అనుచరులు కత్తులతో రఫీక్‌పై దాడి చేసి నరికి చంపేశారు. పారిపోతున్న రఫీక్ స్నేహితులపై కూడా కత్తితో దాడి చేశారు. అతనికి ప్రాణాపాయం తప్పింది. అయితే రఫీక్‌ను హత్య చేసిన వారిలో రౌడీ షీటర్ మహ్మద్ అసద్(35), హుస్సేన్ పాషా (23),మహ్మద్ సుభాన్ ఖాన్ (20), మహమ్మద్ అన్వర్ (34), మహమ్మద్ అద్నాన్ ఉద్దీన్ (26), మహమ్మద్ ఇస్మాయిల్ (37), సైఫ్ అలీ ఖాన్(21), అబ్దుల్లా ఖాన్(18), షేక్ దస్తగిర్(20), సయ్యద్ యాకుబ్ అలీ(19), ఉస్మాన్ బిన్ ఖలీద్ యమాని (22), అమన్ అలీ హష్మీ(18) అరెస్టు చేయగా మిగతా వారు మెహసాన్ బిన్ సమద్ మిస్రీ (32), ఇమ్రాన్ (19), గౌస్ (22), మజార్ (21), సోహైల్ (32), దస్తగిర్ (28) పరారీలో ఉన్నారు. గాలిస్తున్నారు.

**హత్యాయత్నం కేసులో 8 మంది అరెస్టు**

కాలాపత్తర్ పోలీసు స్టేషన్ పరధిలో ఈ నెల 18న అర్ధరాత్రి లిబ్రా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ మహ్మద్ పాషా (30)పై కత్తులతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన కేసులో 8 మంది నిందితులను అరెస్టు చేయగా మరో ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నారు. దాడికి పాల్పడిన వారిలో అస్వాక్, జాఫర్, హుస్సేన్, ఖాసిఫ్, అఫ్రోజ్ , ముబీన్, సీతాపవన్‌లను అరెస్టు చేయగా యూనస్, హైదర్, సజ్జాద్, ఇద్రిస్, ఫైజల్‌లు పరారీలో ఉన్నారు. నిందితులను విచారించగా డబ్బుల లావాదేవీల గోడవల వల్లనే హత్యాయత్నానికి పాల్పడినట్లు తేలింది.

# ‘గ్రేటర్’ అధికార యంత్రాంగంలో ప్రక్షాళన

జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా అమ్రపాలి కాట
హెచ్‌ఎండిఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్
జలమండలి ఎండిగా అశోక్‌రెడ్డి
ఇవిడిఎం డైరెక్టర్‌గా రంగనాథ్
జిహెచ్‌ఎంసికి మరో నలుగురు ఐఎఎస్‌ల కేటాయింపు






**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు జరిగాయి. ఒకేసారి 44 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ బదిలీలలో గ్రేటర్ హైదరాబాద్‌లో కూడా యంత్రాంగంలో భారీ ప్రక్షాళనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గ్రేటర్ హైదరాబాద్‌లో పౌరసేవలు అందించే అత్యంత ముఖ్యమైన శాఖలైన జిహెచ్‌ఎంసి, జలమండలి, హెచ్‌ఎండిఏలకు కొత్త బాస్‌లను నియమించింది. ఈ శాఖలలో పూర్తి స్థాయిలో కొత్త వారికి ప్రాధాన్యత కల్పించారు. జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా ఆమ్రపాలి కాటకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటివరకు జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా కొనసాగిన రోనాల్డ్ రోస్‌ను విద్యుత్ శాఖ కమిషనర్‌గా బదిలీ చేసింది. జిహెచ్‌ఎంసికి మరో నాలుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్‌గా హేమత్ కేశవ్ పాటిల్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా అనురాగ్ జయంత్, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా చౌహాన్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా ఉపేందర్ రెడ్డి(నాన్ క్యాడర్ అధికారి), జిహెచ్‌ఎంసి ఈవిడిఎం, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా ఎ.వి. రంగనాథ్‌లను ప్రభుత్వం నియమించింది. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా ఉన్న స్నేహ శబరీష్‌ను అదనపు కమిషనర్‌గా నియమించింది.

**చాలాకాలంతర్వాత జిహెచ్‌ఎంసికిమహిళాకమిషనర్..**

చాలాకాలం తర్వాత జిహెచ్‌ఎంసికి మహిళా కమిషనర్ నియమితులయ్యారు. 2007లో శివారులోని 12 మున్సిపాలిటీలను కలిపి జిహెచ్‌ఎంసిగా ఏర్పాటు చేశారు. అప్పటి ఇప్పటి వరకు మహిళలు కమిషనర్‌గా పనిచేయలేదు. అయితే ఎంసిహెచ్‌లో మాత్రం రేచల్ చటర్జీ, సుజాత రావు, చిత్ర రామచంద్రన్ కమిషనర్‌లుగా పనిచేశారు. చివరిగా 2004 వరకు చిత్ర రామచంద్రన్ పనిచేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత బల్దియాకు మహిళా కమిషనర్ నియమితులు కావడం విశేషం.

**హెచ్‌ఎండిఏ కమిషనర్‌గా సర్ఫరాజ్ అహ్మద్**

ఇప్పటి వరకు ఇన్‌చార్జ్ కమిషనర్‌ల పాలనలో కొనసాగిన హెచ్‌ఎండిఏకు ఎట్టకేలకు ప్రభుత్వం పూర్తి స్థాయి కమిషనర్‌ను నియమించింది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేసిన అరవింద్ కుమార్ హెచ్‌ఎండిఏ కమిషనర్‌గా వ్యవహరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపల్ వ్యవహారాల శాఖ ముఖ్యకార్యదర్శిగా నియమితులైన దానకిషోర్ హెచ్‌ఎండిఏ ఇన్‌చార్జ్‌గా కమిషనర్‌గా ఇప్పటి వరకు కొనసాగారు. ప్రస్తుత బదిలీలల్లో సర్ఫరాజ్ అహ్మద్‌ను హెచ్‌ఎండిఏకు పూర్తి స్థాయి కమిషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితో హెచ్‌ఎండిఏలో ఇన్‌చార్జ్ పాలనకు తెరపడినట్లైంది.

**జలమండలి ఎండిగా అశోక్‌రెడ్డి**

జలమండలి ఎం.డిగా అశోక్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో దానకిషోర్ సుదీర్ఘకాలంగా జలమండలి ఎం.డిగా పనిచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుదర్శన్ రెడ్డిని నియమించింది. ప్రస్తుత బదిలీల్లో అశోక్ రెడ్డిని ఎం.డిగా నియమించింది. అశోక్ రెడ్డి గతంలో జలమండలిలో వివిధ హోదాల్లో సుదీర్ఘకాలం పనిచేసిన అనుభవం ఉంది. ఫైనాన్స్ డైరెక్టర్‌గా, ఈ.డిగా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. సుదీర్ఘకాలం అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని అశోక్ రెడ్డిని జలమండలిగా నియమించారు.

## ఫిర్యాదులకు ప్రాధాన్యం



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక

**ప్రజాపక్షం/రంగారెడ్డిప్రతినిధి:** ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ వారం లోపు పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల ప్రహంగనంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 140 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి,డిఆర్ ఒ సంగీత ల తో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లాకు సంబంధించి ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులకు, సంబంధిత రెవెన్యూ అధికారులకు పంపించడం జరిగిందన్నారు. అధికారులు ప్రజా సమస్యలను ఆన్ లైన్ లో సత్వరమే పరిష్కరించాలని,ఆన్ లైన్ లో వచ్చిన దరఖాస్తులకు ఎండార్స్ వేసి వివరాలు తెలిపాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. దరఖాస్తులను వారం లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులు,మున్సిపల్ అధికారులు,మండల తహాశీల్దారులు,కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కోసం వినతి



**ప్రజాపక్షం/షాబాద్ :** బసు సౌకర్యం కల్పించాలని షాద్‌నగర్ డిపో మేనేజర్ ఉష, జనరల్ మేనేజర్ సుధాకర్‌కు మంగళవారం మాచన్‌పల్లి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాచన్‌పల్లి గ్రామస్తులు మాట్లాడుతూ.. ఉదయం నుండి సాయంత్ర వరకు నిత్యం గ్రామం నుండి చేవెళ్ల, షాబాద్‌కు అవసరాల నిమితం వెళ్తాంటారు. విద్యార్థులకు ఉదయం సమయంలో, సాయంత్రం సమయంలో చాల ఇబ్బందులు పడతున్నారు. సరైన సమయంలో బస్సులు వేయాలని పేర్కొన్నారు. సాయంత్రం షాబాద్ నుండి చాల మంది విద్యార్థులు సరైన సమయంలో బస్సు లేక నడుచుకుంటు వస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. డిపో అధికారులు స్పందించి త్వరలోనే విద్యార్థులకు సమయం అనుకులంగా బస్సులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తయ్య, గిరీష్ గౌడ్, కూతురు మహేందర్, మిరియాల హరికృష్ణ, నవీన్, స్వామి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## రంగారెడ్డి ఉపాధ్యాయులకే ప్రాధాన్యత ఇవ్వాలి



**ప్రజాపక్షం/షాబాద్ :** క్యాడర్ స్ట్రెన్త్ కంటే ఎక్కువ మంది ఉపాధ్యాయులను తీసుకోవద్దని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. అంతేగాక షాబాద్ మండలంలోని ఉపాధ్యాయులు మంగళవారం పాఠశాలల అవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండు చేశారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలో పని చేస్తున్న ఉపాధ్యాయులకే ప్రమోషన్‌లు, బదిలీలకు అవకాశం ఇవ్వాలన్నారు. అందరికీ సహకరించాలన్నారు. అంతేగాక జిల్లాలో పని చేస్తున్న వారికి న్యాయం జరగకపోతే ఉపాధ్యాయ సంఘాలు ఐక్యమత్యంగా పోరాటం చేస్తాయని హెచ్చరించారు. ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. సత్వరమే రంగారెడ్డి జిల్లా టీచర్లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## కబ్జా పాలైన ‘పాటు కాలువ’ను పరిరక్షించండి

ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి వినతి



**ప్రజాపక్షం/కొత్తూరు:** కబ్జాకు గురైన పాటు కాలువను పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డికి స్థానికులు వినతిపత్రం ఇచ్చారు. సోమవారం కొత్తూరు మున్సిపల్ సర్వసభ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం ముగిసిన తరువాత కాలనీ వాసులు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డితోపాటు అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. కొత్తూరు మున్సిపాలిటి పరిధిలోని సర్వేనంబర్ 19,20లలో డిటిసిపి అప్రూవ్ లేఔట్ ఏర్పాటు చేశారని, లే అవుట్ ఏర్పాటు చేసి కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గణపతి కాలనీ వాసులు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి మొరపెట్టుకున్నారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాటు కాల్వను పూర్తిగా కబ్జా చేశారని, నామ రూపాలు లేకుండా చేశారని వాపోయారు. ఇందుకు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి స్పందిస్తూ అధికారులతో పూర్తి వివరాలు తెలుసుకొని బాధిక కాలనీ వాసులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శివచారి, రవి, జంగల్, రంజిత్, సాగర్, అనిల్, రాఘవేందర్ యాదవ్ ఉన్నారు.

## ట్రాఫిక్ నియంత్రణకే ఫ్లైఓవర్లు



**ప్రజాపక్షం/ వనస్థలిపురం:** ట్రాఫిక్ సమస్య నియంత్రణ కోసమే ఫ్లైఓవర్లు ఏర్పాటు చేస్తున్నామని ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం విజయవాడ జాతీయ హైవే రోడ్‌లో చింతలకుంట బజాజ్ ఎలక్ట్రానిక్ నుంచి పనామా డీమార్ట్ వరకు నూతనంగా చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులనుపరిశీలించారు. ఆయన మాట్లాడుతూ చింతలకుంట పై ఎలక్ట్రానిక్ దాటాక 150 మీటర్ల అనంతరం ఇట్టి ఫ్లైఓవర్ ప్రారంభం అయి సుష్మ జంక్షన్ ఇవతల వరకు ముగుస్తుందని తెలిపారు. దాదాపు 850 మీటర్ల మేర ఫ్లైఓవర్ నిర్మాణం చెప్పటడం జరుగుతుందన్నారు. అలాగే చంపాపేట డి మార్ట్ దగ్గర ఒక ఫ్లై ఓవర్,బి.ఎన్.రెడ్డి.నగర్ సర్కిల్ వద్ద మరో ఫ్లైఓవర్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు చేశామన్నారు.

## సింగరేణి నైనీ ప్రాజెక్టుకు సహకారం



**ప్రజాపక్షం / హైదరాబాద్ :** సింగరేణి సంస్థ ఒడిశా రాష్ట్రంలో చేపట్టిన నైనీ బొగ్గు గని నుంచి ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం చివరి నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ బొగ్గు ఉత్పత్తి ప్రారంభమయ్యే విధంగా, అలాగే నైనీ సమీపంలో నిర్మించతలపెట్టిన థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థలం గుర్తింపు కోసం సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇందు కోసం సోమవారం ఆయన ఒడిశాలో ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనాతో ప్రత్యేకంగా సమావేశమై నైనీ బ్లాక్‌కు సంబంధించి అన్ని అనుమతులు లభించిన విషయాన్ని.. అలాగే రెండో దశ అటవీ అనుమతుల్లో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా సింగరేణి చర్యలు తీసుకుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లుగా వన్య ప్రాణి నిర్వహణ ప్రణాళికలో పొందుపరిచినట్లుగా రూ.39 కోట్లను కూడా డిపాజిట్ చేశామని.. దీంతో ఇప్పటి వరకు రూ.180 కోట్లను పూర్తిగా ప్రభుత్వానికి చెల్లించినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు ప్రారంభం కోసం కావాల్సిన 783 హెక్టార్ల అటవీ భూమిని సింగరేణికి బదలాయించాలని కోరారు. సింగరేణి ఆధ్వర్యంలో నైనీ ప్రాజెక్టుకు సమీపంలో 1600(2 X800) మెగావాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్ జెనా మాట్లాడుతూ.. సింగరేణి నైనీ ప్రాజెక్టు నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలను పూర్తిగా అందజేస్తామని హామీ ఇచ్చారు. అటవీ భూమిని వీలైనంత త్వరగా అప్పగించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అనంతరం ఆయన ఒడిశా రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఒడిశా ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఇడ్కో ) ఛైర్మన్ హేమంత్ శర్మ ను కలిశారు. సింగరేణి త్వరలోనే నైనీ నుంచి బొగ్గు ఉత్పత్తి చేపట్టనుందని.. అయితే ఈ బొగ్గును సింగరేణి థర్మల్ విద్యుత్ అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నైనీ గనికి 50 కిలోమీటర్ల దూరంలోనే 1600 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు.. ఇందుకోసం సింగరేణి ఉన్నతాధికారుల బృందం గతంలో ఒడిశాలో పర్యటించి నాలుగు ప్రదేశాలను పరిశీలించిందని వివరించారు. ఇందుకు 800 ఎకరాల స్థలం అవసరం ఉంటుందన్నారు. సంబంధిత భూములకు సంబంధించిన ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం కావాలని కోరారు. దీనిపై స్పందించిన హేమంత్ శర్మ సింగరేణి పరిశీలించిన స్థలాలపై ఇడ్కో సిజిఎం (ల్యాండ్ ) సరోజ్ కుమార్ సేథీతో మాట్లాడారు. సింగరేణికి సహకారం అందించాలని సూచించారు. అనంతరం ఒడిశాలో ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ సుశాంత్ నందాను సింగరేణి సిఎండి కలిశారు. అటవీ భూమిని బదలాయించాలని కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం సింగరేణి సిఎండి బలరాం మాట్లాడుతూ.. అటవీ భూమి బదలాయింపు జరిగితే మూడు నెలల్లో బొగ్గు ఉత్పత్తి మొదలవుతుందని పేర్కొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో థర్మల్ ప్లాంట్ ను ఒడిశాలో ఏర్పాటు చేస్తే సంస్థకు ఆర్థికంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నైనీ జిఎం తుమ్మలపల్లి శ్రీనివాసరావు, జిఎం (ఎస్టేట్స్) బండి వెంకటయ్య, చీఫ్ ఆఫ్ పవర్ ప్రాజెకట్స్ విశ్వనాథరాజు, ప్రాజెక్టు ఆఫీసర్ ఎస్. మజుందార్, ఎస్ఈ(మైనింగ్) ప్రవీణ్ కశ్యప్ తదితరులు సిఎండి వెంట ఉన్నారు.

## ప్రభుత్వ భూముల జోలికి రావొద్దు

శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ప్రభుత్వ భూములను పరి రక్షించేందుకు రెవిన్యూ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ సూచించారు. సోమవారం షాద్‌నగర్ ఆర్‌డిఓ వెంకట మాధవరావు అధ్యక్షతన మండల రెవిన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రభుత్వ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి.. వాటిని గుర్తించి సర్వేలు చేయించాలని, అన్యాక్రాంతం అయితే సహించేది లేదని హెచ్చరించారు. రైతుల పోలాలను త్వరగా సర్వే చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. డివిజన్‌లో సర్వేయర్లు తక్కువగా ఉన్నారని, దాంతో కొన్ని సమస్యలు రావడంతోపాటు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. రియల్ ఏస్టేట్ వ్యాపారులకు, పెత్తందారులకు కొమ్ము కాయకుండా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అన్నారు. రైతుల విషయంలో రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని, ఒకవేల అలా చేస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. సర్వేయర్లు రైతులకు అందుబాటులో ఉండి సమస్యలను దూరం చేయాలని సూచించారు. రైతుల పోలాలకు ఏళ్ల నుండి ఉపయోగిస్తున్న నక్షబాటను అదే విధంగా కొనసాగిచాలని, దానిపట్ల అత్యుత్సాహం చూపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రేషన్ దుకాణాలు ప్రజలకు ఎల్లప్పుడ అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని, కొంతమంది డీలర్లు అక్రమంగా బియ్యం ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. మండల రెవిన్యూ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

**రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ఫ్లైఓవర్లను ఏర్పాటు చేయండి**

రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు ముఖ్య ప్రాంతాల్లో ఫ్లై ఓవర్లను నియమించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అథారిటి మేనేజర్, డైరెక్టర్ నాగేశ్వర్‌రావును కోరారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో మర్యాదపూరకంగా కలిసి కొత్తూరు నుండి షాద్‌నగర్ వరకు బైపాస్ రహదారిపై ముఖ్య కూడళ్ల వద్ద ఫ్లై ఓవర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అదే విధంగా సర్వీస్ రోడ్లను సైతం నిర్మించాలని, కొనేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఇందుకు వారు స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారులతోపాటు కాంగ్రెస్ నేతలు సుదర్శన్ గౌడ్, దేవేందర్‌లు ఉన్నారు.



## పాలమూరు కో ఆపరేటిక్ అర్బన్ బ్యాంక్ ఎన్నిక ఏకగ్రీవం

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** పాలమూరు కోఆపరేటిక్ అర్బన్ బ్యాంక్ ఎన్నిక ఏకగ్రీవం అయిందని ఎన్నికల అధికారి కె.టైటస్ పాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 12 డైరెక్టర్ పోస్టులకు గాను, 17నామినేషన్‌లు రాగా అందులో 5 గురు వారి యొక్క నామినేషన్‌లు విత్ డ్రా చేసుకోవడం వల్ల డైరెక్టర్‌ల ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఏకగ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్ ల నుండి అధ్యక్ష, సీనియర్ ఉపాధ్యక్ష మరియు ఉపాధ్యక్ష పోస్టులను కూడా ఆ డైరెక్టర్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కండె కుమారస్వామి, సీనియర్ ఉపాధ్యక్షులుగా గుండ్ల కృష్ణయ్య ఉపాధ్యక్షులుగా కలకొండ సూర్యనారాయణ డైరెక్టర్‌లుగా ఎదిరే తమ్మయ్యా కల్వ్లా కన్నయ్య శెట్టి డి.జ్యోతి , ఎన్.సంగమేశ్వర, పుల్ల శ్రీనివాస్, పోల నాగ లక్ష్మి , రాగిరి తిరుపతయ్య, పాలది రామ్మోహన్, జి.వెంకటేశ్వర్లు ఎన్నికైన వారని తెలిపారు. ఎన్నికైన వారికి జిల్లా సహకార అధికారిని పద్మ జాయింట్ రిజిస్ట్రార్ ధృవీకరణ పత్రాలు ఇవ్వడం జరిగింది.

## నాణ్యమైన పోలీస్ వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించాలి

ఎస్‌పి డి.జానకి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** జిల్లా పోలీస్ కార్యాలయం మహబూబ్‌నగర్ నాణ్యమైన పోలీస్ వ్యవస్థను జిల్లా ప్రజలకు అందించి జిల్లా డి.జానకి అన్నారు. సోమవారం జిలా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులలో భాగంగా ,జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారులు హాజరై సమస్యలను ఎస్పీ తెలియజేసి అర్జిలను సమర్పించారు ,వారి సమస్యలను తెలుకొని సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదు దారులకు సత్యరమే న్యాయం చేయాలని ఆదేశించారు .సామాన్య ప్రజలకు పోలీస్ అండగా ఉండాలని ,శాంతి భద్రతలను విఘాతం కల్గించే వారిపట్ల కఠినంగా చట్టరీత్యా చర్యలుంటాయని ,చట్టాన్ని ఎవరు కూడా చేతుల్లోకి తీసుకోకూడదు ,చట్ట పరంగా చర్యలుంటాయి ,అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామన్నారు సోషల్ మీడియాలో వదంతులు సృష్టించినా ,మత కల్లోలాలు సృష్టించాలని ప్రయత్నించినా ఐటి అక్ట్ ప్రకారం ,ఐపిసి ప్రకారం చర్యలుంటాయి అని అన్నారు . పోలీసుల సహాయం కావాలనుకున్నా వారు 100 కి డమాల్ చేయడం లేదా దగ్గరలోని పోలీసు స్టేషన్ లో దరఖాస్తు చేసుకోవడం లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360, మహిళలు,/ మహిళా విద్యార్థులు షి టీమ్ 8712659365 కి కాల్ చేసి తమ సమస్యలని విన్నపించుకోవాలని పేర్కొన్నారు .

## రుణమాఫీ నిర్ణయం హర్షణీయం

**ప్రజాపక్షం/మల్దకల్ :** తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాణీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం పట్ల గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.సత్యారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.



## మున్సిపల్ సిబ్బంది మృతికి నివాళి

**ప్రజాపక్షం /జడ్చర్ల :** జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో కామాటిగా విధులు నిర్వహిస్తున్న సుంకసారి సాయి బాబా 30 అనే సిబ్బంది అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలసిన మున్సిపాల్ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , కమిషనర్ ఎస్ .రాజయ్య మరణించిన సాయి బాబా ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి అంత్యక్రియలు కోసం మున్సిపాల్ నుండి 10.000/ రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ,ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సుంకసారి రమేష్ ,మున్సిపాల్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను అత్యంత ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని కలెక్టర్ బి.విజయేందిర బోయి సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 109 మంది దరఖాస్తులు అందచేశారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని అన్నారు.వివిధ శాఖల జిల్లా అధికారులు మండలాల తహసిల్దార్ లతో మాట్లాడుతూ వారి పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను వెంటనే జాప్యం లేకండా పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస.మోహన్ రావు ,జిల్లా రెవెన్యూ అధికారి కె.వివి రవి కుమార్ ,జడ్ పి సిఈఓ రాఘువేందర్ రావు సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి సస్పెన్షన్

**ప్రజాపక్షం/బాలానగర్:** బాలానగర్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో హెమాజిపూర్ గ్రామంలోని ఒక సర్వే నెంబర్‌కు సంబంధించి ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపణల నేపథ్యంలో మరో వర్గం రైతులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన అధికారులు గతంలో ఆర్ఐ కి మెమో జారీ చేసినట్లు, విచారణ పూర్తయిన తర్వాత ఇప్పుడు ఆర్ఐ వెంకట్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా ఆర్ఐ వెంకట్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండా ఆర్ వెంకట్‌రెడ్డి రహస్యంగా విధులు నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడంటూ ఆదివారం ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి బాలానగర్ తాహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సంగతి తెలిసిందే. ఆర్ఐ వెంకట్‌రెడ్డి గతంలోనూ పంచనామాలు చేయడానికి డబ్బులు వసూలు చేశారని పలు ఆరోపణలు ఉన్నాయంటూ ఎమ్మెల్యే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలపగా సోమవారమే ఆర్ఐ ను సస్పెండ్ చేయడం గమనార్హం.

శ్రీశైలం జలవిద్యుత్ 4వయూనిట్ పునరుద్ధరణకు

# టెండర్ కాల్‌ఫర్ చేయాలి

60 కోట్లవిలువైన హైడల్ పవర్‌కోసం 2కోట్లఖర్చుకు వెనకాడొద్దు

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** దేశంలోనే అత్యంత గొప్పదైన శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు, ఇలాంటి సంపదను కాపాడుకోవడం ప్రజాప్రభుత్వం బాధ్యత అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్క అన్నారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని శ్రీశైలం ఎడమజలవిద్యుత్ ప్రాజెక్టును రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు, అచ్చంపేట ఎంఎల్‌ఏ డాక్టర్‌వంశీకృష్ణతోపాటు ఎంఎల్‌ఏలు మెగారెడ్డి, రాజేష్‌రెడ్డి, యెన్నంశ్రీనివాస్‌రెడ్డి, పర్ణికరెడ్డి,కసిరెడ్డి నారాయణరెడ్డిలతోకలిసి శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ సౌరంగంలోని విద్యుత్‌ప్రాజెక్టును సందర్శించి 4వ విద్యుత్‌యూనిట్‌ను సందర్శించారు. ప్రాజెక్టుఅంతా కలియతిరుగుతూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులతో 4వయూనిట్ పునరుద్ధరణకోసం ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా అందుకు అధికారులు టెండర్ కార్యక్రమాన్ని త్వరగాపూర్తిచేసి ఆయూనిట్‌ను రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రప్రభుత్వానికి ఎఎస్‌ఎల్‌బిసి గర్వకారణం అని ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించి యూనిట్ పునరుద్ధరణ చేయడంలో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టుసంస్థలను బ్లాక్‌లిస్టులోచేర్చి రద్దు చేయడం మంచిదని అధికారులకు సూచించారు. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్ పవర్‌హౌజ్‌లో 2020లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన తీవ్ర బాధాకరమని అన్నారు. ఆసమయంలో యూనిట్‌ను కాపాడేందుకు శ్రమించిన జెన్‌కోసిబ్బంది ప్రయత్నంలో కొంతమంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఆకుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆకుటుంబాలకు ఎప్పుడు ఏ అవసరమున్న ప్రభుత్వ అండదండలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఏఒక్క కార్మికుని ప్రాణానికి ముప్పులేకుండా అత్యంత పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటుచేయాలన్నారు. వ్యవస్థలోని ఆస్తులను సృష్టించడానికి ప్రజాప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.



జీతాలపెంపు జాప్యంపై

## సమ్మెకు దిగిన ఆస్పత్రి కార్మికులు

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** గత ఏడు సంవత్సరాలుగా నయాపైసాజీతంకూడా పెరగలేదని చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోవడం కష్టంగామారిందని సోమవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిపారిశుద్ధ్య సెక్యూరిటిపేషెంట్‌కేర్ కార్మికులు ఆగ్రహించి తెలంగాణమెడికల్ కాంట్రాక్టువర్కర్స్ యూనియన్ ఎఐటియూసిఆధ్వర్యంలో ఉదయం 7గంటలనుండి సమ్మెబాటపట్టారు. ఈసందర్భంగా తెలంగాణమెడికల్ కాంట్రాక్టువర్కర్స్ యూనియన్ రాష్ట్రకార్యదర్శి పి.సురేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2023జూన్ నెలనుంచి ఆస్పత్రికార్మికులకు 15600వేతనాలు అప్పటి రాష్ట్రప్రభుత్వం పెంచిందని ఈవేతనాలు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో డిఎంఈ, టివివిపి పరిధిలోని అన్ని ఆస్పత్రిలో అమలవుతూ రెండు సంవత్సరాలుగడుస్తున్న నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోమాత్రం టెండర్ల ఎంపికలో గందరగోళం నెలకొన్నది. దీని ఫలితంగా కార్మికులకు ఏడు సంవత్సరాలనుండి నయాపైసాకూడా జీతం పెరగకపోగా మోయలేనిపనిభారం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికులు వేతనాలు పెంచాలని అనేక దఫాలుగా వివిధరూపాల్లో నిరసన కార్యక్రమాలు ఆందోళనలు చేపడుతూ వైద్యశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్‌కి జిల్లా మంత్రికి, ఎంఎల్‌ఏదృష్టికి తీసుకువెళ్లిన సమస్యకు పరిష్కారం లభించడం లేదన్నారు. ఆస్పత్రిలో ఉన్న ప్రస్తుత ఎస్‌ఎస్సి ఏజేన్సి కాంట్రాక్టర్ కార్మికచట్టాలకు ప్రభుత్వ ఆదేశాలకువిరుద్ధంగా కార్మికులకు కేవలం 7600వేతనం చెల్లిస్తూ భారీ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. అవినీతి ఏజేన్సిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐటియూసి జిల్లాప్రధాన కార్యదర్శి శివశంకర్, ఎఐటియూసి నాయకులు తుమ్మలశివుడు, సురేష్, ఆస్పత్రి కార్మికులు మణెమ్మ, గౌరమ్మ,బాలకిష్టమ్మ, నాగమణి, సంతోషమ్మ, రేణుక, మహేశ్వరి, అజ్మీర, రంజాన్, మణెమ్మ, అలివేలమ్మ, రాధ,బూరాన్, శిరీష, జ్యోతి,రాజ్‌గౌడ్, యాదగిరి, ఖలీల్, నిరంజన్, వెంకటేష్, నిరంజన్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** కేంద్రంలోని ఎన్డిఏ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకుపై ఉద్యమాలకు సిద్ధం కావాలని,రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం బొల్లారం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిందని గతం కంటే ప్రజాదరణ తగ్గిందని, సీట్లు తగ్గాయని, తగ్గడానికి కారణాలు బీజేపీ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలు అని అన్నారు. జిఎస్టీ, పెద్ద నోట్ల రద్దు, రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాల వల్ల దేశంలో బీజేపీకి ప్రజల్లో బలం తగ్గిందని , 400 సీట్లు వస్తాయనుకున్న బీజేపీకి 240 మాత్రమే వచ్చాయని, తన ఎన్డిఏ కూటమి కలుపుకుంటే 292 సీట్లు వచ్చాయని, ఆయన రాజ్యాంగాన్ని మార్చడానికి పూనుకున్న మోడీ ప్రభుత్వం వ్యతిరేకంగా ప్రజలు తగిన విధంగా తీర్పు ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు , ఇతర హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జబ్బార్ , మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. కృష్ణయ్య, మహబూబ్ బాషా, పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి, మండల నాయకులు వీ. కృష్ణయ్య, బాలగౌడ్ , సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్ , రవి, నిరంజన్ , నాగరాజు, వెంకట్ స్వామి, వెంకటమ్మ, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణికి 72 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల్లో 47ఫిర్యాదులు రెవెన్యూశాఖకు సంబంధించినవికాగా కేజీబివి, ఐటిడిఎ, డిఎంహెచ్ఓ, ఇరిగేషన్, ఏడిఎస్ఎల్ ఆర్, డిఇఓ, ఎస్‌డికేఎల్ఐ శాఖకు సంబంధించి ఫిర్యాదులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో జడ్పి సిఈఓ గోపాల్‌నాయక్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**ప్రజాపక్షం/వంగూర్ :** అర్హులైన ప్రతిపేదవారికి గృహజ్యోతి పథకంద్వారా ఇండ్ల స్థలంతోపాటు ఇండ్లను నిర్మించాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్ధంపర్వతాలు అన్నారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన బడుగు బలహీనవర్గాలకు ప్రభుత్వంద్వారా వచ్చే సంక్షేమ పథకాలను వెంటనే ఇవ్వాలని, సరైన సమయంలో రైతాంగానికి విత్తనాలు, ఎరువులను పంపిణీచేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే బొగ్గుగనుల వేలంపాటను ఆపాలనివారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎంజిల్లా కార్యవర్గసభ్యులు చింత ఆంజనేయులు, మండలకార్యదర్శి బాలస్వామి, కార్యవర్గసభ్యులు అశోక్, శివరాములు, సాయిలు, జగన్, లక్ష్మయ్య,రామకృష్ణ పాల్గొన్నారు.



## సెయింట్‌జోసెఫ్ పాఠశాల సీజ్

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** ప్రభుత్వ జిఓల నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలు, టై,బెల్టు, యూనిఫామ్‌లపేరుమీద వ్యాపారంచేస్తున్న కొల్లాపూర్‌లోని గోమాతసెయింట్‌జోసెఫ్ పాఠశాలను ఉన్నతవిద్యాధికారులు సోమవారం సీజ్‌చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా అఖిలభారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్‌కుమార్ మండలవిద్యాధికారికి ఫోన్‌లో సమాచారం ఇవ్వగా ఉన్నత విద్యాధికారులు తక్షణమే స్పందించి పాఠశాలను సీజ్‌చేసినట్లు ప్రేమ్‌కుమార్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రభుత్వజిఓలకు వ్యతిరేకంగా నడిపించే పాఠశాలలపై ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో గుర్తించి పాఠశాలలను సీజ్‌చేసేవిధంగా పోరాడుతామన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/వెల్దండ :** ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్‌పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో ఇంచార్జీ ఎంఈవో శంకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థిసంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఫీజునియంత్రణ చట్టం అమలుచేయాలని, అధికఫీజులు వసూలుచేస్తున్న ప్రైవేట్ పాఠశాలలో తనిఖీలుచేసి పాఠ్యపుస్తకాలు, టై, బెల్టుయూనిఫాంలాంటివి అమ్ముతున్న పాఠశాలలపై, ఫిట్‌నెస్‌లెని బస్సులు నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపురద్దుచేయాలన్నారు.

# ట్రాఫిక్ సేవలో ఎన్‌ఎస్‌ఎస్ వాలెంటర్స్




ట్రాఫిక్ రెగ్యులేషన్ శిక్షణను ప్రారంభించిన డిజిపి రవిగుప్తా

రాష్ట్రంలో లక్ష యాభై వేల మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలెంటేర్స్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లనే ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాలు ఏర్పడుతున్నాయని డిజిపి రవిగుప్తా పేర్కొన్నారు.బషీర్ బాగ్‌లోని సిసిఎస్ కాన్ఫరెన్స్‌హాల్స్‌లో జరిగిన నేషనల్ స్టూడెంట్ సర్వీస్ (ఎన్‌ఎస్‌ఎస్) వాలంటీర్ల ట్రాఫిక్ రెగ్యులేషన్ ట్రైనింగ్‌ను ప్రారంభించిన అనంతరం డిజిపి రవిగుప్తా మాట్లాడుతూ.. ట్రాఫిక్ పోలీసులు సిగ్నల్ వద్ద లేకపోవడంతో వాహనదారులు సిగ్నల్ జంప్ చేస్తున్నారన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవంతో ఒక్కోసారి వాహనదారులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారుల్లో ట్రాఫిక్‌పై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కళాశాలల నుంచి లక్షా 50 వేల మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలేంటర్స్ ముందుకు వచ్చారన్నారు. వీరికి ఈ శిక్షణలో ట్రాఫిక్ నిబంధనలపై పూర్తిగా అవగాహన కల్పిస్తే ఈ వాలేంటర్స్ ఆయా చౌరస్తాలలో విధులు నిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పిస్తారన్నారు. హైదరాబాద్ నగరంలో వీరు 30 వేల మంది పనిచేసేందుకు ఎన్‌ఎస్‌ఎస్ వాలేంటర్స్ ముందుకు రావగం గమనార్హం అన్నారు. ట్రాఫిక్‌పై అవగహన లేనివారికి అవగహన కల్పించడమే వీరి టార్గెట్ అని, జపాన్ మాదిరిగా ట్రాఫిక్ రేగులాషన్ ఫాలో కావాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం మాట్లాడుతూ..ఎన్‌ఎస్‌ఎస్ అనేది మంచి మంచి ఆర్గనైజేషన్ అని పేర్కొన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ లో కమ్యూనిటీ పోలిసింగ్ రావాలి అని కోరారు. స్టూడెంట్స్, పోలీస్, ప్రజలు కలిసి పనిచేయాలన్నారు.ఎన్‌ఎస్‌ఎస్‌కు సమాజనికి సేవ చేయడానికి మంచి అవకాశం అని పేర్కొనాన్రు. ట్రాఫిక్ సేవలను అందించ బోతున్న ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల కు ఆయన అభినందనలు తెలిపారు.హైదరాబాద్ పోలీసు కమిషనర్ కొత్త కోట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. 30,000 మంది విద్యార్థులు ట్రాఫిక్ రెగ్యులేషన్ కు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం లో పాల్గొంటున్నారన్నారు. ఇందులో 20,000 మంది అమ్మాయిలు 10,000 మంది అబ్బాయిలు ఉన్నారన్నారు. స్కూల్ నుంచి కాలేజీ స్థాయి వరకు విద్యార్థులు ఈ ప్రోగ్రాం లో భాగం అవుతున్నారన్నారు. ఓవర్ లోడింగ్, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగ్, నో హెల్మెట్ డ్రైవింగ్ వంటివి ట్రాఫిక్ సమస్యలకు కారణం అవుతున్నాయని తెలిపారు. విశ్వనగరం అనేది ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉంటేనే సాధ్యం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్, సిసిఎస్ డిసిపి శ్వేత, సైబర్ క్రైమ్ డిసిపి కవిత తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మంత్రి సీతక్క భేటీ

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క భేటీ అయ్యారు. తెలంగాణలో పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్ర మంత్రిని సీతక్క కోరారు. వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రోడ్డు నిర్మించాలని, పిఎంజిఎస్‌వైలో కనెక్టివిటీ లేని 1270 ఆవాసాలకు సంబంధించి కేంద్రానికి అన్ని వివరాలు తెలిపారు. రోడ్డు మార్గం లేని 164కు పైగా ఆదివాసి గిరిజన గూడాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. అన్ని మారుమూల ఆవాసాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసి ప్రాంతాల్లో రోడ్‌ల నిర్మాణం కోసం అటవీ శాఖ అనుమతులు ఇచ్చేలా చొరవ చూపాలన్నారు. ఆదివాసి ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాల రోడ్డు నిర్మాణం కోసం తక్షణ నిధులు మంజూరు చేయాలని కోరారు. సీతక్క విజ్ఞప్తికి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారు. నిధులు మంజూరు చేసి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.




అత్యవసర సేవలు మినహా

## అన్ని రకాల విధులు బహిష్కరించిన జూడాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రులలో జూనియర్ వైద్యులు సోమవారం అత్యవసర సేవలు మినహా అన్ని రకాల విధులను బహిష్కరించారు. దీంతో ఒపి,వార్డ్ డ్యూటీలు నిలిచిపోయాయి. మరోవైపు నిరసవధిక సమ్మెను విరమించాలని జూనియర్ వైద్యులతో ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలమయ్యాయి. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో జూడాలు జరిపిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. ఈ సందర్భంగా జూడాలు పలు డిమాండ్లను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని అంశాలపై మంత్రి సానుకూలంగా స్పందించగా, మరికొన్ని అంశాలపై స్పష్టత రావాల్సి ఉన్నట్టు తెలిసింది. కాగా మరోసారి ఉన్నతాధికారులు జూడాలతో చర్చలు జరిపారు. తమ డిమాండ్లు పరిష్కారమయ్యేంత వరకు తగ్గేది లేదని జూనియర్ డాక్టర్లు స్పష్టం చేశారు. స్టయిఫండ్ చెల్లింపులతో పాటు 8 డిమాండ్లు పరిష్కరించాలని జూడాలు డిమాండ్ చేశారు.



## వికలాంగులకు స్కూటీలు అందజేత

**ప్రజాపక్షం / జడ్చర్ల :** జడ్చర్ల మండలంలోని పోలేపల్లి సెజ్ లో ఉన్న హెటిరో ల్యాబ్స్ పివిటీ. కంపెనీ ఆధ్వర్యంలో వికలాంగులకు అందిస్తున్న స్కూటీలను నేడు జడ్చర్ల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యేగా మాట్లాడుతూ, వికలాంగులకు స్కూటీలను అందజేసి హెటిరో యజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కంపెనీ సిఎస్ ఆర్ కార్యకలాసాల ద్వారా జడ్చర్ల నియోజకవర్గంలోని కొన్ని పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే మరింత మంది వికలాంగులకు కోరారు. హెటిరో నయమాన్యం సానుకేలంగా స్పందించి ఈ సంవత్సరంలోనే మరిన్ని స్కూటీలను వికలాంగులకు అందిస్తామని అన్నారు. అలాగే సిఎస్ఆర్ కార్యకలాపాల ద్వారా నియోజకవర్గంలో కొన్ని పాఠశాలలను తీసుకొని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## రెసిడెన్సియల్ బాలికల పాఠశాలలో గన్ షాట్ కార్యక్రమం

**ప్రజాపక్షం/బాలానగర్ :** బాలానగర్ మండల కేంద్రంలోని రెసిడెన్సియల్ బాలికల పాఠశాల కళాశాలలో గన్ షాట్ కార్యక్రమాన్ని సోమవారం జడ్చర్ల శాసనసభ్యులు జానంపల్లి అనిరుద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో విద్యకు పెద్ద పీట వేసిందని తెలిపారు. ప్రభుత్వం బాలానగర్ బాలికల హస్టల్ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్, నాయకులు వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, హరిసింగ్ , తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్తీపాలు విక్రయిస్తే కఠినచర్యలు

**ప్రజాపక్షం/వెల్దండ :** జిల్లాలో కల్తీపాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లాఫుడ్‌సెఫ్టీ అధికారి మనోజ్ తెలిపారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేస్లీతండా గ్రామపంచాయతీపరిధిలో పాలకేంద్రాలను తనిఖీచేయడం జరిగింది. పాలల్లో ఏమైన కల్తీపదార్థాలను కలుపుతున్నారా అనే నిర్ధారణకు శాంపిల్స్‌ను సేకరించారు. ఇందులో కల్తీ నిర్ధారణ అయితే క్రిమినల్ కేసు నమోదుచేస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**ప్రజాపక్షం / కొత్తకోట :** కొత్తకోట మండలంలోని మిరాస్ పల్లి గ్రామంలో పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓట్లేసి మెజార్టీ ఇచ్చిన మిరాస్ పల్లి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. రైతులకు త్వరలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలియజేశారు. తదనంతరం గ్రామంలో విస్తృతంగా పర్యటించి గ్రామంలో దర్గాను దర్శించుకొని, గ్రామంలోని పలు కుల సంఘాల కమ్యూనిటి భవనాలు పరిశీలించి, ఎస్సీ కాలనీలోని పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకొని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## వివిధ శాఖల అధికారులతో ఎంఎల్‌ఎ రివ్యూ



**ప్రజాపక్షం/తాండూరు:** హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో రోడ్లు భవనాలు, నీటి పారుదల, మిషన్ భగీరథ శాఖల అధికారులతో తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. వర్షకాలంలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని శాఖల అధికారులతో కలసి ఒకరినొకరు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిచేందుఉకు అందరు కృషి చేయాలని ధికారులను ఎంఎల్‌ఎ ఆదేశించారు. వర్షకాలంలో ప్రజలకు తాగునీరు, రోడ్లు, చెరువులు దెబ్బతిని ప్రజలకు ఇబ్బందులు కలుగవచ్చని ఎక్కడ సమస్య వచ్చిన అధికారులు స్పందించిన మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

## మహిళలు ఆర్థికంగా ఎదుగుదలకు తోడ్పాడు అందించాలి

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో మహిళా శక్తి కార్యాచరణ ప్రణాళికపై జిల్లా గ్రామీణభివృద్ధి ఎపిఎం సీసీలతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కలెక్టర్ ప్రతిక్‌జైన్ పాల్గోని మాట్లాడుతూ 202425 సంవత్సరం కింద చేపట్టాల్సిన 14రకాల పథకలపై శనివారం కసరత్తు చేపట్టాలన్నారు. 100రోజుల ప్రణాళికలలోబాగంగా 2024–2025 కు సంబంధించిన 9722 యునిట్లకు 11354 లక్షల రూపాయల రుణాలకు గ్రౌండింగ్ చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. 14రకాల నాలుగు రకాలు పెరటి కోళ్ల పెంపకం , మండల స్థాయిలో క్యాంటీన్లు , ఫుడ్ ప్రాసెసింగ్ పప్పుధాన్యల సేకరణ ఏర్పాటు ముందుకు రావాలని కలెక్టర్ మహిళలకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్ ,లిడ్‌బ్యాంక్ మెనేజర్ యాదగిరి తదితరులు పాల్గోన్నారు.

## ఆశప్ప కుమారుడికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు ఆశప్ప గారి కుమారుడు పరమపదించిన సందర్భంగా పదవ రోజు నాడు వారి కుటుంబాన్ని పరామర్శించడానికి ఏఐటీయూసీ అధ్యక్షులు వుజ్జిని హరినాథ్ రావు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా పిల్లల భవిష్యత్తుకి ఆలోచించాలని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సామ్యూల్, ముసలయ్య, యువజన సమాఖ్య కార్యదర్శి వెంకటేష్, సిపిఐ కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆషప్ప కుటుంబానికి సంఘం తరపున ఆర్థిక సాయం అందజేశారు.

## అదనపు తరగతి గదులకు శంకుస్థాపన



**ప్రజాపక్షం / కొడంగల్:** అమ్మ ఆదర్శ పాఠశాలలో బాగంగా కొడంగల్, బోంరాస్‌పేట మండలాల్లోని పలు పాఠశాలలో అదనపు తరగతి గదులకు సోమవారం ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్‌లు భూమి పూజలు చేశారు. అతి త్వరలోనే కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారంబం అవుతున్నాయని అందుకు అధికారులు కసరత్తులు చేస్తున్నారని తెలిపారు. వీరితో పాటు ఇందనూర్, పోచమ్మతాండ తాజా మాజీ సర్పంచ్‌లు బాల్‌రెడ్డి, శంకర్‌నాయక్, మండల ఇన్‌చార్జి ఎంఈవో, పాఠశాల ప్రదానోపాధ్యాయుడు రాం రెడ్డి, టిఎస్‌ఈడబ్లుఐడిఎస్ ఏఈ శ్రీనివాస్‌లతో పాటు తదితరులున్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** మున్సిపల్ కార్మికులు, ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటియూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మేనేజర్ చంద్రప్రకాష్‌కి శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్‌లో అనేక అవినీతి జరుగుతుందని, వర్షాకాలం నేపథ్యంలో కార్మికులందరికి రేయిన్ కోర్టు ఇవ్వాలని అన్నారు. కార్మికులకు కార్పొరేషన్ నుండి రావాల్సిన నూనె, చెప్పులు, సభ్యులు, గ్లౌజులు,టార్చిలైట్‌లు తదితర సామాగ్రిని సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ఎంసి ఏఐటియూసి అధ్యక్షులు ఆశి యాదయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/తాండూరు:** ఆర్టీసి బస్సు బైక్ ఢీకోని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన తాండూరు పట్టణ శివారు కోడంగల్ రోడ్డు మార్గంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు పట్టణం గ్రీన్ సిటి కాలనికి చెందిన నాపరాతి వ్యాపారి వినోద్‌కుమార్(35) తన బైక్‌పై సోమవారం లక్ష్మి నారాయణపూర్ చౌరస్తా నుండి తాండూరు వస్తుండగా ఎదురుగా వస్తున్న తాండూరు డిపోకు చెందిన ఆర్టిసి బస్సు బైక్ ఢీకోట్టడంతో నాపరాతి వ్యాపారి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరివేక్షించారు. మృతిని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ యూనియన్ ఎన్నికల్లో ఐఎన్‌టియుసి అభ్యర్థి ఎం.రాము గౌడ్



**ప్రజాపక్షం/దుండిగల్ :** దుండిగల్ మున్సిపల్ పరిధిలోనీ సారెగూడెంలో గల ఆల్కాలిక్ మెటల్స్ కంపెనీ లో సోమవారం జరిగిన యూనియన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్మిక విభాగం (బిఆర్ఎస్‌కెవి) అభ్యర్థి కె.మల్లేష్ పై ఐఎన్టీయూసి(Intuc) తరపున అధ్యక్షుడిగా ఫోటి చేసిన ఎం.రాము గౌడ్ ఘన విజయం సాధించారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి కంపెనీ సలహాదారులుగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శంకర్ తో పాటు పలువురు సభ్యులుగా రాము గౌడ్ ప్యానెల్ నుండి ఘన విజయాన్ని అందుకున్నారు. తమ విజయానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, కంపెనీ ఉద్యోగులకు, గ్రామ పెద్దలందరికీ ఎం. రాము గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఘన విజయం సాధించిన రాము గౌడ్ ప్యానల్ కి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సర్పంచ్ యాదగిరి, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు సదానందం, గ్రామ పెద్దలు, కంపెనీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అత్యాధునిక పరిశోధనకు కేంద్రంగా ఎంఎల్ఆర్ఐటి కళాశాల

**ప్రజాపక్షం/దుండిగల్:** మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాకి అనుగుణంగా ఎంఎల్ఆర్ఐటి కళాశాల అత్యాధునిక పరిశోధనా కేంద్రంగా నిలిచిందని మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. దుండిగల్ లోని మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్స్టిట్యూ ఆఫ్ టెక్నాలజీ కళాశాలను సోమవారం ఎంఎస్ఎంఈ తరపున డానిష్ పేటెంట్, ట్రేడ్ మార్క్ ఆఫీస్, మినిస్ట్రీ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియా ఎంటర్ప్రైజెస్ సభ్యులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో డికెపిటివ్ ప్రిన్సిపాల్ అడ్వైజర్లు కిరిస్టన్ స్కాట్, టినా డలేరుప్ పొల్సేన్, ఇండియన్ ఐపీఆర్ కౌన్సిలర్ లూయిస్ బైసెన్, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సతీష్ కుమార్, నితిన్ కుమార్ శర్మ, కళాశాల చైర్మన్ లక్ష్మణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# డిఇఓను సస్పెండ్ చేయాలి

ప్రజావాణిలో ఎఐవైఎఫ్ ఫిర్యాదు

అడ్డగోలుగా ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు

ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోని డిఇఒ విజయకుమారి



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలను ఏ మాత్రం పట్టించుకోకుండా జిల్లాలోని ప్రయివేటు పాఠశాలలకు వత్తాసు పలుకుతూ అడ్డగోలుగా అనుమతులిస్తున్న జిల్లా విద్యా శాఖ అధికారిణి(డిఇఓ)ను సస్పెండ్ చేసి సమగ్ర విచారణ చేపట్టాలంటూ ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని కల్సి ఫిర్యాదు చేసింది.అనంతరం ఎఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్‌లు మాట్లాడుతూ ఇటీవలి కాలంగా జిల్లాలో వందల కొద్దీ ప్రయివేటు పాఠశాలలకు నిబంధనలకు విరుద్దంగా అనుమతులిచ్చారన్న విషయం బహిరంగంగా తెలుస్తోందన్నారు. వాణిజ్య సముదాయాల్లో సరైన స్థలం, ఆటస్థలం, ల్యాబ్, ఫర్నీచర్, అగ్ని మాపక శాఖ ఎన్‌ఓ సి, ట్రాఫిక్ పోలీసుల క్లియరెన్సు, భవన పటిష్టత ధృవీకరణ, శానిటరీ తదితర నిబంధనలు ఉంటేనే అనుమతులు మంజూరు చేయాలన్న విషయం డిఇఓ విజయకుమారికి తెలియదా అని వారు ప్రశ్నించారు. క్షేత్ర స్థాయి తనిఖీలు చేయకుండా కేవలం తనను కార్యాలయంలో కల్సి చేసిన సంప్రదింపులు, ఆమ్యామ్యాల కారణంగానే డిఇఓ నిబంధనలను కాలరాసే ప్రయివేటు విద్యా సంస్థలకు అనుమతులిచ్చిన విషయంపై జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపాలన్నారు. మరో పక్క ఇష్టారాజ్యంగా ప్రయివేటు విద్యా సంస్థ యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నా డిఇఓ విజయకుమారికి కనపడటం లేదా అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించటంలో డిఇఓ ఏ మాత్రం శ్రద్ధ కనపరచటం లేదన్న విషయం వాస్తవం కాదా అన్నారు. జిల్లాలో ఈ విద్యా సంవత్సరం ఎన్ని ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చారన్న విషయాన్ని డిఇఓ బహిరంగంగా చెప్పే ధైర్యం ఉందా అన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గిరిబాబు, అజీమ్ పాషా, హస్మాత్ తదితరులుప్రజావాణిలోఫిర్యాదుచేసిన వారిలో ఉన్నారు.

## ప్రజా సమస్యలు పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కారం

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** ప్రజా సమస్యలు పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీ క్ జైన్ సోమవారం సంబంధిత అదికారులను ఆదేశించారు. ప్ర జావాణిలో భాగంగా కలెక్టర్ ప్ర తీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా నాలు మూలల నుండి 250 ప్రజా ఫిర్యాదులు సమర్పించారని, అందులో ధరణి కి సంబంధించిన భూ సమస్యలపై ఆసరా పెంచన్ల్ ఇరిగేషన్, వికాలాంగుల శాఖ, జిల్లా పంచాయతీ , తదితర సమస్యలు తన ముందుకు వచ్చాయని పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యల పై ఫిర్యాదులను ఆయన పరిశీలించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదు సత్వరమే పూర్తి చేయాలని అధికారులకు అదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, పలు శాలఖల అధికారులు పాల్గోన్నారు.

## మహిళా కార్మికులకు నైట్ డ్యూటీలు వేయవద్దు

ఎఐటియుసి తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్ స్టోరింగ్ వర్కర్స్ యూనియన్



**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** కుత్బుల్లాపూర్ సర్కిల్, గాజులరామారం సర్కిల్ నందు విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ మహిళా కార్మికులకు నైట్ డ్యూటీలు వేయరాదని చెత్త పాయింట్స్ వద్ద వేయడం తక్షణ మే ఆపాలని ఏఐటియూసి తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ ని క లసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నైట్ డ్యూటీలు ఆపనిపక్షంలో పెద్ద ఎత్తున మహిళా కార్మికులతో మున్సిపల్ ముట్టడి చేస్తామని హెచ్చరించడం జరిగింది. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఏసు రత్నం, మున్సిపల్ సంగం జిల్లా అధ్యక్షులు డి.రాములు, ఏఐటియూసీ జిల్లా కార్యదర్శి వి.శ్రీనివాసులు, ఏ ఐటియుసి మండల అధ్యక్షులు వి.హరినాథ్ రావు పాల్గొన్నారు.

## పట్లూర్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/మర్పల్లి :** మర్పల్లి మండల పరిధిలో ఉన్న పట్లూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కూమార్ ఆకస్మీకంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో బాగంగా ఆసుపత్రిలో ఉన్న వాడులను ఆయన పరిశీలించి ఆసుపత్రి శుభ్రత ఏమాత్రం బాగోలేదని సిబ్బంది పట్ల ఆసహనం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో డ్యూటీలో మెడికల్ ఆఫిసర్ అందుబాటులో లేక పోందం తో జిల్లా వైదధికారి పాల్వన్ కూమార్ స్పీకర్ ప్రసాద్ కూమార్ పోన్ కాల్ చేయడంతో ఆయన పోన్ తీయకపోవడంతో జిల్లా పాలనాధికారి ప్రతీక్ జైన్ కు ఆసుపత్రి జరుతున్న పలు సమస్యలను వివరించారు. ఒక్క పట్లూర్‌లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో సమస్యలు ఉన్నాయంటే జిల్లా కేంద్రంలో ఉన్న పలు ప్రాథమిక ఆరోగ్య ఎక్కడ ఎన్ని సమస్యలు నేలకోన్నాయే అని సంబంధిత అధికారుల పట్ల ఆయన మండి పడ్డారు. మండల పరిధిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నిత్యం మధ్య తరగతి ప్రజలు కనీసం వైద్యం కోసం వచ్చిన వారికి సమాయాని డ్యూటీలో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించేలేకపోతే పై స్థాయి అధికారులు ఎం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన రోగులకు సరైన మందులు కూడా లేక పోడం పట్ల ఆశ్యర్యపోయారు. ప్రభుత్వం నుండి ప్రభుత్వ ధవాఖానాలు ఉన్నత స్థాయి వైద్యం అందిచేందుకు సరిపడా మందులు అందిస్తున్నటికి సంబంధిత అధికారులు నిదుర మత్తులో ఉన్నారా? అని గుర్తు చేశారు. ప్రజల కోసం ప్రజా ఆరోగ్యం బాగుండాలని ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజల ఆరోగ్యం పట్ల అధికారులు కాని వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే తగు చర్చలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండల పరిధిలో పట్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాదు జిల్లా ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రజలకు మేరుగైన సేవలు అందించాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ సురేష్, ఎంపిటిసి స్వప్న సురేష్, మంజుల మహేష్ , పార్టీ సినియర్ నాయకులు రాములు యాదవ్, పంచలింగాల్ మాజీ సర్పంచు సురేష్, రాచన్న , నందుప్రకాష్, తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపిటిసి గడ్డం మహేష దారుణ హత్య

**ప్రజాపక్షం/ ఘట్‌కేసర్ :** ప్లాట్ల వివాదంలో జోక్యం చేసుకోని తమ ఆస్తిని కాజేసేందుకు యత్నిస్తున్నాడని కక్ష పెంచుకున్న ఇద్దరు ప్రత్యర్థులు ఘట్‌కేసర్ మాజీ ఎంపీటీసీ గడ్డం మహేష్‌ను దారుణంగా హత్యచేసి డంపింగ్‌యార్డులో పాలిపెట్టారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అంబేద్కర్‌నగర్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ గడ్డం మహేష్‌కు అదే కాలనీకి చెందిన శ్రీనివాస్ (36) అలియాస్ చిన్న కడుపోల్ల ప్రవీణ్ (24)లకు ప్లాట్ల వివాదం నెలకొన్నది. తాము కబ్జాలో ఉన్న ప్లాట్లను కొనుగోలు చేసుకోని న్యాయస్థానం ద్వారా స్వాదీనం చేసుకునేందుకు యత్నిస్తున్నాడని కక్షగట్టిన శ్రీనివాస్,ప్రవీణ్‌లు మహేష్‌ను ఏలాగైన అంతమొందించాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. ఘట్‌కేసర్ బైపాస్ సమీపంలోని మహేష్ రియల్ ఎస్టేట్ కార్యాలయంకు ఈ నెల 14న రావాలని ప్లాట్ల వివాదం చర్చించుకుందామని మహేష్‌కు చెప్పాగా అతను నగరంలో ఉండి ఆరోజు రాలేక పోతున్నాని చెప్పాడు దీంతో మరుసటి రోజు ఉదయం రావాలని కోరారు. 15న ఉదయం 9 గంటలకు మహేష్ ఆఫీస్‌కు వచ్చి లోపల కుర్చున్న తరువాత ప్లాన్ ప్రకారం వెంటతెచ్చుకున్న కారం పోడిని కళ్ళలో చల్లి కర్రలతో విచక్షనణ రహితంగా దాడా చేయడంతో అతడు అక్కడిక్కడే మృతిచెందాడు. చనిపోయాడని నిర్థారించుకున్న తరువాత ఆఫీస్ షెట్టర్ వేసి అక్కడి నుంచి వెళ్ళిపోయారు. శ్రీనివాస్,ప్రవీణ్‌లు మరో ఇద్దరి సహాయంతో రాత్రికి తిరిగి వచ్చి మృతివేహాన్ని కొండాపూర్ సమీపంలోని డంపింగ్‌యార్డులో జేసీబీతో గుంతతీసి పాతిపెట్టారు. ఆరు రోజులైన తన అన్న రాలేదని మహేష్ తమ్ముడు గడ్డం విఠల్ ఈ నెల 21 ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ పుటేజీలు మహేష్ కాల్‌లిస్టు ఆధారంగా పోలీసులు ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నారని తెలుసుకున్న నిదితులు ఆదివారం రాత్రి మల్కాజ్‌గిరి డీసీపీ పద్మజారెడ్డి వద్ద లొంగిపోయి నేరం చేసినట్లు అంగీకరించారు. ఘట్‌కేసర్ సీఐ సైదులు నిందితులను అదుపులోకి తీసుకోని హత్య జరిగిన తీరు శవాన్ని పాతిపెట్టిన ప్రదేశాన్ని పరిశీలించారు. సోమావారం ఉదయం మల్కాజ్‌గిరి ఏసీపీ చక్రపాణి ఆధ్వర్యంలో డంపింగ్‌యార్డులో జేసీబితో శవాన్ని పాత్రిపెట్టిన ప్రదేవాన్ని తవ్వి వెలికితీశారు. డిప్యూటీ తహసీల్దారు సందీప్‌రెడ్డి సమక్షంలో శవానికి పంచనామ నిర్వహించారు. గాంధీ ఆసుపత్రి వైద్యులు మహేందర్‌రెడ్డి బృందం శవానికి పోస్టుమార్టం నిర్వహించి అనంతరం అతని కుటుంబసభ్యులకు అప్పగించారు. హత్యకు పాల్పడిన ఇద్దరితో పాటు పాతిపెట్టడానికి సహకరించిన మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ హత్యతో సంబందం ఉన్న మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదులు తెలిపారు.

## అబ్దుల్ మియా కుంటలో కూల్చివేతలు




**ప్రజాపక్షం/దుండిగల్ :** దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోని శంబిపూర్ గ్రామం సర్వేనెంబర్ 142 విస్తీర్ణ 2 ఎకరాల 20 గుంటల కుంటను కొందరు కబ్జాకు శ్రీకారం చుట్టారు. కాబ్జాకు గురవుతున్న అబ్దుల్ మియా కుంటపై చర్యలు లేనట్టేనా వార్త కథనం శనివారం వెలువడడంతో మండల తహసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ ఆదేశాలతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ భారతి ఇరిగేషన్ ఏఈ నికిత నేతృత్వంలో సోమవారం కుంట ప్రాంతంలో నిర్మాణమైన షెడ్లను, బేస్మెంట్లను కూల్చివేతలు చేపట్టారు అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ మండల పరిధిలోని కబ్జాలను ఉపేక్షించే లేదని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జాలకు గురి చేస్తే చట్టరీత్యా నేరమని కబ్జాదారులపై శాఖ పరమైన చర్యలు కచ్చితంగా తీసుకుంటామని ప్రభుత్వ భూములు కొన్ని మోసపోవద్దని హెచ్చరించారు.

## కుత్బుల్లాపూర్ మండలానికి రెగ్యులర్ ఎమ్మార్వోను వెంటనే నియమించాలి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమ మహేష్

**ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట:** కుత్బుల్లాపూర్ మండలానికి రహమాన్ ఎమ్మార్వోగా వచ్చినప్పటి నుండి ఎన్నికల పని అంటూ ఎమ్మార్వో కార్యాలయానికి రాకుండా తాత్సారం చెయ్యడం, గత 2 నెలల నుండి సరిగ్గా కార్యలయనికి రాకపోవడం, ఇప్పుడేమో సెలవుల్లో ఉండటం వల్ల ఇంచార్జి ఎమ్మార్వో ఉండటం వల్ల ప్రజలకు వివిధ రకాల పత్రాల మంజూరులో ఇబ్బందులకు గురవుతున్నారు. కావున జిల్లా కలెక్టర్ వెంటనే కుత్బుల్లాపూర్ మండలానికి రెగులర్ రెవిన్యూ అధికారిని వెంటనే నియమించాలని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమా మహేష్ మాట్లాడుతూ, ఎన్నికలు అయిపోయి ప్రభుత్వం పూర్తిగా ప్రజా సంక్షేమ పథకాలు అమలులో నిమగ్నమై ఉండాలని,అదే విదంగా భూములు కబ్జాలు చేసిన వారి నుండి భూమిని స్వాధీనం చేసుకోవాలని, వెంటనే అర్హులైన వారికి డబల్ బెడ్రూమ్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం వచ్చిన్నందున గత సంవత్సరం వర్షాల వల్ల మునిగిపోయిన ప్రాంతాల్లో ఈ సారి అలా జరగకుండా చర్యలు చేపట్టాలని, గాజులరామరం రావినారాయన రెడ్డి నగర్లో ఉన్న ఓపెన్ నెలల పై స్లాబులు వేయాలని, గతంలో జరిగిన ప్రాణ నష్టాల నుండి ప్రజలను కాపాడాలని కోరారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఇప్పటి నుండే పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,డ్రైనేజీ పొంగకుండా సిల్ట్ ను తీసివేయ్యాలని డిమాండ్ చేశారు.

## జిహెచ్‌ఎంసి అధికారుల తీరుకు నిరసనగా ఎమ్మెల్యే ధర్నా



**ప్రజాపక్షం/మల్కాజిగిరి:** ఎమ్మెల్యే హోదాలో కుప్పలు తెప్పలుగా వినతిపత్రాలిచ్చినా, స్వయంగా కలిసినా ప్రజా పనులు చేయటంలో జిహెచ్‌ఎంసి అధికారులు ఉలుకూ పలుకూ లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్న తీరుకు నిరసనగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి ఓల్డ్ మిర్జాల్‌గూడ ప్రాంతంలోని నాలా వద్ద స్థానికులతో కల్సి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్, డిప్యూటి కమీషనర్‌లకు అనేక సార్లు చెప్పినా చలనం లేకుండా పోయిందన్నారు. ప్రజల పనులు చేయాలని తాను చెబుతున్నానే తప్ప తన సొంత పనులు కాదని, ఓల్డ్ మిర్జాల్ గూడ ప్రాంతంలో ఆరు మాసాల క్రితం చేపట్టిన బాక్స్ డ్రైయిన్ (నాలా) పనులు ఆర్థాంతరంగా ఆపేసారన్నారు. చిన్న పాటి వర్షం నీటికే ఈ ప్రాంతం వరద ముంపుగా మారి లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి మురికి నీరు చేరి దుర్గంధం వస్తోందని, దీని వల్ల స్థానికులు రోగాల బారిన పడుతున్నారన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు సిద్దంగా లేనప్పుడు ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి వల్ల ఉపయోగం ఏమిటని, తాను నిరసన బహిరంగంగా రోడ్డు ఎక్కి నిరసన తెలిపితే అయినా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి జిహెచ్‌ఎంసి అధికారులను ఆదేశించి ఇప్పటికైనా ఈ ప్రాంత సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నానన్నారు. తాను నిరసన వ్యక్తం చేయనున్నానని తెలిసే స్థానిక జిహెచ్‌ఎంసి అధికారులు సెలవులపై వెళ్ళారని, ఇది పూర్తిగా బాధ్యతారహితమని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్, బిఆర్ఎస్ కార్యకర్తలు, స్థానికులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో నాణ్యత లోపిస్తే సహించం

డిప్యూటీ మేయర్ దన్‌రాజ్ యాదవ్

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ శెనిగల దన్‌రాజ్ యాదవ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఏడవ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కాలనీలో రూ.50 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణపు పనులను డిప్యూటీ మేయర్ దన్‌రాజ్ యాదవ్ ప్రారంభించారు.దన్‌రాజ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్‌లో నూతనంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్‌లంతా తప్పనిసరిగా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అన్నారు. లక్షల వ్యయంతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మంజునాథ్, కృష్ణ, శోభారాణి, శ్రీనివాస్ రెడ్డి, ఎఇ అరున్ పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలకు అడ్డా.. నాగారం గడ్డ

అక్రమ నిర్మాణంపై కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు

**పజాపక్షం/నాగారం:** నాగారం మున్సిపాలిటీలో అనమతులు లేకున్నా అక్రమ సెల్లార్లు,బహుళ అంతస్తు భవనాలు,కమర్షియల్ షెటర్లు ఇష్టానుసారంగా నిర్మిస్తున్న అధికారులు చూసి చూడనట్లుగా వదిలివేయటవేంటని,పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అధికారులకు కనబడుటలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నాగారం,రాంపల్లిలో బహుళ అంతస్తులు,సెల్లార్లు,భారీ షెడ్లు యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.సామాన్య ప్రజలకు ఇల్లు కట్టుకోవాలంటే అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన అనుమతులు ఇవ్వరని అదే బడా బాబులకు సరైనా పత్రాలు లేకున్నా అక్రమ నిర్మాణాలను పట్టించుకోరని అక్రమ నిర్మాణాలకు ప్రజా ప్రతినిధులు,రాజకీయ నాయకులు,అండదండలతో అధికారులు వత్తాసు పలుకుతున్నారని సామాన్యులు మండి పడుతున్నారు.అక్రమ నిర్మాణాలతో లంచాలకు అలవాటుపడిన అధికారులు,టౌన్ ప్లానింగ్ సిబ్బంది ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా దృష్టిసారించి అక్రమ నిర్మాణాలను అరికట్టాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కమిషనర్ స్పందన లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కమిషనర్ కొత్తగా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులకే అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు.టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూడా కమిషనర్ చెప్పిందే చేస్తున్నారని,అధికారులు,సిబ్బంది నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.

**అక్రమ నిర్మాణంపై ప్రజావాణిలో ఫిర్యాదు**

నాగరం మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనంబర్ 308/1 ప్రధాన రహదారిపై తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి ప్రధాన రహదారిపై ఓపెన్ ప్లాటుకు గజానికి 18 వేల 900 రూపాయలు ఉండగా సాధారణ రెసిడెన్షియల్ ధర6 వేల 300 రూపాయలుగా చూయించి ఫర్మిషన్ పొంది మున్సిపాలిటీకి భారీగా గండి కొట్టి అక్రమంగా షెడ్డును నిర్మాణం చేస్తున్నారని అట్టి షెడ్డుపై చర్యలు తీసుకోవాలని నాగారం బిఆర్ఎస్ నాయకులు కొమిరెల్లి సుధాకర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాయలంలో ఫిర్యాదు చేశారు.

## సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/తాండూరు:** సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని గట్టేక్కించడంతో రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్యేయమని తాండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ తాం దూరు ఎంఎల్‌ఎ బుయ్యని మనోహర్‌రెడ్డి ఆదేశానుసారం తాండూరు కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యాన తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపాటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్బంగా పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించడంతో పాటు పదేళ్లు బిఆర్ఎస్ పార్టీ పాలనలో అప్పుల ఊబిలో ఉన్న అన్నదాతలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఆద్వర్యాన మంత్రి మండలి నిర్ణయం మేరకు ఏకకాలంలో రైతు రుణమాఫి చేస్తున్నట్లు ప్రకటించడం అభినందనీయమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి, ఎంఎల్‌ఎ మనోహర్ రెడ్డి చిత్రటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ అద్యక్షులు, కౌన్సిలర్‌లు పాల్గోన్నారు.

## క్రీడ

# సెమీస్‌కు దూసుకెళ్లిన భారత్



గ్రాస్ ఐలెట్ : టీ20 ప్రపంచకప్ 2024లో టీమిండియా తమ జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ఆరో విజయంతో సిక్సర్ కొట్టింది. గ్రూప్1 సూపర్ 8లో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన టీమిండియా.. సమష్టి ప్రదర్శనతో 24 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో టీమిండియా గ్రూప్1 టాపర్‌గా సెమీఫైనల్ చేరగా.. ఆస్ట్రేలియా తమ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. బంగ్లాదేశ్‌పై అఫ్గానిస్థాన్ విజయం సాధిస్తే ఆసీస్ ఇంటిదారి పడుతోంది. ఓడితే రన్‌రేట్ కీలకం కానుంది. మెరుగ్గా ఉన్న జట్టు టోర్నీలో ముందడుగు వేయనుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 205 పరుగుల భారీ స్కోర్ చేసింది. రోహిత్ శర్మకు తోడుగా సూర్యకుమార్ యాదవ్(16 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31), శివమ్ దూబే(22 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 28)మెరుపులు మెరిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్(2/45), మార్కస్ స్టోయినీస్(2/56) రెండేసి వికెట్లు తీయగా.. జోష్ హజెల్‌వుడ్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 181 పరుగులు చేసి ఓటమిపాలైంది. ట్రావిస్ హెడ్ 43 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 76) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిచెల్ మార్ష్(28 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 37) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్(3/37) మూడేసి వికెట్లు తీయగా.. కుల్దీప్ యాదవ్(2/24) రెండు వికెట్లు పడగొట్టాడు. జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్ తలో వికెట్ తీసారు. 206 పరుగుల భారీ లక్ష్యచేధనకు దిగిన ఆస్ట్రేలియా తొలి ఓవర్‌లోనే డేవిడ్ వార్నర్(6) వికెట్ కోల్పోయింది. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో వార్నర్ క్యాచ్ ఔట్ అయ్యాడు. క్రీజులోకి వచ్చిన మిచెల్ మార్ష్‌తో కలిసి ట్రావిస్ హెడ్ చెలరేగాడు. దూకుడుగా ఆడుతూ వేగంగా పరుగులు రాబట్టాడు. అతని ధాటికి ఆస్ట్రేలియా పవర్ ప్లేలోనే వికెట్ నష్టానికి 65 పరుగులు చేసింది. అదే దూకుడు కనబర్చిన ట్రావిస్ హెడ్. 27 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.81 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని కుల్దీప్ యాదవ్ విడదీసాడు. బౌండరీ లైన్ వద్ద అక్షర్ పటేల్ అందుకున్న స్టన్నింగ్ క్యాచ్ సాయంతో మిచెల్ మార్ష్‌ను పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన గ్లేన్ మ్యాక్స్‌వెల్(20) భారీ షాట్లతో చెలరేగినా ఎక్కువసేపు క్రీజులో ఉండలేక పోయాడు.

# జింబాబ్వే పర్యటనలో కెప్టెన్‌గా గిల్

న్యూఢిల్లీ : జింబాబ్వే పర్యటనకు వెళ్లనున్న భారత జట్టును బిసిసిఐ సోమవారం ప్రకటించింది. 15మందితో కూడిన జట్టును బిసిసిఐ వెల్లడించింది. ముందుగా ప్రచారం సాగినట్లుగానే యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ ఈ పర్యటనకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇక ఇటీవల ముగిసిన ఐపిఎల్‌లో అదరగొట్టిన తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డికి తొలిసారి టీమ్‌ఇండియా పిలుపు అందింది. కాగా, జులై 6న జింబాబ్వే పర్యటన ప్రారంభం కానుంది. టీమ్‌ఇండియా ఈ టూర్‌లో 5 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, నితీశ్ రెడ్డి తమ అద్భుతమైన బ్యాటింగ్‌తో ఐపిఎల్ 17వ సీజన్‌లో ఆకట్టుకున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న నితీశ్‌రెడ్డి 142.92 స్ట్రైక్ రేట్‌తో 303 పరుగులతో రాణించాడు. అలాగే అభిషేక్ 484 పరుగులు చేశాడు. రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ రియాన్ పరాగ్ ఏకంగా 573 పరుగులు చేశాడు. ఈ సిరీస్‌తో వీళ్లు అంర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేయనున్నారు. ఇక రెండో వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్‌కు జట్టులో చోటు లభించింది. కాగా, రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాకు మేనేజ్‌మెంట్ రెస్ట్ ఇచ్చింది. ప్రస్తుత టీ20 వరల్డ్‌కప్ ముగిసిన తర్వాత వీళ్లంతా న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్ కోసం సన్నద్ధం కావాల్సి ఉంటుంది. అన్ని మ్యాచ్‌లకు హరారేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్ మైదానం వేదికకానుంది. అన్ని మ్యాచ్‌లు భారతకాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ప్రారంభం అవుతాయి.

**భారత జట్టు:** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ అభిషేక్ శర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ధృవ్ జురెల్ (వికెట్ కీపర్), నితీష్ రెడ్డి, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేష్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముకేశ్ కుమార్, తుషార్ దేశ్‌పాండే.

# టీ20 వరల్డ్‌కప్ టోర్నీలో హ్యాట్రిక్ వీరులు

న్యూఢిల్లీ : 2024 టీ20 వరల్డ్‌ప్‌లో బౌలర్ల ఆధిపత్యం కొనసాగుతోంది. అమెరికా వేదికగా జరిగిన మ్యాచ్‌ల్లో అనేకసార్లు అత్యల్ప స్కోర్లు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుత టోర్నీలో ఇప్పటి వరకు ఒక్క సెంచరీ కూడా నమోదు కాలేదు. కానీ, బౌలర్లు మాత్రం మూడుసార్లు హ్యాట్రిక్ వికెట్లు తీయడం గమనార్హం. ఆసీస్ స్టార్ పేసర్ అత్యధికంగా రెండుసార్లు, ఇంగ్లాండ ఫాస్ట్ బౌలర్ క్రిస్ జోర్డన్ ఈ ఫీట్ సాధించారు. మరి ఇప్పటివరకు జరిగిన 9 టీ20 వరల్డ్‌కప్ ఎడిషన్లలో ఎన్ని హ్యాట్రిక్‌లు నమోదయ్యాయి? ఈ హ్యాట్రిక్ వికెట్లు తీసిన బౌలర్లు ఎవరు? తెలుసుకుందాం.

**2024లో కమిన్స్ డబుల్ హ్యాట్రిక్:**

టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా పేసర్ పాట్ కమిన్స్ వరుసగా రెండు సార్లు హ్యాట్రిక్ తీసిన ఏకైక బౌలర్‌గా నిలిచాడు. తొలుత బంగ్లాదేశ్, తర్వాత అఫ్గానిస్థాన్ మ్యాచ్‌లో హ్యాట్రిక్ వికెట్లు సాధించాడు. టీ20 ప్రపంచకప్‌లో మొత్తంగా 9 హ్యాట్రిక్‌లు నమోదయ్యాయి. అందులో కమిన్స్‌వే రెండు ఉన్నాయి. ఇక అంతర్జాతీయ టీ20ల్లో కమిన్స్ రెండు హ్యాట్రిక్స్ తీసిన ఐదో బౌలర్‌గా నిలిచాడు. కమిన్స్ కంటే ముందు లసిత్ మలింగ (శ్రీలంక), టిమ్ సౌథీ (న్యూజిలాండ్), మార్క్ పాల్వోవిక్ (సెర్బియా), వసీమ్ అబ్బాస్ (మాల్టా) ఉన్నారు.

**అమెరికాపై జోర్డాన్**

సూపర్ 8 స్టేజ్‌లో గ్రూప్ 2లో ఇంగ్లాండ్ యూఎస్ఏ మ్యాచ్‌లో జోర్డాన్ హ్యాట్రిక్ సాధించాడు. 19 ఓవర్లో మొదట బంతికి కోరె అండర్సన్, హ్యారీ బ్రూక్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. రెండో బాల్‌కి పరుగులు రాలేదు. తర్వాత మూడు బంతులకు వరుసగా అలీ ఖాన్ (0) క్లీన్‌బౌల్డ్ నోస్తుష్ కెంజిగే (0) ఎల్బీడబ్ల్యూ, నేత్రావల్కర్ (0) క్లీన్ బౌల్డ్ అయ్యారు. దీంతో జోర్డాన్ హ్యాట్రిక్ సాధించాడు. ఈ ప్రపంచకప్‌లో ఇది మూడో హ్యాట్రిక్ కావడం గమనార్హం.

**కమిన్స్, జోర్డాన్‌కి ముందు హ్యాట్రిక్ సాధించింది వీళ్లే**

* 2007 టీ20 వరల్ కప్‌లో కేప్‌టౌన్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్రెట్ లీ (ఆస్ట్రేలియా) మొదటి హ్యాట్రిక్ సాధించాడు.
* అనంతరం 2021 టీ20 ప్రపంచ కప్‌లో అబుదాబిలో నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కర్టిస్ క్యాంఫర్ (ఐర్లాండ్) హ్యాట్రిక్ వికెట్లు తీశాడు.
* 2021లోనే షార్జాలో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో హసరంగా (శ్రీలంక) హ్యాట్రిక్ సాధించాడు.
* 2021లో షార్జాలో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రబాడ(దక్షిణాఫ్రికా) హ్యాట్రిక్ వికెట్లు పడగొట్టాడు.
* 2022 టీ20 ప్రపంచ కప్‌లో గీలాంగ్‌లో శీలంకతో జరిగిన మ్యాచ్‌లో కార్తీక్ మెయ్యప్పన్ (యూఏఈ) వరుసగా మూడు వికెట్లు తీశాడు.
* 2022లోనే అడిలైడ్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో జాషువా లిటిల్ (ఐర్లాండ హ్యాట్రిక్ సాధించాడు.



# ఎపి డిప్యూటీ సిఎంతో నిర్మాతల భేటీ

ఏపీ డిప్యూటీ సీఎంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కొణిదెల పవన్ కళ్యాణ్‌ను తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు నిర్మాతలు సోమవారం విజయవాడలోని క్యాంప్ ఆఫీసులో కలుసుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి వారు డిప్యూటీ సీఎం పవన్‌తో చర్చించనున్నారు. రాష్ట్రంలో సినిమా రంగం అభివృద్ధికి ఉన్న అవకాశాలు, సినీ రంగం విస్తరణకు ఉన్న అవకాశాలపై ఈ భేటీలో చర్చించనున్నారు. సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారు పవన్ కళ్యాణ్‌కి నివేదించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కూడా పాల్గొంటున్నారు. కాగా, ఈ సమావేశానికి సినిమా ఇండస్ట్రీకి చెందిన నిర్మాతలు అల్లు అరవింద్, సి.అశ్వినీదత్, ఏ.ఎం రత్నం, ఎస్.రాధాకృష్ణ, దిల్ రాజు, భోగపల్లి ప్రసాద్, డివివి దానయ్య, శ్రీమతి సుప్రియ, ఎన్వీ ప్రసాద్, బన్నీ వాస్, నవీన్ ఎర్నేని, నాగవంశీ, టి.జి.విశ్వప్రసాద్ తదితరులు హాజరయ్యారు.



కొత్త సినిమా కోసం

# కొత్తలుక్‌లో మెగా సుప్రీం హీరో

మెగా సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ తాజాగా తన కొత్త సినిమాను అనౌన్స్ చేయడంతో అభిమానులు ఈ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. 'బ్రో' మూవీ తరువాత తేజు చేస్తున్న సినిమా కావడంతో, ఈసారి ఎలాంటి సినిమాతో వస్తాడా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఉన్నారు. ఇక ఈ సినిమాను రోహిత్ అనే కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను పీరియాడిక్ సబ్జెక్ట్ తో సరికొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కించేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. ఈ సినిమాలో సాయి ధరమ్ తేజ్ పాత్ర చాలా కొత్తగా ఉంటుందని తెలుస్తోంది. కాగా, ఈ సినిమా కోసం తేజు ఓ సరికొత్త లుక్‌లో కనిపిస్తాడట. ఇప్పటికే పలు టెస్ట్ లుక్‌లు జరగ్గా, ఓ లుక్‌ను మేకర్స్ ఫైనల్ చేశారట. దీంతో తేజు తన కెరీర్‌లోని 18వ సినిమాలో ఎలాంటి లుక్‌లో కనిపిస్తాడా అని అభిమానులు ఆతృతగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాలోని మిగతా క్యాస్టింగ్, టెక్నికల్ టీమ్ గురించిన వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సినిమాను 'హనుమాన్' మూవీ నిర్మాత నిరంజన్ రెడ్డి అత్యంత భారీబడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## రీల్



బ్యూటీఫుల్ కాశ్మీర్ వ్యాలీలో

# 'మిస్టర్ బచ్చన్' మెలోడీ డ్యూయెట్

మాస్ మహారాజా రవితేజ, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' ప్రస్తుతం బ్యూటీఫుల్ కాశ్మీర్ వ్యాలీలో టీం సాంగ్ షూట్ జరుపుతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే 90% షూటింగ్ పూర్తి చేసుకుని ముగింపు దశకు చేరుకుంది. తాజా షెడ్యూల్లో రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ పై బ్యూటీఫుల్ మెలోడీ డ్యూయెట్ ని షూట్ చేస్తున్నారు. ఈ పాటకు స్టార్ కొరియోగ్రఫర్ శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. కాశ్మీర్లోని అద్భుతమైన లోకేషన్ లో ఈ పాట చిత్రీకరణ గత నాలుగు రోజులుగా కొనసాగుతోంది. ఈరోజు ఈ సాంగ్ షూట్ చివరి రోజు. లొకేషన్ సెలెక్షన్, సాంగ్ జానర్ సినిమాలో విజువల్ ఫీస్ట్, ఎమోషనల్ ఎలిమెంట్ ని యాడ్ చేస్తోంది. 90% చిత్రీకరణ పూర్తి కావడంతో, మిగిలిన పార్ట్స్ ని చిత్రీకరించే దిశగా టీమ్ శరవేగంగా పని చేస్తోంది. రవితేజ, హరీష్ శంకర్, అద్భుతమైన ప్రొడక్షన్ టీం సక్సెస్ ఫుల్ కాంబినేషన్ లో వస్తున్న 'మిస్టర్ బచ్చన్' కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. నటీనటులు: రవితేజ, భాగ్యశ్రీ బోర్సే, జగపతి బాబు, సచిన్ ఖేడేకర్.

# 'కేజీఎఫ్' భామతో రానా రొమాన్స్



రానా దగ్గుబాటి 'రానా నాయుడు' వెబ్ సిరీస్ తరువాత కొంత గ్యాప్ తీసుకున్నాడు. ఇప్పటికే ఆయన తన తరువాత సినిమాలను అనౌన్స్ చేసినా, అవి పట్టాలెక్కకపోవడంతో అభిమానులు నిరాశ చెందుతున్నారు. దర్శకుడు తేజ దర్శకత్వంలో 'రాక్షస రాజు' అనే సినిమాను అనౌన్స్ చేసిన రానా, ఆ సినిమా షూటింగ్‌ను ఇంకా స్టార్ట్ చేయలేదు. గతంలో దర్శకుడు గుణశేఖర్‌తో కలిసి 'హిరణ్యకశ్యప్'ను ప్రకటించారు. ఈ సినిమా కూడా హోల్ లోనే ఉంది. దీంతో ఇప్పుడు ఓ కొత్త దర్శకుడితో తన తరువాత మూవీని స్టార్ట్ చేసేందుకు రానా సిద్ధమయ్యాడట. ఈ సినిమాను 'బాహుబలి' నిర్మాతలు ఆర్కా మీడియా వర్క్స్ ప్రొడ్యూస్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. కాగా, ఈ సినిమాలో 'కేజీఎఫ్' హీరోయిన్ శ్రీనిధిని తీసుకునేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఈ కాంబినేషన్ తెలుగు ఆడియెన్స్‌కు రిఫ్రెషింగ్‌గా కనిపిస్తుందని వారు భావిస్తున్నారట. ఇక ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ త్వరలోనే రానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# హైకోర్టు తీర్పు వచ్చాకే..

అప్పటి వరకు వేచి చూడాల్సిందే

కేజ్రీవాల్ బెయిల్‌పై సుప్రీంకోర్టు స్పష్టీకరణ

అత్యున్నత న్యాయస్థానంలోనూ ఢిల్లీ సిఎంకు దక్కని ఊరట



న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బెయిల్ అంశంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించలేదు. ఈ అంశంపై హైకోర్టు నిర్ణయం వెలువడ్డాకే తమ తీర్పు ఉంటుందని.. అప్పటివరకు వేచి ఉండాలని న్యాయస్థానం సూచించింది. ఒకవేళ ఆదేశాలు ఇస్తే అది ముందస్తు తీర్పే అవుతుందని అభిప్రాయపడింది. దీంతో కేజ్రీవాల్ ప్రస్తుతానికి తీహార్ జైలుకే పరిమితం కావాల్సి ఉంటుంది. మద్యం కుంభకోణం కేసులో ట్రయల్ కోర్టు తనకు ఇచ్చిన బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు మధ్యంతర స్టే ఇవ్వడాన్ని సవాలు చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ ఎస్‌విఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ విచారించింది. కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాదులు అభిషేక్ మను సింఘ్వీ, విక్రమ్‌చౌధరీలు హాజరుకాగా.. ఈడీ తరపున అడిషినల్ సొలిసిటర్ జనరల్ రాజు వాదనలు వినిపించారు. ట్రయల్ కోర్టు బెయిల్ ఆర్డర్ చూడకముందే హైకోర్టు స్టే ఇవ్వగలిగినప్పుడు.. మీరెందుకు (సుప్రీం ధర్మాసనం) హైకోర్టు ఆర్డరుపై స్టే విధించలేరు? అని కేజ్రీవాల్ తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదించారు. అంతేకాకుండా హైకోర్టు అలా స్టే విధించడం ఊహించని విషయమన్నారు. కింది కోర్టులో తనకు అనుకూల తీర్పు వచ్చినప్పుడు ఎందుకు వేచి ఉండాలని వాదించారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. హైకోర్టు నిర్ణయం కాస్త అసాధారణంగానే కనిపిస్తోందని.. అయినప్పటికీ ఒకవేళ హైకోర్టు తప్పిదం చేస్తే తాము దాన్ని పునరావృతం చేయాలా? అని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ఒకరోజు వేచిచూడడం వల్ల ఇబ్బంది ఏముందని, జూన్ 26న దీనిపై విచారణ చేపడతామని తెలిపింది. మరోవైపు కేజ్రీవాల్ బెయిల్ స్టేపై ఢిల్లీ హైకోర్టు మంగళవారం నిర్ణయం వెల్లడించే అవకాశం ఉంది.

# క్షీణిస్తోన్న ఆతిశీ ఆరోగ్యం



న్యూఢిల్లీ : కొంత కాలంగా ఢిల్లీ తీవ్ర నీటి సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఈ నేపథ్యంలో హర్యానా ప్రభుత్వం దేశ రాజధానికి నీటిని విడుదల చేయాలన్న డియాండ్‌పై ఒత్తిడి తెస్తూ ఢిల్లీ మంత్రి ఆతిశీ చేపట్టిన దీక్ష నాలుగో రోజుకు చేరుకుంది. సోమవారం ఆమెకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు దీక్ష వల్ల ఆమె ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తోందని పేర్కొన్నారు. వెంటనే ఆసుపత్రిలో చేరాలని కోరారు. ఆతిశీ మీడియాతో మాట్లాడుతూ 'నా రక్తపోటు, చక్కెర స్థాయిలు పడిపోతున్నాయి. బరువు తగ్గాను. దీని వల్ల భవిష్యత్తులో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది. అయినా నేను ఢిల్లీ ప్రజల తరపున పోరాడతాను. హర్యానా నీటిని విడుదల చేసే వరకు నిరాహార దీక్షను కొనసాగిస్తాను' అని పేర్కొన్నారు. ఎంత వేడుకున్నా హర్యానా ప్రభుత్వం రోజుకు 100 మిలియన్ గ్యాలన్ల (ఎంజిడి) నీటిని కూడా విడుదల చేయట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల దేశ రాజధానిలో 28 లక్షల మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆతిశీ దీక్షకు మద్దతుగా క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహిస్తామని ఆప్ పేర్కొంది. హర్యానా సిఎం నయాబ్ సింగ్ సైనీని కలిసి తమ సమస్యను పరిష్కరించాలని కోరామని, ఆయన సానుకూలంగా స్పందించారని ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా తెలిపారు.

# పనిపై దృష్టి పెట్టండి : ఖర్గే



న్యూఢిల్లీ : పద్దెనిమిద లోక్‌సభ ప్రారంభం సందర్భంగా మోదీ మాటల్లో కొత్తదనమేమీ కనిపించలేదని, ఎప్పటిలాగానే దృష్టి మళ్ళించడమే పనిగా పెట్టుకున్నాడని ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే అన్నారు. ఎద్దేవా చేశారు. గడిచిన పదేళ్ళ అప్రకటిత ఎమర్జెన్సికి ప్రజలు ముగింపు పలికారనే విషయాన్ని ఆయన మరచిపోయారని అన్నాను. ప్రధాని మోదీ సంప్రదాయ ప్రసంగంలో సాదారణం కంటే సుదీర్ఘంగా ప్రసంగం చేశారని, నైతిక, రాజకీయ ఓటమి తరువాత కూడా అహంకారం అలాగే ఉన్నట్లు స్పష్టమవుతోందన్నారు. మోదీ ఏవైనా ముఖ్యమైన అంశాలు చెబుతారేమోనని దేశమంతా భావించిందన్నారు. ప్రతిపక్షాలకు మోదీ సలహా ఇస్తున్నారని, 50 ఏళ్ళ నాటి ఎమర్జెన్సీని గుర్తుకు తెస్తున్నారని, కానీ , ప్రజలు ముగింపు పలికిన పదేళ్ల అప్రకటిత ఎమర్జెన్సీని ఆయన మరిచిపోయారని మల్లిఖార్జున ఖర్గే సోమవారం తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ప్రజలు మోదీకి వ్యతిరేకంగా తీర్పునిచ్చారని, అయినప్పటికీ ఆయన ప్రధాని అయ్యారని, అలాంటప్పుడు పని మీద దృష్టి పెట్టాలన్నారు. ప్రజలకు విషయం కావాలే తప్ప నినాదాలు కాదని మోదీ ప్రసంగాన్ని ఉద్దేశించి ఖర్గే అన్నారు. ప్రతిపక్షం, 'ఇండియా' జన్‌బంధన్‌కు పార్లమెంటులో ఏకాభిపారయం రావాలని కోరుకుంటున్నాయని, తాము సభలో ప్రజల గొంతును వినిపిస్తామని, రాజ్యాంగాన్ని రక్షిస్తామని అన్నారు. నీట్, ఇత నియామక పరీక్షల పేపర్ లీకేజీల నేపథ్యంలో యువత పట్ల ప్రధాని సానుభూతి చూపిస్తారని భావించామని, కానీ, ఆయన ఎలాంటి బాధ్యత తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రజల తీర్పు వాస్తవ అర్థాన్ని ప్రధాని అర్థం చేసుకున్న దాఖలాలు లేవని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ అన్నారు. ప్రతి నిమిషం ఇండియా కూటమి ప్రధానిని జవాబుదారీ చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. రాజ్యాంగానికి బిజెపి వ్యతిరేకమని ప్రజలు అర్థం చేసుకున్నారని, అందుకే ఎన్నికల్లో బిజెపికి మెజారిటీ కంటే తక్కువ స్థానాలు వచ్చాయని టిఎంసి ఎంపి మహువా మొయిత్రా అన్నారు. బిజెపి హయాంలో దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందన్నారు. తాను మొదటి ఎమర్జెన్సీ కాలం నాటికి పుట్టలేదని, కానీ పదేళ్ళుగా బిజెపి అప్రకటిత ఎమర్జెన్సీని కొనసాగిస్తున్నారని, ప్రజలు దానిని తిరస్కరించారని చెప్పారు. శివసేన (యుబిటి) నాయకుడు అనిల్ దేశాయి మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలం ఎప్పుడో అయిపోయిందని, ప్రభుత్వం ప్రస్తుతంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఎమర్జెనీ కాలం గడిచిపోయిందని, ఈరోజు దేశంలో పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. ఆర్ఎస్‌పి నేత ఎన్.కె.ప్రేమ్‌చంద్రన్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ గడిచిపోయి 50 ఏళ్ళు అయిందని, ఇప్పుడు దాని గురించి మాట్లాడడం అప్రస్తుతమని చెప్పారు. ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరామ్) ఎంపి చంద్రశేఖర్ ఆజాద్ మాట్లాడుతూ ప్రధాని తన స్వంత సలహాను పాటించాలని సూచించారు. ఆయన విషయం, ఆయన పనిలో ప్రతిబింబిస్తే మంచిదని, గత పార్లమెంటులో ఇదే ప్రభుత్వ హయాంలో 140 మంది ఎంపిలను సస్పెండ్ చేసి బిల్లులను ఆమోదించుకున్నారని గుర్తు చేశారు. ప్రజాదరణ లేని ప్రస్తుత ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను గౌరవించి, ఆలాంటి చట్టాలను రుద్దొదని అన్నారు. రాజ్యాంగం ఈ దేశానికి పునాది లాంటిదని చెప్పారు.

# ఎమర్జెన్సీ మాయని మచ్చ : మోదీ



న్యూఢిల్లీ : ఒకవైపు తమ ప్రభుత్వం ప్రతి ఒక్కరిని కలుపుకుపోతుందంటూనే, మరో వైపు ఎమర్జెన్సీ ఒక మాయని మచ్చ అంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. పద్దెనిమిదవ లోక్ సభ ప్రారంభం సందర్భంగా సోమవారం నాడు ఆయన మాట్లాడుతూ తన మూడవ విడత ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి కలుపుకుపోతామని, ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. ప్రజలకు మంచి, బాధ్యతాయుతమైన ప్రతిపక్షం కావాలని, గతంలో ప్రతిపక్ష పాత్ర ప్రజలను నిరుత్సాహపరిచిందన్నారు. ఈసారైన ప్రజాస్వామ్య మర్యాదలతో తన పాత్రను పోషిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ సారి తమ కూటమి గెలుపు గొప్పది, ఘనమైనది, గర్వించదగినదని మోదీ అన్నారు. అరవైయ్యేళ్ల తరువాత ఒక ప్రభుత్వం వరుసగా మూడవసారి అధికారాన్ని చేపట్టడం తొలిసారి అని అన్నారు. తమ ప్రభుత్వ ఉద్దేశ్యాలు, విధానాల పట్ల ప్రజలు ఆమోద ముద్ర వేశారని చెప్పారు. తమ బాధ్యతలు మూడింతలయ్యాయని, తమ మూడవ విడత అధికారంలో మూడింతలు పని చేస్తామని, మూడింతలు ఫలితాలు చూపిస్తామని దేశ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు మోదీ అన్నారు. జూన్ 25న ఎమర్జెన్సీ వార్షికోత్సవం వస్తుందని, అది భారత పార్లమెంటరీ చరిత్రలోనే నల్లటి మచ్చ అని, రాజ్యాంగాన్ని కాలరాచారని, దేశాన్నే జైలుగామార్చేశారని కాంగ్రెస్ పేరును ప్రస్తావించకుండా మోదీ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాన్ని నడిపించేందుకు మెజారిటీ అవసరమేమో కాని, దేశం నడిచేందుకు ఏకాభిప్రాయం కావాలని, తమ ప్రభుత్వం దేశానికి సేవ చేసేందుకు, ప్రజల ఆకాంక్షలను పూర్తి చేసేందుకు, ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయి, ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు కృషి చేస్తుందన్నారు. నూతన లోక్‌సభ మొదటి సమావేశం దేశానికి కొత్త వేగం, శిఖరాలను తీసుకెళ్ళేందుకు అత్యంత కీలకమైన అవకాశమని చెప్పారను. ఇది అనేక స్వప్నాలతో కూడుకున్నదని, 2047 నాటికి 'శ్రేష్ఠ భారత్', 'వికసిత్ భారత్' సాధించేందుకు కట్టుబడి ఉన్నామని మోదీ అన్నారు.

# రాజ్యసభా పక్షనేతగా జె పి నడ్డా

న్యూఢిల్లీ : కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి, బిజెపి సీనియర్ నేత జెపి నడ్డా రాజ్యసభా పక్ష నేతగా నియమితులయ్యారు. పీయూశ్ గోయల్ స్థానంలో నడ్డా బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రధాని మోదీ రెండోసారి గెలిచినప్పుడు రాజ్యసభా పక్షనేతగా గోయల్ వ్యవహరించగా, ఇప్పుడు ఆయన స్థానంలో నడ్డా బాధ్యతలు చేపడతారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారు. మరోవైపు, రాజ్యసభా పక్షనేతగా నియమితులైనందుకు నడ్డా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అభినందనలు తెలిపారు. అయితే బిజెపి జాతీయ అధ్యక్షుడి పదవికి నడ్డా రాజీనామా చేస్తారని ఇటీవల ఊహాగానాలు వచ్చాయి. కానీ ఈ ఏడాది చివర్లలో జరగనున్న నాలుగు రాష్ట్రాల ఎన్నికల తర్వాత కమలం నేతలు కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకుంటారని తెలుస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో గుజరాత్ నుంచి రాజ్యసభ ఎంపీగా నడ్డా ఎన్నికయ్యారు.

# రాజ్యాంగంపై దాడిని అనుమతించం

జవాబుదారీతనం లేకుండా ప్రధాని తప్పించుకోవాలని చూస్తే ఊరుకోం : రాహుల్‌గాంధీ

పార్లమెంట్ కాంప్లెక్‌లో ఇండియా కూటమి నేతల నిరసన

రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని నినాదాలు



న్యూఢిల్లీ : పద్దెనిమిదవ లోక్‌సభ తొలి సెషన్ మొదటి రోజైన సోమవారం ఇండియా కూటమి ఎంపిలు పార్లమెంట్ కాంప్లెక్స్‌కు చేరుకుని తమ బలాన్ని ప్రదర్శించారు. రాజ్యాంగాన్ని చేబూని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని నినదించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ నేత రాహుల్‌గాంధీ, తృణమూల్ కాంగ్రెస్ నేత సుదీప్ బంద్యోపాధ్యాయ్, డిఎంకె నేత టిఆర్ బాలు సహా పలువురు ప్రతిపక్ష నాయకులు మొన్నటి వరకు గాంధీ విగ్రహం ఉన్న చోటు వద్ద సమావేశమయ్యారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ కూడా పాల్గొన్నారు. రాజ్యాంగ ప్రతులను తమ చేతుల్లో పట్టుకుని నిరసన తెలిపారు. రాజ్యాంగం జిందాబాద్ అని నినాదాలు చేశారు. తాము రాజ్యాంగాన్ని కాపాడుతామని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగంపై చేస్తున్న దాడిని అనుమతించబోమన్నారు. బిజెపి పార్లమెంటు సంప్రదాయాలను పాటించడం లేదని అందుకే ఈ నిరసనలు చేపట్టినట్లు ఇండియా కూటమి ఎంపిలు తెలిపారు. తమ సందేశం ప్రజలకు చేరుతుందని, భారత రాజ్యాంగాన్ని ఏ శక్తీ ముట్టుకోలేదని, తాము దానిని పరిరక్షిస్తామని రాహుల్ అన్నారు. ఆ తరువాత రాహుల్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ మోదీ తన ప్రభుత్వాన్ని కాపాకోవడంలో తీరిక లేకుండా ఉన్నారన్నారు. ఆయన, ఆయన ప్రభుత్వం రాజ్యాంగంపై చేస్తున్న దాడిని తాము ఎంత మాత్రం అనుమతించబోమన్నారు. బలమైన ప్రతిపక్షంగా ఉన్న ఇండియా కూటమి ప్రజా సమస్యలలను పార్లమెంట్‌లో లేవనెత్తుతుందని, బాధ్యత లేకుండా ప్రధాని తప్పించుకోవాలని చూస్తే ఊరుకోబోమన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వ మొదటి 15 రోజుల్లో ఘోరమైన రైలు ప్రమాదం జరిగిందని, కశ్మీర్‌లో ఉగ్రదాడులు జరిగాయని, నీట్ కుంభకోణం, నెట్ పిజి పరీక్షలు రద్దు, యుడిసి నెట్ పేపర్ లీక్, పాలు, పప్పులు, గ్యాస్, టోల్ ధరలు పెరిగాయని, అడవుల్లో కార్చిచ్చు, నీటి సంక్షోభం, వడదెబ్బ మృతులు సంభవించాయని రాహుల్ గుర్తు చేశారు. మహాత్మాగాంధీ ఆశీస్సులతో ఇండియా కూటమి సభ్యులు 18వ లోక్‌సభలోకి అడుగుపెట్టారని కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ చెప్పారు. ప్రజల గళాన్ని, సమస్యలను, సవాళ్లను, కోరికలను పార్లమెంట్‌లో వినిపించేందుకు ఇండియా కూటమి సభ్యులంతా సన్నద్ధమయ్యారన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. తాము ప్రజాస్వామ్యానికి కాపలాదారులమని, రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కట్టుబడి ఉన్నామని, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు కలిసికట్టుగా ఉంటామన్నారు.

# ఇకపై కేరళ కాదు 'కేరళం'!

అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

కేంద్రం ఆమోదిస్తే పేరు మార్పు

తిరువనంతపురం : కేరళ పేరును కేరళంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఆ తీర్మానాన్ని ముఖ్యమంత్రి పినరయి విజయన్ సభలో సోమవారం ప్రవేశపెట్టారు. అన్ని పార్టీలు మద్దతు తెలపడం వల్ల తీర్మానం శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. అయితే ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన తీర్మానానికి విపక్షాలు కొన్ని సవరణలు ప్రతిపాదించాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కూడా కేరళ పేరును కేరళంగా మార్చాలని కోరుతూ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. రాజ్యాంగంలో ఈ విషయాన్ని మొదటి షెడ్యూల్, ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రాన్ని కోరింది. అయితే ఈ డిమాండ్‌ను కేంద్రం తోసిపుచ్చింది. ఇప్పుడు మరోసారి రాజ్యాంగంలోని ఎనిమిదో జాబితాలో పేరు మార్పు విషయాన్ని చేర్చాలనే తీర్మానాన్ని కేరళ ప్రభుత్వం పంపింది.